RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 10 సంచిక : 224 బుధవారం 12 - 03 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## అసెంబ్లీ సమావేశాల సభ్యులకు కేసీఆర్ దిశానిర్దేశం

- రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా ప్రశ్నలు సంధించాల
- గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ. 4 లక్షల కోట్లు అప్పు
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన జస్ట్ 14 నెలల్లోనే రూ. లక్ష 50 వేల కోట్లు అప్పు
- ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీలు మాత్రం అమలు కావడం లేదు
- రైతు బంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం



తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ భవన్‌లో వారితో సమావేశమై.. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా ప్రశ్నలు సంధించాలని సూచించారు.తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం నుంచి అంటే మార్చి 12వ తేదీ నుంచి ప్రారంభమవుతోన్నాయి. ఈ నేపథ్యంలో సభలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ సమాయత్తమైంది. అందులోభాగంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సమావేశమైయ్యారు. హామీల అమల్లో వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలని వారికి దిశానిర్దేశం చేశారు.అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులు, - వివరాలు 2 లో

## గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ

- 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి గతేడాది డిసెంబర్‌ల్లో గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ
- తాజాగా అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్స్ జాబితా, ఫైనల్ 'కీ'ని టీజీపీఎస్సీ విడుదల
- గ్రూప్-2 టాపరుకు అత్యధికంగా 447.088 మార్కులు
- 5.51 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా దాదాపు సగం మంది మాత్రమే హాజరు

2లో

## రేవంత్‌కు కవిత ఓపెన్ ఛాలెంజ్




నిజామాబాద్ పసుపు రైతుల ఆందోళనలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా

గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే రేవంత్

ప్రభుత్వం ఏం చేస్తోంది

పసుపు పంటకు కనీసం రూ. 9 వేలు రాని పరిస్థితి

తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేల మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు చేయాలి

పసుపు బోర్డు తీసుకువచ్చామని చెబుతున్న బీజేపీ ఎంపీ అరవింద్ కనీసం రైతులను పరామర్శించడం లేదు

## డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ పోరు

- కలిసి రావాలని 6 రాష్ట్రాల సీఎంలకు ఆహ్వానం!
- లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా స్టాలిన్ పోరు
- కలిసి రావాలని 6 రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆహ్వానం
- మార్చి 22న చెన్నైలో సమావేశం
- ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు, మాజీ సీఎం జగన్మోహన రెడ్డిలకు ఆహ్వానం
- తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు లేఖలు



లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ పోరును ముమ్మరం చేస్తున్నారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చాలా అన్యాయం జరుగుతుందని ఆయన ఆరోపిస్తున్నారు. అందుకే ఆయా రాష్ట్రాలను ఏకతాటిపైకి తీసుకురావడం కోసం స్వయంగా రంగంలోకి దిగారు. మార్చి 22న చెన్నైలో నిర్వహించనున్న సమావేశానికి హాజరుకావాలని కోరుతూ 6 రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలకు ఆహ్వానం పంపుతున్నారు.మార్చి 5న చెన్నైలోని తమిళనాడు సచివాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో 58 పార్టీలు పాల్గొన్నాయి. అందులో వివిధ తీర్మానాలు ఆమోదించారు. డీలిమిటేషన్ వల్ల ప్రభావితమయ్యే రాష్ట్రాలను ఏకతాటిపైకి తీసుకురావడం ద్వారా ఉమ్మడి కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు. అందుకే స్టాలిన్ వివిధ రాష్ట్రాల సీఎంలకు, ముఖ్య రాజకీయ నేతలకు తమ - వివరాలు 2 లో

## పాక్‌లో రైలు హైజాక్




- బందీలుగా వందలమంది ప్రయాణికులు..!
- పాకిస్థాన్‌లో వేర్పాటువాదులు కలకలం
- రైలును హైజాక్ చేసి, ప్రయాణికులను బందీలుగా తీసుకున్నారు.
- బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని వేర్పాటువాదులు ప్రయాణికుల రైలుపై దాడి
- వేర్పాటువాద మిలిటెంట్ గ్రూప్ బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఈ దాడికి బాధ్యత ప్రకటించుకుంది
- చైనా చేపట్టిన చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా(సిపెక్) బలోచిస్థాన్ ద్వారా వెళ్తుండటం ఈ దాడులకు ప్రధాన కారణం

## మార్చి 12న సీఎం రేవంత్ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు




- జూనియర్ లెక్చరర్ల ఉద్యోగాలకు 1292,
- పాలిటెక్నిక్ లెక్టరర్ పోస్టులకు 240 మంది ఎంపిక
- జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు ఎంపికైన వాళ్లకి ఉద్యోగ నియామక పత్రాలు
- కొత్తగా ఎంపికైన జూనియర్, పాలిటెక్నిక్ లెక్చరర్లకు విద్యాశాఖ విధానాలు, బోధన పద్ధతులపై శిక్షణ

## మహిళల భద్రతే ప్రభుత్వ ధ్యేయం

- ఆపదలో ఉన్నవారిని రక్షించేలా 'శక్తి' యాప్
- శక్తి యాప్ ద్వారా మహిళలకు రక్షణ
- శక్తి యాప్ ద్వారా 112 కు కాల్ చేయవచ్చు
- కేవలం 5-10 నిమిషాల్లోనే ఆపదలో ఉన్నవారిని రక్షించేలా ఈ వ్యవస్థ
- అభివృద్ధిని పట్టించుకోని జగన్ సర్కార్
- టీడీపీ నేతలే టార్గెట్‌గా వైఎస్సార్సీపీ పాలన
- ప్రస్తుతం 1 లక్ష సీసీ కెమెరాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు
- రూ.16 కోట్లతో మొబైల్ ఫోరెన్సిక్ వాహనాలు
- రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోనూ సైబర్ పోలీసు స్టేషన్‌లు ఏర్పాటు
- పోలీసు కుటుంబాలకు వైద్య చికిత్సలకు సంబంధించి 15 లక్షల రూపాయల మేర ఆరోగ్య బీమా



హోంశాఖ బడ్జెట్ గ్రాంట్లపై హోంశాఖ మంత్రి అనిత అసెంబ్లీ సమావేశాల్లో సమాధానమిచ్చారు. జగన్ ప్రభుత్వ హయాంలో పోలీసులు వాళ్ల విధులు మర్చిపోయి పరదాలు కట్టారని ఆమె మండిపడ్డారు. దళితురాలైన తనపై కూడా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి వేధించారని వాపోయారు. శాంతి భద్రతలను పర్యవేక్షించటంలో కీలకమైన సీసీ కెమెరాలను సైతం నిర్లక్ష్యం చేశారని అనిత మండిపడ్డారు. ప్రస్తుతం 1 లక్ష సీసీ కెమెరాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.

**రూ.16 కోట్లతో మొబైల్ ఫోరెన్సిక్ వాహనాలు :** వైఎస్సార్సీపీ నాయకులు అధికారంలో ఉన్న సమయంలో పోలీసులను కాపలా కాయటానికి మాత్రమే వినియోగించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్యాప్తుపై దృష్టి పెట్టేందుకు కూడా పోలీసులకు ఆస్కారం లేకుండా చేశారని అన్నారు. సాంకేతిక పరికరాలు లేక, దర్యాప్తును పూర్తి చేయలేక చాలా - వివరాలు 2 లో

## సౌందర్యది హత్యే! చంపింది మోహన్ బాబే




మంచు మోహన్ బాబుపై సంచలన ఫిర్యాదు

సౌందర్య ఆమె సోదరుడి హెలికాప్టర్ ప్రమాదం రూపంలో హత్య

సౌందర్య మృతిపై రీ ఎంక్వైరీ చేయాలని డిమాండ్

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY





## రేవంత్‌కు కవిత ఓపెన్ ఛాలెంజ్



పసుపు రైతుల ఆందోళనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ పసుపు రైతుల ఆందోళనలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే రేవంత్ ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. ఇవాళ(మంగళవారం) తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. మాటలు చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ఎందుకు ముందుకు రావడం లేదని కవిత ప్రశ్నించారు.క్వింటా పసుపు పంటకు రూ.15 వేల ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు పసుపు పంటకు కనీసం రూ. 9 వేలు రాని పరిస్థితి ఉందన్నారు. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ధ్వజమెత్తారు. ఇది రైతులను నయవంచన చేయడమే, మోసం చేయడమేనని కవిత విమర్శించారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేల మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు తీసుకువచ్చామని చెబుతున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కనీసం రైతులను పరామర్శించడం లేదని మండిపడ్డారు. పసుపు బోర్డుకు చట్టబద్ధత లేకపోవడంతో రైతులకు ప్రయోజనాలు కలగడం లేదని అన్నారు. పసుపు పంటకు ధరలు పెంచుతామని, మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పసుపు బోర్డు ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పారని .. కానీ ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి పసుపు రైతులను ఆదుకోవాలని కవిత డిమాండ్ చేశారు.

## డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ పోరు



మంత్రుల ద్వారా ఆహ్వానం పంపుతున్నారు.

**స్వయంగా లేఖలు**

బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకె శివకుమారర్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు, ఏపీ మాజీ సీఎం జగన్మోహన రెడ్డి, ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు స్వయంగా లేఖలు రాశారు స్టాలిన్. వీటిని తమ మంత్రులకు ఇచ్చి ఆయా రాష్ట్రాల సీఎంలను నేరుగా ఆహ్వానించమని చెప్పారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చించేందుకు మార్చి 22న నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని వారందరినీ కోరాలని సూచించారు.

**మంత్రుల ద్వారా ఆహ్వానం**

తమిళనాడు పరిశ్రమల మంత్రి డీఆర్‌పీ రాజా నేతృత్వంలోని బృందం మార్చి 11న ఒడిశాకు వెళ్లి బిజు జనతాదళ్ నేత, మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌కు లేఖను అందించింది. మార్చి 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానించింది.తమిళనాడు అటవీ మంత్రి పొన్ముడి, ఎంపీ అబ్దుల్లా నేతృత్వంలోని బృందం బుధవారం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను, ఉపముఖ్యమంత్రి డీకె శివకుమార్‌ను కలువనుంది.మరుసటి రోజు తమిళనాడు మున్సిపల్ పరిపాలన మంత్రి కె.ఎన్.నెహ్రూ, ఎంపీ ఎన్.ఆర్.ఇళంగో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆహ్వాన లేఖలు అందించనున్నారు.తమిళనాడు సమాచార, సాంకేతిక మంత్రి పీ.టీ.ఆర్ పళనివేల్ రాజన్ నేతృత్వంలోని బృందం కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను కలిసి ఆహ్వానించనుంది.డీఎంకే నాయకురాలు కనిమొళి నేతృత్వంలోని బృందం బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఆహ్వానించనుంది.

## అసెంబ్లీ సమావేశాల సభ్యులకు కేసీఆర్ దిశానిర్దేశం



సృష్టించిన ఆస్తుల గురించి ఈ సందర్భంగా వారికి కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ. 4 లక్షల కోట్లు అప్పు చేస్తే.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన జస్ట్ 14 నెలల్లోనే రూ. లక్ష 50 వేల కోట్లు అప్పులు చేసిందని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. అప్పుల విషయంలో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సూచించారు.అయితే కాంగ్రెస్ పార్టీ ఇంత భారీగా అప్పులు చేస్తున్నా.. ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీలు మాత్రం అమలు కావడం లేదని వారికి మాజీ సీఎం కేసీఆర్ వివరించారు. రైతు బంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 12వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. వీటిని మార్చి 27వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఆ క్రమంలో తొలి రోజు ఉదయం పదకొండు గంటలకు సభ ప్రారంభమవుతుంది. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. ఇక మార్చి 13వ తేదీ గురువారం సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. శాసన మండలి సమావేశాలు సైతం బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి.మరోవైపు అసెంబ్లీకి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరుకావడం లేదు. దీంతో అధికార పక్షంలోని పలువురు నేతలు.. కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాకపోవడంపై విమర్శలతో పాటు వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.2023 ఏడాది చివర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా దక్కింది. అయితే కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం కోసం అసెంబ్లీలో అడుగు పెట్టారు. అనంతరం ఆయన అటు వైపు చూడలేదు. పైగా ఆయన ఉమ్మడి మెదక్ జిల్లా చింతమడకలోని ఫామ్ హౌస్‌కి పరిమితమయ్యారు.ఇంకోవైపు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తున్నారు. దీంతో మీ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అన్ని ఆరోపణలు, విమర్శలకు జవాబు ఇస్తామంటూ సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి సైతం కాస్తా ఘాటుగా జవాబు ఇచ్చారు. అలాంటి వేళ.. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 12 నుంచి ప్రారంభమవుతోన్నాయి. మరి సభకు ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరైతే.. అధికార, ప్రతిపక్షాల మధ్య వాడి వేడి చర్చ జరిగే అవకాశముందని ఓ చర్చ సైతం పొలిటికల్ సర్కిల్‌లో వైరల్ అవుతోంది.

## మార్చి 12న సీఎం రేవంత్ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు



మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు ఎంపికైన వాళ్లకి సీఎం రేవంత్ మార్చి 12న నియామక పత్రాలు అందజేయనున్నారు. జూనియర్ లెక్చరర్ల ఉద్యోగాలకు 1292, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు 240 మంది ఎంపికయ్యారు. తెలంగాణలో జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు ఎంపికైన వాళ్లకి సీఎం రేవంత్ మార్చి 12న నియామక పత్రాలు అందజేయనున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతీలో సీఎం చేతుల మీదుగా ఎంపికైన వారు నియామక పత్రాలు అందుకోనున్నారు. జూనియర్ లెక్చరర్ల ఉద్యోగాలకు 1292 మందిని టీజీపీఎస్సీ ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. అలాగే పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు 240 మందిని ఎంపిక చేసింది.అయితే కొత్తగా ఎంపికైన జూనియర్, పాలిటెక్నిక్ లెక్చరర్లకు విద్యాశాఖ విధానాలు, బోధన పద్ధతులపై శిక్షణ ఇచ్చి కళాశాలల్లో పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు. ఈ విషయాన్ని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా తెలిపారు. దీనివల్ల కొత్త లెక్చరర్ల నియామకాలతో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడత ాయని పేర్కొన్నారు. ఇదిలాఉండగా టీజీపీఎస్సీ గ్రూప్-1, గ్రూప్-2 ఫలితాలను కూడా విడుదల సంగతి తెలిసిందే. తెలంగాణలో 563 పోస్టుల భర్తీకి 2024 అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్1 మెయిన్ ఎగ్జామ్స్ ను నిర్వహించారు. ఈ పరీక్షలకు 31 వేల 403 మందిని ఎంపిక చేస్తే ఇందులో 21 వేల 93 మంది హాజరయ్యారు. ఇక 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. 2024 డిసెంబర్ 16,17 తేదీల్లో ఈ పరీక్షలు జరిగాయి. మొత్తం 368 కేంద్రాల్లో ఈ రాత పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు 5 లక్షలకు పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. కానీ కేవలం 46 శాతం మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. మరోవైపు గ్రూప్-3 ఫలితాలు కూడా విడుదల కానున్నాయి.

## సౌందర్యది హత్యే! చంపింది మోహన్ బాబే

మొదటిపేజీ తరువాయి

నటుడు మోహన్ బాబు కుటుంబంలో కొద్ది నెలలుగా తీవ్రమైన గొడవలు జరుగుతున్నాయి. ఆ గొడవలు పోలీస్ స్టేషన్, కోర్టుల వరకు వెళ్లాయి. ఈ వివాదం ఇలా ఉండగానే.. ఖమ్మం జిల్లాలో మోహన్ బాబుపై ఒక విచిత్రమైన కేసు నమోదైంది. సౌందర్యను చంపింది మోహన్ బాబు అన్నది కేసు సారాంశం.టాలీవుడ్ నటుడు మంచు మోహన్ బాబు కుటుంబంలో కొద్ది నెలలుగా తీవ్రమైన గొడవలు జరుగుతున్నాయి. ఆ గొడవలు పోలీస్ స్టేషన్, కోర్టుల వరకు వెళ్లాయి. మంచు మనోజ్, మంచు విష్ణు మధ్య జరుగుతున్న వివాదంలో మోహన్ బాబు కూడా భాగమయ్యారు. ఖమ్మం జిల్లాలో మోహన్ బాబుపై ఒక విచిత్రమైన కేసు నమోదైంది. ప్రముఖ నటి సౌందర్యది ప్రమాద వశాత్తు సంభవించిన మృతి కాదని పక్కా హత్యేనని, ఆ హత్యకు మోహన్‌బాబే కారణమంటూ ఓ వ్యక్తి జిల్లా కలెక్టర్, పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఖమ్మం జిల్లా ఏదులాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని ఎదురుగట్ల చిట్టిమల్లు ఖమ్మం జిల్లా కలెక్టర్, ఏసీపీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న ప్రకారం.. సినీ నటి, స్వర్గీయ సౌందర్యకు శంషాబాద్ పరిధిలోని జల్‌పల్లి గ్రామంలో 6 ఎకరాల భూమి ఉంది. ఆమెను ఆ భూమి విక్రయించమని మోహన్ బాబు అడిగారు. అందుకు సౌందర్య, ఆమె సోదరుడు అమర్నాథ్ నిరాకరించారు అని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక 6 ఎకరాల భూమిని అమ్మడానికి నిరాకరించడంతో సౌందర్య కుటుంబ సభ్యులపై కక్ష్య పెంచుకొన్నారు. 2004 సంవత్సరం ఏప్రిల్ 17వ తేదీన తెలంగాణలోని పార్టీ ప్రచారానికి బెంగళూరు నుంచి వస్తున్న సౌందర్య, ఆమె సోదరుడి హెలికాప్టర్ ప్రమాదం రూపంలో హత్య చేయించాడు. సాక్ష్యాలు దొరకకుండా చేశాడు. ఆ తర్వాత జల్‌పల్లిలో ఉన్న 6 ఎకరాల భూమిని అక్రమంగా అనుభవిస్తున్నాడు అని తన ఫిర్యాదులో తెలిపారు. మంచు మోహన్ బాబు కబ్జాలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. ఆ భూమిని అనాథ ఆశ్రమానికి గానీ, లేదా మిలిటరీ సోదరులకు గానీ, పోలీసులకు గానీ, మీడియా మిత్రులకు గానీ ఇవ్వాలని కోరుతున్నాను అని ఖమ్మం ఏసీపీకి, అలాగే ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు చిట్టిమల్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.సౌందర్య మృతిపై రీ ఎంక్వైరీ చేయాలని డిమాండ్ చేశాడు. అంతేకాకుండా అలాగే మంచు ఫ్యామిలీలో జరుగుతున్న వివాదాన్ని కూడా తన ఫిర్యాదులో ప్రస్తావించారు. మంచు మనోజ్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాను. అలాగే జల్‌పల్లిలోని 6 ఎకరాల్లో ఉన్న గెస్ట్ హౌజ్‌ను స్వాధీనం చేసుకోవాలని కోరుచున్నాను. అలాగే నాకు మంచు మోహన్ బాబు నుంచి ప్రాణహాని ఉంది. కాబట్టి తగు రక్షణ కల్పించాలని ఫిర్యాదుదారు పోలీసులకు సమర్పించిన ఫిర్యాదులో వెల్లడించారు. డిమాండ్ల సాధన కోసం చిట్టిమళ్లు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఇటీవల మంచు మోహన్ బాబు అనుచరులు తనను బెదిరింపులకు గురిచేస్తున్నారని కూడా చిట్టిమల్లు ఆరోపిస్తున్నాడు. కాగా ఈ లేఖ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. అయితే ఈ ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్, ఏసీపీ, మోహన్ బాబు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-2 ఫలితాలు విడుదల అయ్యాయి. రాష్ట్రంలో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి గత సంవత్సరం డిసెంబరు 15, 16 తేదీల్లో పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. తాజాగా అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్స్ జాబితా, ఫైనల్ 'కీ'ని టీజీపీఎస్సీ విడుదల చేసింది. అభ్యర్థుల మార్కులతో కూడిన జనరల్ ర్యాంకుల జాబితాను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో గ్రూప్ 2 ఓఎంఆర్ షీట్లు ఉంచింది. గ్రూప్-2 టాపరు అత్యధికంగా 447.088 మార్కులు వచ్చినట్లు కమిషన్ వెల్లడించింది. టాప్- 31 ర్యాంకుల్లో అందరూ అబ్బాయిలే ఉండటం గమనార్హం.ఈ పరీక్ష కోసం 5.51 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా దాదాపు సగం మంది మాత్రమే హాజరు అయ్యారు. గ్రూప్ 2 పరీక్ష2లక్షల 49,963 మంది అభ్యర్థులు రాశారు. ఇందులో 2 లక్షల 36,649 మంది అభ్యర్థుల ర్యాకింగ్? లిస్టు విడుదల చేశారు.

**టాప్ -10 ర్యాంకర్ల జాబితా**


| | |
|---|---|
| నారు వెంకట హర్షవర్ధన్ | 447.088 |
| వడ్లకొండ సచిన్ | 444.754 |
| బి మనోహర్‌రావు | 439.344 |
| శ్రీరామ్ మధు | 438.972 |
| చింతపల్లి ప్రీతమ్ రెడ్డి | 431.102 |
| అఖిల్ ఎర్రా | 430.807 |
| గొడ్డేటి అశోక్ | 425.842 |
| చిమ్మల రాజశేఖర్ | 423.933 |
| మేకల ఉపేందర్ | 423.119 |
| కరింగు నరేష్ | 422.989 |

**మార్చి 10 నుంచి 18 మధ్య గ్రూప్స్ ఫలితాలు :**

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్స్ ఫలితాల వెల్లడికి రూపొందించిన షెడ్యూల్‌ను ఈ నెల 7న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. మార్చి 10 నుంచి 18 మధ్య గ్రూప్-1, 2, 3 ఫలితాలను వెల్లడించనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. ఇందులో భాగంగా మార్చి 10న గ్రూప్-1 ఫలితాలు వెల్లడించింది. షెడ్యూల్ ప్రకారం మార్చి 10న గ్రూప్-1 ఫలితాల విడుదల, అదే రోజు అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కుల వివరాలనూ టీజీపీఎస్సీ వెల్లడించనుంది. అనంతరం ఆయా అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుంది. ఈరోజు గ్రూప్-2 జనరల్ ర్యాంకి ంగ్ జాబితాను ప్రకటించింది. మార్చి 14న గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను కమిషన్ వెల్లడిం చనుంది. 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేయనుంది.

## పాక్‌లో రైలు హైజాక్

మొదటిపేజీ తరువాయి



పాకిస్థాన్‌లో రైలు హైజాక్‌కు గురైన ఘటన కలకలం సృష్టిస్తోంది. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని వేర్పాటువాదులు ప్రయాణికుల రైలుపై దాడి చేశారు . వందల మందికి పైగా ప్రయాణికులను బందీలుగా తీసుకున్నామని ప్రకటించుకున్నారు. బలోచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కు రైలు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై వేర్పాటువాదులు భారీస్థాయిలో కాల్పులు జరిపారని బలోచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రిండ్ వెల్లడించారు. ఈ ఘటన గురించి తెలియగానే అత్యవసర చర్యలు తీసుకోవాలని స్థానిక యంత్రాంగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. వేర్పాటువాద మిలిటెంట్ గ్రూప్ బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఈ దాడికి బాధ్యత ప్రకటించుకుంది. తాము బందీలుగా తీసుకున్నవారిలో భద్రతాసిబ్బంది కూడా ఉన్నారని తెలిపింది. పక్కా ప్లానింగ్‌తో ఆ గ్రూప్ రైల్వేట్రాక్‌ను పేల్చివేయడంతో జాఫర్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. దాంతో మిలిటెంట్లు వెంటనే రైలును తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. ప్రయాణికులందరినీ బంధించారు. ఈ దాడిలో ఆరుగురు మిలిటరీ సిబ్బంది మృతి చెందినట్లు బీఎల్‌ఏ వెల్లడించింది. తమపై ఏదైనా మిలిటరీ ఆపరేషన్‌కు ప్రయత్నిస్తే.. ప్రయాణికులందరినీ చంపేస్తామని బెదిరించింది. ఈ ఘటనలో రైలు డ్రైవర్ గాయపడినట్లు తెలుస్తోంది.

**అమెరికాలో పాకిస్థాన్ రాయబారి బహిష్కరణ**

ప్రస్తుతం ఘటనాస్థలానికి సహాయక, భద్రతా సిబ్బంది చేరుకున్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. బందీలను విడిపించేందుకు పాక్ భద్రతాబలగాలు యత్నిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. బలోచిస్థాన్ వేర్పాటువాదులు పాక్‌లో వరుసగా దాడులకు పాల్పడుతున్నారు. పోలీస్ స్టేషన్లు, రైల్వేలైన్లు, వాహనాలపై దాడులు చేస్తున్నారు. సాయుధులు ప్రధాన హైవేను స్తంభింపజేసి బస్సులో నుంచి ప్రయాణికులను కిందకు దించి వారి గుర్తింపు కార్డులను చూసి మరీ కాల్చిచంపిన ఘటనలు చోటుచేసుకున్నాయి. బలోచ్ ప్రజల స్వయంనిర్ణయాధికారం, పాకిస్థాన్ నుంచి ప్రత్యేక ప్రాంత ఆవిర్భావాన్ని కోరుతూ బీఎల్‌ఏ 2000 సంవత్సరం ప్రారంభం నుంచి పాక్ సైన్యంపై దాడులకు పాల్పడుతోంది. పాక్‌తో పాటు అమెరికా, యూకే దీన్ని ఉగ్ర సంస్థగా ప్రకటించాయి.బలోచిస్థాన్ ప్రాంతం నైరుతి పాకిస్థాన్, ఆగ్నేయ ఇరాన్, దక్షిణ అఫ్గానిస్థాన్‌లలో వ్యాపించి ఉంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా(సిపెక్) బలోచిస్థాన్ ద్వారా వెళ్తుండటం ఈ దాడులకు ప్రధాన కారణం. ఆర్థిక వృద్ధికి సిపెక్ తోడ్పడుతుందని పాకిస్థాన్ ప్రభుత్వం ఆశిస్తుండగా.. తమ ప్రాంత వనరులను కొల్లగొట్టడానికి ఇదొక ఎత్తుగడ అని, దీనివల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదని స్థానికులు భావిస్తున్నారు. సిపెక్‌కు సంబంధించిన ప్రాజెక్టులు, సిబ్బందిపై ముఖ్యంగా చైనీయులపై ఇటీవల దాడులు అధికమయ్యాయి. బలోచ్ వేర్పాటువాదాన్ని పాకిస్థాన్ ఉక్కుపాదంతో అణచివేస్తుండటంతో పరిస్థితులు మరింత జటిలంగా మారుతున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ లెక్కల ప్రకారం 2011 నుంచి దాదాపు పదివేల మంది బలోచ్ ప్రజలు అదృశ్యమయ్యారు.

## మహిళల భద్రతే ప్రభుత్వ ధ్యేయం



మొదటిపేజీ తరువాయి

కేసుల్లో పోలీసులు ఛార్జ్ షీట్లు వేయలేకపోయారన్నారు. ప్రస్తుతం పోలీసు విభాగానికి అవసరమైన పరికరాలను, సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చామని మంత్రి స్పష్టం చేశారు. సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, వాటిని అరికట్టేలా అన్ని చర్యలు చేపట్టామన్నారు. 16 కోట్ల వ్యయంతో మొబైల్ ఫోరెన్సిక్ వాహనాలను కొనుగోలు చేశామని ఆమె పేర్కొన్నారు.

**గంజాయి అరికట్టేందుకు యుద్ధం :** రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోనూ సైబర్ పోలీసు స్టేషన్‌లు ఏర్పాటు చేసేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు మంత్రి అనిత వెల్లడించారు. జగన్ ప్రభుత్వ హయాంలో దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా ఏపీ పేరు చెప్పేవారని, కూటమి అధికారంలోకి వచ్చాక పరిస్థితిని పూర్తిగా మార్చామని తేల్చి చెప్పారు. గంజాయిపై యుద్ధం చేస్తున్నామని, దీనికోసం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామని వివరించారు. ఒడిశా ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున గంజాయి రవాణా అయ్యిందని చెప్పారు. డ్రోన్స్ ద్వారా నేరాలను, గంజాయిని కూడా అరికట్టేలా చర్యలు చేపట్టామన్నారు. గంజాయిని పండిస్తున్న, రవాణా చేస్తున్న వారిపై పీడీ యాక్టు పెట్టేలా తీర్మానం చేశామని అనిత స్పష్టం చేశారు.

**శక్తి యాప్ ద్వారా మహిళలకు రక్షణ :** జగన్ హయాంలో సగటున ప్రతి మహిళపై 8 నిమిషాలకు ఓ అఘాయిత్యం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక మహిళల వైపు చూస్తేనే భయపడేలా చేస్తున్నామన్నారు. రూ. 17 కోట్లతో శక్తియాప్ ను మహిళల రక్షణ కోసం తీసుకువచ్చామని తెలిపారు. శక్తి యాప్ ద్వారా 112 కు కాల్ చేయవచ్చు. నైట్ షెల్టర్‌లు కూడా అందించేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. కేవలం 5-10 నిమిషాల్లోనే ఆపదలో ఉన్నవారిని రక్షించేలా ఈ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు.బ్లాక్ లిస్టు నుంచి బయటపడ్డాం: గత ప్రభుత్వం కొత్త జిల్లాల్లో కనీసం ఎస్పీ ఆఫీసులు కూడా కట్టలేదని హోం మంత్రి అనిత దుయ్యబట్టారు. ప్రస్తుతం ప్రతి పోలీసు స్టేషన్‌కు కనీసం రెండు డ్రోన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్రంలో చాలా నగరాల్లో డ్రోన్ల ద్వారా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తున్నామన్నారు. గతంలో వాహనాలకు సంబంధించిన రుణం డబ్బులు చెల్లించక ఏపీ ప్రభుత్వాన్నే ఓ బ్యాంకు బ్లాక్ లిస్టులో పెట్టిందని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ డబ్బు చెల్లించి బ్లాక్ లిస్టు నుంచి బయటపడ్డామని మంత్రి తెలిపారు.

**ఏలూరు జిల్లాలో పోలీసు అకాడమీ :** విభజన తర్వాత రాష్ట్రానికి గ్రేహౌండ్స్, పోలీసు అకాడమీలను కేటాయిస్తామని కేంద్రం చెప్పిందని, విజయనగరంలో గ్రేహౌండ్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. ఏలూరు జిల్లాలో ఏపీ పోలీసు అకాడమీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. పోలీసులకు సరెండర్ లీవులకు రూ.10 కోట్లు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు.పోలీసులకు రూ.15 లక్షల ఆరోగ్య బీమా: పోలీసు కుటుంబాలకు వైద్య చికిత్సలకు సంబంధించి 15 లక్షల రూపాయల మేర ఆరోగ్య బీమా అందించబోతున్నామని మంత్రి వెల్లడించారు. జగన్ ప్రభుత్వ హయాంలో బాధితులు దళితులేనని వాపోయారు. వివేకా హత్య కేసులో బాధితురాలు, వివేకా కుమార్తె సునీతకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. సీబీఐ ఈ కేసు దర్యాప్తును వేగంగా చేసేలా ప్రభుత్వం చూస్తుందని వివరించారు. ఇప్పుడు రూ. 8570 కోట్ల బడ్జెట్ గ్రాంట్?ను శాసనసభ ముందు ఉంచుతున్నట్లు వెల్లడించారు.

# పెరుగుతున్న ఆయిల్ పామ్ సాగు

**తెలంగాణ సేన న్యూస్ :** పెరుగుతున్న ఆయిల్ పామ్ సాగు: నెల నెలా పెరుగుతున్న ఆయిల్ పామ్ గెలల ధరలు - ఎకరానికి రూ. 51,000/- ప్రభుత్వ రాయితీ ప్రోత్సాహం రైతులు ఎకరానికి లక్ష రూపాయల నికర ఆదాయం పొందుతున్నారు.

**ప్రశ్న:** మహబూబాబాద్ జిల్లాలో ఎన్ని ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరుగుతున్నది?

**జ :** జిల్లాలో 2019వ సంవత్సరము నుండి ఆయిల్ పామ్ సాగు మొదలై ఇప్పటి వరకు 8150 సాగు జరుగుతున్నది.

**ప్రశ్న :** జిల్లాలో ఆయిల్ పామ్ గెలలు ఎన్ని ఎకరాలలో దిగుబడి వస్తున్నది?

**జ :** 250 ఎకరాలలో ఆయిల్ పామ్ గెలల దిగుబడి మొదలై 35 మంది రైతులు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారు. జిల్లాలో కురవి, తొర్రూరు, నెల్లికుదురు, డోర్నకల్, నర్సింహులపేట, మరిపెడ, కేసముద్రం, చిన్న గూడూరు తదితర మండలాలో దిగుబడి మొదలైంది.

**ప్రశ్న :** ఆయిల్ పామ్ గెలల ధర ఎంత ఉన్నది?

**జ :** ఒక టన్ను ఆయిల్ పామ్ గెలల ధర జనవరి 2025 రూ. 20487/-. ఫిబ్రవరి 2025 లో రూ.20871/- ధర ఉన్నది. ఇతర పంటలతో పోలిస్తే ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం వస్తుంది. మన జిల్లాలో ఆయిల్ పామ్ రైతులు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారు.

**ప్రశ్న :** ఆయిల్ పామ్ సాగుకు ఎకరానికి రాయితీ ఎంత?

**జ :** ప్రతి ఎకరానికి 51 వేల రూపాయల రాయితీని మొక్కలు, బిందు సేద్య రూపం లో, అంతర పంట లు సాగు, పంట యాజమాన్యం న కు రైతు లకు ప్రభుత్వం 4 సంవత్సరాలు ఇస్తున్నది. నీటి సౌకర్యం, భూమి ఉండి అర్హత ఉన్న ప్రతి రైతుకి సాగు భూమి మొత్తానికి రాయితీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం వర్తించును.


**ప్రశ్న :** ఆయిల్ పామ్ రైతులకు అంతర పంటలకు, యాజమాన్యాని కి ఎకరానికి ఇచ్చే రాయితీ ఎంత?

**జ :** ఆయిల్ పామ్ రైతులకు అంతర పంటలకు రూ. 2100/-, యాజమాన్యాని కి రూ. 2100/- మొత్తం కలిపి ఎకరానికి రూ. 4200/- రాయితీ ని వారి యొక్క రన్నింగ్ బ్యాంకు ఖాతాకు ప్రతి సంవత్సరము జమ చేయబడును. ఇలా నాలుగు సంవత్సరాల వరకు ఇవ్వబడును.

**ప్రశ్న :** ఆయిల్ పామ్ గెలలు మార్కెటింగ్ ఎక్కడ చేసుకోవాలి?

**జ :** ఆయిల్ పామ్ కంపెనీ ద్వారా రైతులకు బై బ్యాక్ సౌకర్యం ఉంది. జిల్లాలో కురవి, తొర్రూరు వద్ద ఆయిల్ పామ్ గెలల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి సేకరించి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కి ఆయిల్ పామ్ గెలలను తరలించడం జరుగుతున్నది. మార్కెటింగ్ కి ఎలాంటి ఇబ్బంది లేదు.





**ప్రశ్న :** ఎకరానికి ఎంత ఆదాయం వస్తుంది?

**జ :** ఆయిల్ పామ్ తోటల లో మొదటి మూడు, నాలుగు సంవత్సరాలు అంతర పంటలు (మిర్చి, ప్రత్తి, మొక్క జొన్న, కూరగాయలు, అపరాలు మొదలైనవి సాగు చేస్తూ ఎకరానికి యాభై వేల రూపాయల పైగా రైతులు ఆదాయం పొందుతున్నారు. తదుపరి 4 %-% 5 సంవత్సరాల నుండి ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం ను ఆయిల్ పామ్ గెలల ద్వారా రైతులు పొందుతున్నారు.

**ప్రశ్న :** ఎన్ని ఎకరాల లక్ష్యం తో ఆయిల్ పామ్ సాగు జరుగుతుంది?

**జ :** ప్రస్తుతం జిల్లాలో 8150 ఎకరాలలో సాగు జరుగుతున్నది. 1,26,376 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు నాటుటకు రైతులను గుర్తించి, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. మొత్తం మీద జిల్లా ను ఆయిల్ పామ్ హబ్ గా మార్చుటకు ప్రణాళిక సిద్దంగా ఉన్నది.

(జినుగు మరియన్న)
జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి.

# పదవ తరగతి పరీక్షల ప్రణాళిక రూపొందించుకోవాలి

## చేల్లం పాండురంగారావు

**గుర్రంపూడు, మార్చి 11, తెలంగాణ సేన న్యూస్ :** పరీక్షలకు హాజరయ్యే పదవ తరగతి విద్యార్థులు ఎటువంటి ఆందోళనకు గురి కాకుండా ముందుగా ఒక ప్రణాళికను రూపొందించుకోవాలని పి ఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చెల్లం పాండురంగారావు అన్నారు. మంగళవారం గుర్రంపోడు ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాస్ట్ మెటీరియల్ బుక్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు పరీక్షలకు ప్రణాళిక రూపొందించుకొని ఎలాంటి భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలన్నారు విద్యార్థులు చెడును తుంచేసి మంచిని అలవర్చుకొని లక్ష్యం వైపు పయనించాలన్నారు తల్లిదండ్రుల శ్రమను గురువుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదవాలన్నారు విద్యార్థి తన కాళ్ళ మీద నిలబడాలంటే చదువు ఏకైక మార్గం అని దానికోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని ఆయన సందర్భంగా పేర్కొన్నారు రాష్ట్రంలో ఐదు జిల్లాలలో 50



పాఠశాలలో 3000 మంది విద్యార్థులకు రాష్ట్రస్థాయి విషయ నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ పి ఆర్ ఆర్ ఫౌండేషన్ కొంతమంది దాతల సహకారంతో 500 లు మ్యాథమెటిక్స్ తో ప్రారంభమై మూడు వేల పుస్తకాలు ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్, సైన్స్ మూడు సబ్జెక్టులతో విద్యార్థులకు అందించడం జరుగుతుందని ఇప్పుడున్న పరిస్థితుల్లో పేరుకుపోయిన విష సంస్కృతిని చెడు వ్యసనాలను పారదోలడానికి మెటీరియల్ తో పాటు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులలో మార్పు తీసుకురావడమే పి ఆర్ ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని చైర్మన్ చేల్లం పాండురంగారావు అన్నారు భవిష్యత్తులో ఈ మెటీరియల్




ఎక్కువమంది విద్యార్థులకు చేరువ ఏ విధంగా కృషి చేస్తామని జనవరి నెలలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క గారి చేతుల మీదుగా ఆవిష్కరించి నేటితో మెటీరియల్ పంపిన కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక రంగంలో కూడా చైతన్య పరచడానికి ఫౌండేషన్ ముందంజలో ఉంటుందని ఆయన అన్నారు అనంతరం ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు పాఠశాల ప్రిన్సిపల్ రాగిణి చేతుల మీదుగా విద్యార్థులకు మెటీరియల్ అందించడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయేందర్ సురేష్ స్వరూప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిబి అంతం మన పంతం టీ. బి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్




**మహబూబాబాద్, మార్చి.11 తెలంగాణ సేన న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశానుసారం, టీబి ముక్త్ భారత్ లో భాగంగా మంగళవారం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లీల అధ్యక్షత వహించగా జిల్లా టీ.బి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతు ముఖ్యంగా క్షయ వ్యాధి గాలి తుంపర్ల ద్వారా టీబి సంక్రమించిన వ్యక్తి నుండి మరొక వ్యక్తికి సంక్రమిస్తుందని, రెండు వారాలకు మించిన దగ్గు, సాయంత్రం పూట పెరిగే జ్వరము, ఆకలి మందగించడం బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు ఉన్నవారు దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష చేయించుకోవాలని, ఇంకా కచ్చితత్వం కోసం జిల్లాలోని టీ హబ్ లో గల సిబినాట్ ద్వారా తెలుసుకోవచ్చని, నర్సింగ్ విద్యార్థినులు తమ తమ ప్రాంతాలకు కానీ వారి యొక్క క్షేత్ర స్థాయి పోస్టింగ్ ల లో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆరు నెలలు మందులు వాడినచో ఇది పూర్తిగా నయమవునని, క్షయ వ్యాధి ఉన్నవారికి ప్రభుత్వము నెలకు వెయ్యి రూపాయలు పౌష్టికాహారం కోసం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ విషయం గురించి ప్రజలు అపోహలకు పోకుండా పూర్తి చికిత్స తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజ్ ట్యూటర్స్ రమాదేవి, శిరీష చంద్రిక శృతి హారిన, రోహిణి, మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, టిబి కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్ విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## మేడారం శ్రీ సమ్మక్క - సారలమ్మ వన దేవతలను దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ

**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** ములుగు జిల్లా లోని ప్రసిద్ధిగాయించిన మేడారం లోని మంగళవారం రోజున శ్రీ సమ్మక్క - సారలమ్మ ములుగు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ మేడారం సమ్మక్క - సారలమ్మ కు మొక్కులు, నిలువెత్తు బంగారం సమర్పించి, అమ్మవారిని దర్శించు



కున్నారు. మంత్రి సీతక్క శ్రీ సమ్మక్క సారలమ్మ ల ప్రాశస్త్యం గురించీ గవర్నర్ గారికీ వివరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గవర్నర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి, గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని, గ్రామం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, పాఠశాల వాతావరణం అంతర్గత రోడ్లు నిర్మాణం అన్ని మౌలిక వసతుల కల్పన కొసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు.

## చాలీచాలని జీతాలతో సేవ చేస్తున్నాం మెప్మా ఆర్పిలు

**కావాలని మాపై దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం.**

**మీడియా ముందు ఆధారాలతో నిరూపించండి**

**గజ్వేల్ లో మెప్మా ఆర్పిల మీడియా సమావేశం**



**తెలంగాణ సేన న్యూస్ :** చాలీచాలని జీతాలతో అధిక పనిని చేస్తూ ప్రజలకు అధికారులకు వారిదిగా ఉన్నామని మెప్మా ఆర్పీలు పుట్ట సుభద్ర, జ్యోతి అన్నారు. మంగళవారం మున్సిపల్ పట్టణ ఆర్పిలు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు చెప్పిన ఎంత పనైనా చేస్తున్నామన్నారు మాపై పనిగట్టుకుని బద్నాం చేసే విధంగా దుష్ప్రచారం చేసేందుకు కొందరు వ్యక్తులు పేపర్లో ప్రచారం చేశారన్నారు ఇటీవల పలు వార్తాపత్రికలలో ప్రచురితమైన ఆర్పీల దారుణాలు డ్వాక్రా గ్రూపులో లోన్ కావాలంటే లంచం ఇవ్వాల్సిందే అనే పదాలు పూర్తిగా అబద్ధం అన్నారు అబద్ధాలు చెప్పి పేపర్లో ముద్రించేటట్టు కహానీలు చెప్పారన్నారు ఏ ఒక్కరి దగ్గర నుండి ఒక్క రూపాయి వసూలు చేసిన శిక్ష అనుభవించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు నెలకు 6000 జీతాలతో కాలం వెళ్లదీస్తున్న మాకు సమాజంలో తలెత్తుకొని తిరుగ లేకుండా దుష్ప్రచారం చేయడం బాధాకరమన్నారు. పేపర్లో ఫోటోలో ఉన్న వ్యక్తులలో లోన్ కోసం సంఘంలో ఉన్నది ఒక వ్యక్తి అని మరొక వ్యక్తికి సంఘంతో సంబంధం లేదని స్పష్టం చేశారు లోన్ల విషయంలో సమయానికి రాకుండా సభ్యులతో కలవకుండా లోన్ తీసుకోకపోవడం వారి మిస్టేకే అన్నారు. బ్యాంకు అధికారికి ఫోన్లు చేసి లోను ఆపాలని మేము వచ్చేంతవరకు ఇవ్వవద్దని చెప్పింది వారేనన్నారు అన్నీ చేసి మాపై బురదజల్లే పని గత తొమ్మిది నెలల నుండి జరుగుతూనే ఉందన్నారు మీడియా ముఖంగా ప్రతి పార్టీలు ఎలాంటి డబ్బులు వసూళ్లకు పాల్పడలేదని అలా ఆధారాలతో సహా నిరూపించాలని డిమాండ్ చేశారు ఈ విషయంలో తమపై దుష్ప్రచారం చేసిన వారిపై ఎంత దూరమైన వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్పిలు కల్పన మనోహరి సంధ్యారాణి బాలమణి పావని కృష్ణ లీల లావణ్య సుధారాణి భవాని అరుణ రజిని మమత వర కుమారి ఫాతిమా మసూదన్నిసా లక్ష్మి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**తెలంగాణ సేన న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని కాచారం గ్రామ సమీప శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమం లో ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన మురారిశెట్టి



రాజేశ్వర్, రాజమణి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి కుషాయిగూడ కి చెందిన తడక మహేష్ సింధూజ దంపతులు చీర సారే లు సమర్పించి వైభవంగా పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం హాజరైన భక్తులకు స్వర్గీయ సామా కృష్ణమూర్తి జ్ఞాపకార్థం వారి కుమారుడు సినీ నిర్మాత సామా శ్రీధర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ప్రముఖ వ్యాపారవేత్త చెకిలం రమేష్ దంపతులు, సినిమా మేనేజర్ కాసం రాము, వంటేరు మంజుల మహిపాల్ రెడ్డి, కాచారం గ్రామ తాజా మాజీ పాలకవర్గం సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పప్పాపురం గ్రామంలో త్రాగునీరుకు ఇబ్బందిని గ్రహించి అధికారులతో సందర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** ఏటూరునాగారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు గారి ఆద్వర్యంలో, ఏటూరునాగారం మండలంలోని కోయగూడ ఎల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రెడ్డి లక్ష్మీనారాయణ, కారోబార్ రాజు తో పాప్కాపురం గ్రామాన్ని సందర్శించడం జరిగింది. గ్రామస్తులతో మాట్లాడి నీటి సమస్య ఎక్కడ ఉందని తెలుసుకొని వెంటనే గ్రామ కార్యదర్శి , ఫోన్ లో మాట్లాడి 2 రోజుల్లో వాటర్ సమస్యను పరిష్కరించగలరని కోరారు,ఈ విషయమై సానుకూలంగా స్పందించినారు. దీనిని పూర్తి బాధ్యత గ్రామపంచాయతీ కార్యదర్శికి అప్పగించి, మరో రెండు రోజులలో నీటి సమస్య పూర్తిగా పరిష్కారంచేలాగా చూస్తామన్నారు. అదేవిధంగా గ్రామంలోని కరెంటు సమస్య, గ్రామస్తులు,పార్టీ అధ్యక్షుడు దృష్టికి తీసుకొని వస్తే కరెంటు %ూా.జు% గారితో మాట్లాడి వీధిలైట్ల లైను హెర్త్ ప్రాబ్లం వల్ల కట్ అవుతుందని అందుకు వీధిలైట్లు వెలగడం లేదని, వీధిలైట్స్ సమస్య పరిష్కారం చేయాలని కోరారు. అందుకు కరెంటు గారి స్పందించి వెంటనే అట్టి సమస్యను పరిష్కరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చెన్నూరు బాలరాజు, మండల యూత్ అధ్యక్షుడు గద్దల నవీన్, ఏటూరు నాగారం టౌన్ యూత్ అధ్యక్షుడు బండారి లక్కీ, పెద్ది రాజబాబు, మండల మహిళా నాయకురాలు బంటు ఉదయ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





**తెలంగాణ సేన న్యూస్. మహబూబ్ నగర్ :** మిడ్జిల్ మండల కేంద్రంలోని ఈరోజు పాదమిక పాఠశాల మిడ్జిల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది. జిల్లా కలెక్టర్గా చేతనేశ్వరి. డీఈవోగా నితీష్ కుమార్. భరత్ మనుషగా బాధ్యతలు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోఉపాధ్యాయులు. జానకమ్మ మేడం గారు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## ఆదిత్య పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



**తెలంగాణ సేన న్యూస్ :** గజ్వేల్ పట్టణంలో నూతనంగా ప్రారంభించిన ఆదిత్య పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి. అనంతరం ఆదిత్య పిల్లల ఆసుపత్రి యాజమాన్యమైన డాక్టర్ ఎం ప్రభుతేజ దంపతులను శాలువాతో సన్మానించి, వైద్యరంగంలో మెరుగైన సేవలను ప్రజలకు అందించాలని, తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ,ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నాగ మున్నయ్య, డాక్టర్ ఆకుల నరేష్ బాబు, డాక్టర్ మల్లయ్య, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ లింగం, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ నిమ్మ రమేష్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు రాజారామ్,బాను,యాదగిరి, శ్రీకాంత్, ఆసుపత్రి యాజమాన్యం ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రహదారులను నిర్మాణం చేపట్టి ప్రాణాలను కాపాడాలి

**ప్రాణాంతకంగా కనుముక్కల వలిగొండ రోడ్డు**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహ**



**భువనగిరి,మార్చి 11 తెలంగాణ సేన న్యూస్ :** రహదారుల నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రోడ్డు బ్రిడ్జిలు సక్రమంగా లేక కనుముక్కల , వలిగొండ వెల్లె రోడ్డు మార్గంలో ఆషిగాని కుంట కోతకు గురై, ఇరువైపులున్న రైతులు అక్రమంగా తవ్విన రోడ్డును వెంటనే పూడ్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. . పోరుబాట కార్యక్రమంలో భాగంగా భూదాన్ పోచంపల్లి మండలం కనుముక్కల గ్రామంలో నెలకొన్న సమస్యలను సర్వే చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజుకు వందలాదిమంది పోచంపల్లి, కనుముకుల మీదుగా వలిగొండ వరకు ఆషిగాని కుంట వద్ద కొంతమంది తమ స్వార్థం కోసం రోడ్డును ఇరువైపులా తోవ్వడం వల్ల పెద్ద గుంతలు ఏర్పడి ఆ రోడ్డు వెంబడి ప్రయాణిస్తున్న ప్రయాణికులు చాలామంది ప్రాణాలు పోగొట్టుకొని కాళ్లు, చేతులు కూడా ఇరగొట్టుకున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా పాలకులు ఆ రోడ్డు సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కనుముక్కల నుంచి చౌటుప్పల్ కు వెళ్లే మార్గంలో కూడా బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం గత ప్రభుత్వము శంకుస్థాపన చేసి శిలాఫలకము ఏర్పాటు చేశారు తప్ప బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలేదని అన్నారు. రైతులకు రుణమాఫీ కాలేదని, రైతు భరోసా అందలేదని ఇప్పటికైనా వారందరికీ రుణమాఫీ చేసి రైతు భరోసా ఇవ్వాలని కోరారు. గ్రామంలో అనేకమందికి ఇండ్లు, ఇండ్లస్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు రావలసి ఉన్నదని వారందరికీ వెంటనే ఇవ్వాలని కోరారు .కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బకా జగన్, పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, శాఖ కార్యదర్శి జంగయ్య, గ్రామ నాయకులు జంగారెడ్డి, జనార్దన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, పాండురంగారెడ్డి, నర్సిరెడ్డి, సాయిరెడ్డి, సూరమ్మ, అమురమ్మ, సుగుణమ్మ, శోభ, జయమ్మ, అలివేల, యాదమ్మ, అమృత తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు 15 లక్షల ఇవ్వాలి

**పాలకులు మారుతున్న పేదల బతుకులు మారడం లేదు**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**




**భువనగిరి , మార్చ్ 11 తెలంగాణ సేన న్యూస్ :** పట్టణంలోని పేదలందరికీ ఇళ్ల స్థలాల తో పాటు, నిర్మాణానికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రెక్కలే ఆస్తిగా ఉండి కాయ కష్టం చేసి ఉండడానికి ఇండ్లు లేని నిరుపేదల కు ప్రభుత్వమే అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలన్నారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి పట్టణ నాయకులు కోడే బాల్ నరసింహ అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేకమంది పేదలు, అభాగ్యులు దున్నుకోవడానికి సెంటు భూమి లేక నిలువ నీడ కోసం ఇంటి స్థలం , ఇండ్లు లేక ఎంత కాలం కష్టాలతో కాలం గడుపుతున్నారని అన్నారు. పాలకులు మారిన పేదల బతుకులు మాత్రం మారే పరిస్థితి లేదని ఆవేదన వెలిబుచ్చారు. 70 సంవత్సరాల భారతావని తో ఇదిగో ఇల్లు, అదిగో ఇల్లు అని చెప్పారు తప్ప ఇచ్చిన్నోడు మాత్రం ఒక్కడు లేదు అని అన్నారు. ఓట్ల కోసం మాయమాటలు చెప్పుడు తప్ప అమలు చేసే పరిస్థితి లేదని అన్నారు. అనేకమంది ఇండ్లు లేక ఇంటి అద్దెలు చెల్లించక నరకయాతన పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం పట్టణంలో ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని నర్సింహ హెచ్చరించారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, పొన్నముని కృష్ణ, గూడూరు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టండి

**గత ప్రభుత్వ తరహాలో మైనారిటీ పేద కుటుంబాలకు**

**రంజాన్ కానుకలను అమలు చేయండి**

**ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయాలి**

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం**

**మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు**

**పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్**





**భువనగిరి, మార్చ్ 11 తెలంగాణ సేన న్యూస్ :** రానున్న వేసవి దృశ్య పట్టణంలో నీటి ఎద్దడి సమస్య నెల కొననుందని ,తక్షణం చర్యలు చేపట్టాలని ,బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.పట్టణ శివారు వార్డులలో ఇప్పటికే నీటి సరఫరా సక్రమంగా లేక నానా యాతనలు పడుతున్నారని ప్రభుత్వము అధికార యంత్రాంగము పట్టి పట్టినట్లు గా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఏది ఏమైనప్పటికీ గత ప్రభుత్వ హయాంలో అన్ని ప్రాంతాలకు రోజు వారిగా నీళ్లు సరఫరా జరిగేవని మార్చ్ మొదటి వారం నుండే సమస్యలు ఎదుర్కోవడం తో రాబోయే రోజులను భయానక వాతావరణ నెల కోన నుందని ఆందోళన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీటి తో మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఇంటింటికి వేసవి లోనూ నీరు అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేశారని గుర్తు చేశారు.రంజాన్ మాసం లో గత ప్రభుత్వం పేద మైనారిటీ ముస్లింలకు కానుకలను అందజేసేద ని అదే తరహాలో అందజేయాలని కోరారు. అదే క్రమంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయాలన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి నాయకులు కుశంగల రాజు, ఇట్టబోయిన గోపాల్, తాడెంరాజశేఖర్, బర్రె రమేష్, తుమ్మల పాండు, బబ్బులు ఇస్మాయిల్ ,సైదులు, గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో నిర్మిస్తున్న వాసవి కమలం దేవాలయం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వాసవి కమలం దేవాలయం నిర్మాణ పనులు శరవేగంగా కొనసా గుతున్నాయి మంగళవారం గజ్వేల్ లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కెసిఆర్ నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలకు చేకూర్చే విధంగా కృషి చేసి ఆర్యవైశ్యులకు అండగా నిలిచి ఆర్యవైశ్య భవనం కోసం కేటాయించిన స్థలంలో ఆర్యవైశ్య భవనం మరియు శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణం కొనసాగుతుందని, ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వస్తున్నారని, ఆలయ నిర్మాణానికి ఇంకా దాతల అవసరం ఎంతో ఉందని, శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి దాతలు ఎవరైనా ఉంటే ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 12 - 03 - 2025

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**తెలంగాణలో పెరుగుతున్న రైతు ఆత్మహత్యలు**



**తెలంగాణ సేన న్యూస్ :** జయశంకర్ జిల్లా చిట్యాల మండలంలోని కైలాపూర్ శివారు శాంతినగర్‌కి చెందిన మోత్కూరి కుమార్ (35) యువ రైతు అప్పుల బాధతో మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం, వివరాలు ఇలా ఉన్నాయి, శాంతినగర్ చెందిన రైతు కుమార్ , తనకున్న మూడెకరాల భూమిలో వ్యవసాయం చేసుకు ంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా పత్తి ,మిరప పంటలు పెట్టి, పంటలు పండక పోవడంతో రూ 10 లక్షలు అప్పుల పాలైనట్లు తెలిపారు. యాసంగిలోతన మొక్కజొన్న పంట అడవి పందులు, కోతుల బెడద వల్ల గత నాలుగు రోజులుగా రాత్రిపూట అక్కడే నిద్రిస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం అర్ధరాత్రి పంట చేనులో పడుకోవడానికి వెళ్తున్నట్లు చెప్పారు. అయితే మంగళవారం ఉదయం గ్రామ శివార్లలో రోడ్డు పక్కన కుమార్ నురుసులు కక్కుతూ విగత జీవిగా పడి ఉండగా స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో సంఘ టన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం చిట్యాల సివిల్ తరలించారు.మృతుడికి భార్య కవిత, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల సెకండ్ ఎస్సై ఈశ్వరయ్య తెలిపారు. అప్పుల బాధతో రైతు మృతి చెందడంతో కుటుంబంతో పాటు శాంతి నగర్ లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఏ సి బి కి ,చిక్కిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానయ్య

**మెదక్ మున్సిపల్ కార్యాలయం కొనసాగతున్న సోదాలు**



**తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాలు అవినీతికి అడ్డగా మారిపోయాయి. ఈ 40 రోజుల్లోనే సుమారుగా 11 మంది ఉన్నత అధికారులు ఏసీబీకి పట్టుపడ్డప్పటికీ ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి మాత్రం ఆగడం లేదు. డబ్బులు ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. ఈ శాఖ, ఆ శాఖ అనే తేడా లేకుండా ప్రతి శాఖలో అవినీతి అక్రమార్కులు ఏలుతున్నారు. ప్రజల సొమ్ముతో ఇచ్చిన వేతనాలు సరిపోవడం లేదంటూ ప్రభుత్వ కార్యాలయాలకు పనులు నిమిత్తం వస్తున్నా ప్రజల నుంచి కాసులు దండుకొని పనులు చేసి పెడుతున్నారు కొంతమంది అవినీతి అధికారులు. తాజాగా మెదక్ లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానయ్య 12 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఎసిబికి మంగళవారం పట్టుబడ్డారు. ముటేషన్ సర్టిఫికేట్ కోసం 12,000 తీసుకుంటూ రెవిన్ ఇన్స్పెక్టర్ జానయ్య ఎసిబికి చిక్కారు. మెదక్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఇంకా సోదాలు నిర్వహిస్తున్నారు.

# ఇందూర్ మార్కెట్ యార్డుకు పోటెత్తిన పసుపు



**తెలంగాణ సేన న్యూస్ :** నిజామాబాద్‌లోని మార్కెట్ యార్డుకు పసుపు పోటెత్తింది. 50 వేల బస్తాలకు పైగా అమ్మకానికి పసుపు రావడంతో రైతులతో మార్కెట్ యార్డ్ మొత్తం సందడిగా మారింది.కనీస మద్దతు ధరతో కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మార్కెట్ యార్డ్ ముట్టడించి అక్కడి నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ తీశారు. బస్టాండ్ ఎదుట రెండు గంటల పాటు ధర్నా చేపట్టారు. దీంతో.. నిన్న పసుపు కొనుగోళ్లు నిలిచిపోయాయి. జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో వ్యాపారులు రైతులతో జరిపిన చర్చలు ముగిశాయి. కటాఫ్‌కు 500 ధర తగ్గిస్తే పసుపు యథావిధిగా కొనుగోలు చేస్తామంటూ వ్యాపారులు తేల్చిచెప్పడంతో చేసేదేమీ లేక రైతులు ఒప్పుకున్నారు.దీంతో.. క్వింటాకు 500 ధర తగ్గిస్తూ, క్వింటాల్ పసుపు 9500 రూపాయలకు కొనుగోలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే మార్కెట్ యార్డుకు పసుపు రైతులు పోటెత్తారు. పసుపు కొనుగోళ్లపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సీజన్ ప్రారంభం నుంచి క్వింటాల్‌కు 2 వేలకు పైగా ధర పతనం అయ్యిందని పసుపు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం క్వింటాల్‌కు రూ.18000 వరకు ధర పలుకగా.. ఈసారి రూ. 10వేల లోపు కనీస ధర పలుకుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నాణ్యత వంకతో ధరలు తగ్గుతున్నాయని మార్కెట్ చైర్మన్ చెబుతుండటంపై రైతులు తప్పు పడుతున్నారు. వ్యాపారులు,మార్కెట్ కమిటీ అధికారులు కుమ్మక్కయ్యారని రైతు సంఘాల నేతలు మండిపడుతున్నారు.

# కాళ్లకు సంకెళ్లు వేసి..పోలీస్ స్టేషను శుభ్రపరచిన హెడ్ కానిస్టేబుల్

**బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఘటన**




**తెలంగాణ సేన న్యూస్ :** ఖద్దర్ బట్టల వేసుకుని వచ్చిన నాయకులకు, పోలీసులు అతి మర్యాద చేస్తుంటారు. ఖద్దర్ చొక్కా వేసుకున్న నాయకులకు ప్రభుత్వ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లో మర్యాదలు ఏ విధంగా ఉంటాయో అది చూస్తూనే తెలుస్తుంది. కానీ చిన్న చితిక సంఘటనలకు పాల్పడి పోలీసులకు చిక్కితే ,వారికి కౌన్సిలింగ్ చేసి అవసరమైతే అరెస్టు చేసి కోర్టుకు తరలించవలసిన పోలీసులు, వారి చేత పోలీస్ స్టేషన్లో వెట్టి చాకిరి పనులు చేయించుకుంటున్నారు. ఏ కేసులైన పట్టుబడ్డ వ్యక్తులకు పోలీస్ స్టేషన్లో ఎలాంటి పనులు అప్పగించకూడదు ,అన్న నిబంధనలు ఉన్నప్పటికీ బోధన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్, ఏకంగా ఓ యువకుడికి కాళ్లకు సంకెలు వేసి ,పోలీస్ స్టేషన్ చీపిరితో శుభ్రం చేసే పని అప్పగించారు. కళ్ళకు సంఖ్యలతో గదులు చుట్టూ తిరుగుతూ ఆ యువకుడు చీపిరి పట్టుకొని పనులు చేసుకుంటుంటే, హెడ్ కానిస్టేబుల్ మాత్రం తనకు ఏమీ తెలియదు అన్నట్టు తన పనిలో తాను నిమగ్నమైనారు. ఇదండీ ఫ్రెండ్లీ పోలీస్ అంటే.కాళ్లకు సంకెళ్లు వేసిన.ఓవ్యక్తితో హెడ్ కానిస్టేబుల్ వెట్టిచాకిరీ చేయించాడు. ఈఘటన బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. ఓ కేసు విషయమై ఓవ్యక్తి పోలీస్ స్టేషన్ లో ఉన్నాడు. కాళ్ళకి సంకెళ్లు వేసిన పోలీసులు అతడితో స్టేషన్ ను శుభ్రం చేయించారు. ఈ విషయంపై మానవ హక్కుల సంఘం తీవ్రంగా పరిగణంలోకి తీసుకుంది.

# ఐదు ఇసుక ట్రాక్టర్లు సీజ్..ఎస్ ఐ శివకుమార్



**తెలంగాణ సేన న్యూస్ :** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో అనుమతులు లేకుండా తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ ఐ శివకుమార్ తెలిపారు.గ్రామాలల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.

# విజయ్, నాగరాజులను విడుదల చేయాలి

**పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్**

**మంత్రి సీతక్క చొరవ తీసుకుని భూటకపు ఎన్కౌంటర్, నుండి కాపాడాలని విజ్ఞప్తి చేస్తూ పత్రిక ప్రకటన**

**తెలంగాణ సేన న్యూస్ :** ఒకవైపు తెలంగాణ, చత్తీస్ ఘడ్ సరిహద్దు ప్రాంతాలు భూటకపు ఎన్కౌంటర్ కేంద్రాలుగా మార్చిన నేపథ్యంలో 11, 2025, మంగళవారం రోజు తిమ్మంపేట గ్రామానికి చెందిన ఇల్లందల విజయ్, తీగారం గ్రామానికి చెందిన 35 సంవత్సరాల నాగరాజు లను ఉదయం 10 గంటల సమయంలో పోలీసులు పట్టుకెళ్ళారని, వారికి ఎలాంటి ప్రాణహాని తల పెట్టకుండా బేషరతుగా విడుదల చేయాలని పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు పంపిన పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. జనగాం జిల్లా, జాఫర్ గడ్, వాజేడు ప్రాంతంలో అదుపులోకి తీసుకున్న విజయ్, నాగరాజులను అడవులు,గుట్టలు చుట్టూ తిప్పుతూ ఎన్కౌంటర్ పేరుతో కాల్చి చంపే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ఆదివాసి ఎమ్మెల్యే, మంత్రి సీతక్క చొరవతీసుకొని వారిద్దరిని విడిపించాల్సిందిగా ప్రకటలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోలీసులు అనుసరిస్తున్న అక్రమంగా లను ఈసందర్భంగా తీవ్రంగా ఖండించారు.

# సుభాష్ నగర్ లో ప్లాస్టింగ్ ట్రై గోదాంలో అగ్నిప్రమాదం



**తెలంగాణ సేన న్యూస్ :** హైదరాబాద్ జంట నగరాలు అగ్ని ప్రమాదాలకు నిలయంగా మారాయి. వరుస సంఘటనలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఆ వైపు అడుగులు వేయకపోవడం వల్ల జంట నగరాల్లో ప్రతిరోజు ఏదో ఒకచోట అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా మేడ్చల్ జిల్లా కుత్లాపూర్ ప్రాంతంలోని సుభాష్ నగర్ లో ఉన్న ప్లాస్టింగ్ ట్రై గోదాంలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దట్టమైన పొగరు అమ్ముకోవడంతో చుట్టుపక్కల ఉన్న స్థానికులు భయం పట్టారు. అగ్నిమాపక యంత్రాలతో మంటలు అదుపులోకి వచ్చే తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది. ఈ ఘటనలో లక్షల్లో ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తుంది.

# కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** మంత్రి సీతక్క ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో రామన్నగూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేష్ గత వారం రోజుల క్రితం వరి పొలం పనులు చేసుకుంటున్న క్రమంలో, విష పురుగు కాటేయడంతో వరంగల్ అస్పటల్ నందు చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యారని, మండల ఉపాధ్యక్షుడు చెన్నూరి బాలరాజు ద్వారా తెలుసుకొని అతనిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీయూత్ నాయకులు పెద్ది రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్ వచ్చిన వార్డెన్లు పై చర్యలు

**సమయ పాలన పాటించని నూతన మెనూ పాటించని అక్రమ డిప్యూటేషన్ వచ్చిన వార్డెన్లు పై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారికి వినతి పత్రం అందజేసిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారులు చిత్తారి సోమన్న**



**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన మార్చి :** మంగళవారం రోజున మహబుబాబాద్ జిల్లా కేంద్రంలోని బిసి సంక్షేమ శాఖ జిల్లా అధికారి నరసింహ స్వామికి తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారులు చిత్తారి సోమన్న ఎస్సీ బీసీ పలు హాస్టల్లో సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది సోమన్న మాట్లాడుతూ వార్డెన్లు సమయపాలన పాటించడం లేదు నూతనంగా ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం విద్యార్థిలకు భోజనం పెట్టడం లేదని వారంలో రెండు మూడు రోజులు మాత్రమే హాస్టల్ కు పోవడం జరుగుతుందని అక్రమ డిప్యూటేషన్ లో వార్డెన్ పోస్టు చేస్తున్నారని వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి నరసింహ స్వామికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.


# ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటనను ఖండించిన సుంకర బోయిన మొగిలి

**కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు**



**కొత్తగూడ తెలంగాణ సేన :** ములుగు అసెంబ్లీ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ లో 11 మార్చి 2025 నాడు ఇల్లందు శాసనసభ్యులు ( కాంగ్రెస్ పార్టీ ) నాయకులు కోరం కనకయ్య కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మరియు ములుగు అసెంబ్లీ శాసన సభ్యురాలు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర మంత్రివర్యులు వారి ఆదేశాలు లేకుండా కాంగ్రెస్ పార్టీకి విరుద్ధంగా కొత్తగూడలో పర్యటన చేసినారు వారు పర్యటనలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీకి ఏలాంటి సంబంధం లేకుండా పార్టీకి సంబంధం లేని వ్యక్తులతో ప్రతిపక్ష పార్టీ నాయకులతో పర్యటించిన విధానాన్ని తీవ్రంగా ఖండించిన కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి దీనికి కోరం కనకయ్య ఎమ్మెల్యే గారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఇట్టి విషయాన్ని మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి గారికి మరియు రాష్ట్ర అధిష్టానానికి అధికారికంగా తెలియజేస్తామని తెలిపారు.


# ఘనంగా రాజాగౌడ్ వివాహ వార్షికోత్సవ వేడుకలు



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు రాజాగౌడ్ వివాహ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం గజ్వేల్ లో అంగరంగ వైభవంగా రాజా గౌడ్ అభిమానులు నిర్వహించారు, వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేకు కట్ చేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రాజా గౌడ్ అభిమానులు మాట్లాడుతూ, వ్యాపార రాజకీయరంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న రాజా గౌడ్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి వివాహ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగింది అన్నారు.

# శాంతి భద్రతలను కాపాడడంలో విఫలమైన పోలీసులు

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**తెలంగాణ సేన న్యూస్ :** నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన నియోజకవర్గం లో గత 15 నెలలుగా అధికార పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలు కబ్జాలు దాడుల పైన అధికారులు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకు మరింతగా పెరిగిపోతున్నాయి.లి కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు అండగా స్థానిక సీఐ నిలవడంతో అదే పనిగా రెచ్చిపోతున్నా నాయకులు. నర్సంపేటలో పోలీసుల తీరు పైన గతంలో సిపికి లేఖలు రాసిన మీడియా సమావేశాలు పెట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి మార్పు లేదు, ప్రభుత్వ మరియు ప్రైవేటు స్థలాల పైన కన్నేసి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారు.పోలీసులు రెవిన్యూ మరియు మున్సిపాలిటీ యంత్రాంగం అధికార పార్టీ నాయకులకు పూర్తిగా అనుకూలంగా వ్యవహరించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నవి.10 సంవత్సరాలుగా అభివృద్ధి, సంక్షేమం, శాంతికి నిలయంగా ఉన్న నర్సంపేట నేడు ఆశాంతి అల్లర్లు అరాచకం వైపు నడవడం దురదృష్టకరం. మీడియా ప్రతిపక్షాలు నర్సంపేటలో జరుగుతున్న పరిణామాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్న పరిష్కరించడంలో అధికార యంత్రంగం పూర్తిగా విఫలమైంది.నర్సంపేట పట్టణంలో జరుగుతున్న పరిణామాల పైన,నమోదవుతున్నా కేసుల పైనా నూతనంగా వచ్చిన సిపి డీసీపీ కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్ష జరపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూన్నాను.

# ఎల్ఆర్ఎస్ పథకంలో ఫీజు చెల్లించిన వారికి ప్రోసిడింగ్ కాపీని అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్, యాదవ్



**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన మార్చి :** మహబూబాబాద్ లో ఎల్ఆర్ఎస్ పథకంలో ఫీజు చెల్లించిన వారికి ప్రోసిడింగ్ కాపీని అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్, యాదవ్.

# ఎస్సీ వర్గీకరణ తర్వాతనే నియమాకాలు చేపట్టాలి




**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** ఎమ్మార్పీఎస్ఎంఎస్ఎఫ్ ఎంఎస్పి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ పాత గ్రౌండ్ లో ఎస్ అనే దీక్షలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నిరసన దీక్షలకు సభాధ్యక్షులుగాదళితరత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు నిర్వహించగా ముఖ్యఅతిథిగా జనగాం కుమార్ ప్రజా ఫ్రంట్ వరంగల్ జిల్లా అధ్యక్షులుతడుగుల విజయ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు నిరసన దిక్షణనిర్దేశించి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తర్వాతనే ఉద్యోగుల భర్తీ ప్రక్రియను చేపట్టాలని సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన నాడే వర్గీకరణ చేశాకే ఉద్యోగ భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నాడు నేటి మాట నిలబెట్టుకోవాలి. గ్రూప్ 1 2 3 పాటు ఇతర ఉద్యోగ నియామకాలను వర్గీకరణ తర్వాతేనేచేపట్టాలి. రేపు 12న శాసనసభ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత కల్పించి వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేసి ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తుంది. నిరసన దీక్షలో పాల్గొన్న ఉద్యమ ప్రతినిధులు చింతం సిద్ధా ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బాబు రాజు యాదవ్ విహెచ్ పివరంగల్ జిల్లా అధ్యక్షులు వినయ్ గవ్వర్సింగ్ తెలంగాణ ఉద్యమ నేత సింగ్ ప్రవీణ్ కిషోర్ రాజుయాకయ్య రత్నం సంజీవ కుమారుసరోజన సాంబలక్ష్మిస్వరూప తదితరులు పాల్గొన్నారు.ద

# రైతులకు పంగనామాలు పెట్టిన కాంగ్రెస్ రేవంత్ సర్కార్

**తక్షణమే రైతులకు బోనస్ అకౌంట్లో వేయాలని జోగులాంబ**

**గద్వాల జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన తెలిపిన రైతులు**

**రైతులకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ జోగులాంబ**

**గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**



**తెలంగాణ సేన :** నిరసన తెలిపిన అనంతరం రైతులతో కలిసి కలెక్టర్ గ వినతిపత్రంను అందించి తక్షణమే రైతులకు బోనస్ ను ఇవ్వాలని తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన 33,86,09800 కోట్ల బోనస్ బడ్జెట్ లో సంగం మంది రైతులకు కేవలం 18,25,87600 కోట్లు మాత్రమే అకౌంట్లో వేశారు.ఇంకా సగం మంది రైతులకు 15,60,22200 కోట్ల బోనస్ బడ్జెట్ను ఎప్పుడు వేస్తారు అని డిమాండ్ చేశారు. అన్నదాతలకు రావాల్సినటువంటి వడ్ల బోనస్ ఎప్పుడు ఇస్తావు అని సోమవారం రైతులు కలెక్టర్ కార్యాలయం ముందర నిరసన తెలిపి నిలదీయడం జరిగిందని అన్నారు.రేవంత్ రెడ్డి సర్కార్ ఆనాడు అసత్య ప్రచారంతో గద్దెనెక్కి కొనుగోలు చేసిన వడ్లకు తక్షణమే మొత్తం బోనస్ వెస్తామని మాయమాటలు చెప్పి ఈరోజు రైతులను నట్టేట ముంచడం దుర్మార్గం అని అన్నారు. రైతులను అరిగోషాలు పెట్టిస్తూ రైతు కళ్ళలో నుంచి కన్నీళ్లు పెట్టిస్తున్న సర్కార్ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అంటూ ఆయన విమర్శించారు. ఇంతవరకు రైతులకు సంపూర్ణంగా రైతు రుణమాఫీ చేయలేదు, ఇంకా జిల్లాలో రైతు భరోసా 83,030 మంది రైతులకు ఇవ్వలేదు.పేరుకే ఇందిరమ్మ రాజ్యం కానీ ఇది రాబందుల రాజ్యం రేవంత్ రెడ్డి కేవలం పదవిని కాపాడుకోవడం కోసం మాత్రమే ఢిల్లీకి మూటలు మోస్తూ ,ఇప్పటికే 40 సార్లు ప్రజాపాలన గాలికి వదిలేసి ఢిల్లీకి తిరగడం సిగ్గుచేటు. రాష్ట్రంలో రైతులను ఆగం చేస్తూ రైతుల ఉసురు పోసుకుంటున్న రేవంత్ రెడ్డి తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**6 గ్యారెంటీ పైన గల పడతాం**

బాకీ పడ్డ రైతు భరోసా, రుణమాఫీ, బోనస్ ఇచ్చేవరకు వదిలిపెట్టంఎకరానికి 15000 ఇస్తానని నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దె నెక్కి నేడు ఎకరాకి 12,000 ఇస్తానని మోసం చేసిన దుర్మార్గుడు రేవంత్ రెడ్డి. ఇప్పటికే రాష్ట్రంలో 400 పైగా రైతులు ఆత్మహత్యలు. ఈ ఆత్మహత్యలు అన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలే.కేసీఆర్ పాలనలో రైతుల కళ్ళలో ఆనందం...కాంగ్రెస్ పాలల్లో రైతుల కళ్ళలో కన్నీళు ..నాడు నాట్లప్పుడు, నేడు ఓట్లప్పుడు రైతుబంధు.రైతులకు రుణమాఫీ చేయకుండగా, రైతు భరోసా ఇవ్వకుండా, ఆడబిడ్డలకు నెలకు 2500 చొప్పున ఖాతాలో వేయకుండా, 4వేల పింఛను వేయకుండా స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను గల పట్టుకొని అడుగుతాం అని అన్నారు.ఆరు గ్యారెంటీలు ఏడికి పోయినవి అని నిలదీసే పరిస్థితి కచ్చితంగా వస్తుందని అన్నారు.తెలంగాణలో ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీని కూడా అమలు చేయని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి అక్కడ గ్యారెంటీలు అమలు చేసే బాధ్యత తనదని చెప్పడం ఈ ఏడాది పెద్ద జోక్ అని అన్నారు.కెసిఆర్ పాలనలో నాట్లు వేసేటప్పుడు రైతుబంధు పైసలు పడితే కాంగ్రెస్ పాలనలో ఓట్లప్పుడు మాత్రమే వేయడం రైతులను మోసగించడమే.అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ, ఎకరాకు 15 వేల రైతు భరోసా ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు నిస్సిగ్గుగా మాట మార్చడం రేవంత్ రెడ్డి వక్రబుద్ధి బయటపడింది అని అన్నారు. భవిష్యత్తులో నువ్వు ఇచ్చిన హామీ రుణమాఫీ రైతు భరోసా, బోనస్ కచ్చితంగా వేసే విధంగా మెడలు పంచుతాం లేని పక్షంలో నిన్ను స్థానిక ఎలక్షన్లలో తిరగనియ్యకుండగా గల్ల పట్టి అడుగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐజ మండలంలోని బైనపల్లె రాజపురం పులికల్లు చిన్నతంద్రపాడు రైతులు నూర్ పాషా, కురువ బందే నవాజ్, మహబూబ్అలీ, అల్లం పాషా, చంద్రశేఖర్ రెడ్డి, ఉరుకుందు, మౌలాలి, ఆంజనేయులు, జాకీర్, మైబు, మల్లేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పసుపు పంట విక్రయాలపై పకడ్బందీ పర్యవేక్షణ

**నిజామాబాద్ కలెక్టర్ హనుమంతు**



**తెలంగాణ సేన :** నిజామాబాద్ మార్కెట్ యార్డ్ లో పసుపు పంట విక్రయాలపై గట్టి పర్యవేక్షణ జరుపుతున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పసుపు విక్రయాల సందర్భంగా రైతులకు ఏ దశలోనూ నష్టం వాటిల్లకుండా వారు మోసాలకు గురి కాకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని అన్నారు. పసుపు క్రయ విక్రయాల నిశిత పరిశీలనకై సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ రైతుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా కృషి చేస్తారని అన్నారు.అధికారులతో పాటు అదనపు కలెక్టర్ కూడా పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తిస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. మార్కెట్ యార్డ్ లో పసుపు పంట క్రయవిక్రయాలు సజావుగా జరిగేలా, రైతులకు మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా సరైన గిట్టుబాటు ధర అందేలా, సకాలంలో వారికి ట్రేడర్లు డబ్బులు చెల్లించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ జరుపుతారని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని కలెక్టర్ సూచించారు. పసుపు పంట కొనుగోళ్లలో ఎవరైనా మోసాలకు పాల్పడుతూ రైతులకు నష్టం చేకూరేలా వ్యవహరిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
బుధవారం 12 - 03 - 2025

# మనసు.. కవిత్వం



కట్టుబాట్లను వదిలేసినప్పుడు సంతోషంగా ఉన్నా, తర్వాత సమాజం నుంచి వచ్చే విమర్శల వల్ల దుఃఖమూ కలుగుతుంది. మనసు ఒక్కోసారి ఆకాశంలో విహరిస్తున్నట్టుగా, ఒక్కోసారి దుఃఖపడుతూ, ఒక్కోసారి నిస్తేజంగానూ, నిరుత్సాహంగానూ ఉంటుంది. మన మనసు ఎలా ఉంటే, ఆ భావం ముఖంలో ప్రతిఫలిస్తూ ఉంటుంది. ఒక మనిషి చెడ్డవాడా, మంచివాడా అనే నిర్ణయం మనసును బట్టే ఉంటుంది. అందుకే, ఎందరో వాగ్గేయకారులు, గేయ రచయితలు ఎంతో అనుభవంతో, మనసును సంబోధిస్తూ రచనలు చేశారు. భారతీయ సంగీతంలో, వివిధ సాహిత్య రీతుల్లో మనసును సంబోధిస్తూ అనేక రచనలు చోటుచేసుకున్నాయి. మనసుకు ఒక రూపం అంటూ లేదు. కానీ, మన ఇంద్రియాలకు మాత్రం అధికారి మనస్సే. మనం ఏ పనిచేసినా, అది మనసుతో ముడిపడి ఉంటుంది. మనిషి పురోగతికి, తిరోగతికీ మనసే కారణం. అందుకే అది స్వేచ్ఛగా తిరగాలని, కట్టుబాట్లను వదిలేయాలని చూస్తుంది. మనసు, దాని స్వరూప స్వభావాలు, జీవితంలో ఎదురయ్యే వివిధ సందర్భాల్లో మనసు తీరుతెన్నులు ఎలా ఉంటాయో అనుభవపూర్వక రచనల సాహిత్యాలను పరిశీలించి తెలుసుకుం దాం. భారతీయ సంగీతంలో మనసును సంబోధిస్తూ వెలువడిన వివిధ రీతులైన శాస్త్రీయ, భక్తి, లలిత, జానపద, చలనచిత్ర సంగీతాలు ఎలా ఉన్నాయో, ఆయా రచనల భావం, ఆ రచనల్లో గల సాహిత్య విలువలను ఒకసారి సింహావలోకనం చేద్దాం.

### మొదటగా శాస్త్రీయ సంగీతం...

సామవేద జనితమైన శాస్త్రీయ సంగీతం హిందుస్తా నీ, కర్ణాటక సంగీత బాణీలుగా ఉన్నది. వీటిలో కర్ణాటక సంగీతం, మన దక్షిణ భారతానికి చెందిన ది. ఈ సంగీత రీతిలో మనసు మీద రచనలు ఎక్కువగా తెలుగులో తర్వాత సంస్కృతం, హిందీ, తమి ళం, కన్నడం వంటి ప్రాంతీయ భాషల్లో వచ్చాయి. 18వ శతాబ్దానికి చెందిన వాగ్గేయకారులైన త్యాగ య్య, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు కర్ణాటక సం గీతానికి త్రిమూర్తులు. వీరికృతులు, కీర్తనలు, రచనలు, నేటి శాస్త్రీయ సంగీతం అనేంతగా సంగీత ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. ఈ ముగ్గురిలో త్యాగరాజ స్వామి రచనలు అప్పటి సామాజిక పరిస్థితులకు దగ్గరగా ఉం డటం వల్ల విశేష ఆదరణ పొందాయి. త్యాగరాజు రామభక్తుడు. వూంఛవృత్తి చేస్తూ జీవనం గడిపేవాడు. ఐహిక సుఖములను వదిలి రాముని పరబ్రహ్మగా భావించి నాదోపాసన ద్వారా తరించాడు. ఆయన కృతులలో మనసును సంబోధిస్తూ, మనసుకు వివిధ విషయాల గురించి బోధిస్తూ సాగే రచనలుఎక్కువగా ఉన్నాయి. 'మనసా ఎటులోర్తునే, నా మనవిని చేకొనవే/ దినకరకుల భూషణుని' అంటూ మనసును చెడు స్నేహాలు చేయకుండా, తరింపజేసే మార్గం తెలుపమంటూ వేడుకుంటున్నట్టుగా సాగుతుందీ పాట. 'అలాగే, ఉండేది రాముడొకడు/ ఊరక చెడిపోకే మనసా/ ధర్మాత్ముడు, సర్వసముడు క్షేమకరుడు త్యాగరాజ చిత్తహితుడు/ జగము నిండి' అనే ఈ కీర్తనలో సగుణ రూపుడైన రాముడికి, నిర్గుణమైన పరబ్రహ్మ తత్వాన్ని ఆపాదించి మనసుకు బోధించడం కనపడుతుంది. ఈ కీర్తన 28వ మేళకర్త హరి కాంభోజి రాగంలో ఉన్నది. ఈ రచనలు శాస్త్రీయ సంగీతంలో మచ్చు తునకలు.

### భక్తి సంగీతంలో..

మన భారతీయ జీవనశైలిలో దేవునిపై భక్తి చాలా ఉంటుంది. అయితే, మనిషి ఏ మార్గంలో నడవాలన్నా దానికి మనసు సహకరించాల్సిందే. చిన్నప్పటి నుంచి రామభక్తుడైన త్యాగయ్య 'మనసు స్వాధీనమైన/ ఆ ఘనునికి/ మరి మంత్రతంత్రములేల?' అన్నాడు. అంటే, మనసు సహకారం మనిషికి ఎంత ప్రధానమైనదో దీని ద్వారా తెలుస్తున్నది.

### రామదాసు కీర్తనల్లో!

తెలుగునాట భజనల్లో తప్పకుండా వినవచ్చేవి రామదాసు కీర్తనలు. కంచర్ల గోపన్న తన భక్తి రచనల ద్వారా భక్త రామదాసుగా పేరుగాంచారు. అయితే రామదాసు తన మనసుకు, కేవలం రామునిపై భక్తి, వైరాగ్యాలనే కాకుండా, సామాజిక బాధ్యతను కూడా బోధించాడు. 'శ్రీరాముల దివ్య నామ స్మరణ చేయుచున్న చాలు ఘోరమైన తపములను / కోరనేటికే మనసా భాగవతుల పాదజలము/ పైన చల్లుకొన్న చాలు భగీరథికి పోయ్యేననే భ్రాంతి ఏటికే ' అంటూ ఒక చరణంలో, మరో చరణంలో సామాజిక బాధ్యతగా%ూ% 'పరుల హింస చేయకున్న /పరమ ధర్మమంతె చాలు/ పరుల రక్షింతునని/పల్క నేటికే దొరకాని పరుల ధనముల దోచక ఉండితె చాలు గురుతుగాను గోపురము, కట్టనేటికే మనసా' అంటూ ఘోరమైన తపస్సులు చేయవలసిన అవసరం లేదని, మహాభక్తుల పాద జలము చాలు, గంగానది వద్దకు వెళ్లనవసరం లేదనీ చాలా చక్కగా చెప్పారు. అలాగే పరాయివాళ్ల ధనం మీద ఆశపడి వాటిని దోచి పేరు రావడానికి గుడి గోపురాలు కట్టించినా నిష్ఫలమని సామాజికపరంగా అందరికీ కనువిప్పు కలిగించే విధంగా కీర్తనలు చేశారు. మనసుకీ, మనిషికీ మార్గనిర్దేశనం చేయగల ఈ కీర్తన, సాహిత్యపరంగా రామదాసుచే కావించబడిన ఒక గొప్ప మానస సంబోధన.

### లలిత సంగీతం...

గ్రామ ఫోన్ రికార్డులు, రేడియోల ద్వారా జనంలోకి చేరిన సంగీత రీతి లలిత సంగీతం. శాస్త్రీయ సంగీతానికి భిన్నంగా నూతనంగా ఉండే ఈ లలితగీతాలు సంగీతం, ప్రకృతి, ప్రేమా, భక్తి వైరాగ్యం దాకా స్పృశించని అంశం లేదు. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది. లలిత సంగీత లక్షణాన్ని బాలాంతరపు రజనీకాంతరావు ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర రెండవ భాగంలో చెప్పారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, దాశరథి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, బసవరాజు అప్పారావు, నండూరి వెం కట సుబ్బారావు, బాపిరాజు, బాలాంతపు రజనీకాంతరావు వంటి రచయితలు.. విశ్వనాథ, సాలూరి రాజేశ్వరరావు, చిత్తరంజన్ వంటి స్వరకర్తలు.. ఘంటసాల, బాలమురళికృష్ణ, బాల సరస్వతి, అనసూయ, సుశీల, శ్రీరంగం గోపాలరత్నం వంటి గాయక శిఖామణులు లలిత సంగీతానికి పరిపుష్టిని చేకూర్చారు. మల్లవరపు విశ్వేశ్వర రావు రచించిన ఒక మానస బోధగేయం%ూ% 'మరపురాని కలలు కని, మరుదినమ్ము మేలుకొని నిరాశలే/ మిగులునని తెలుసుకొంటివా మనసా/ అలసి యుంటివా మనసా ప్రేమ నిన్న రోజుదని/ నేడు కరిగిపోయెననీ/ వేదనయే రేపటనీ తెల్ల మాయెనా! గుండెలు తల్లడిల్లెనా! మనసా! అలసటా యెనా మనసా!' అంటూ ప్రేమలో విఫలమైనప్పుడు మనసు పడే బాధను చక్కగా వివరిస్తుంది. ఒకరిపై ప్రేమ కలగాలన్నా లేదా ఏ విధమైన భావన కలగాలన్నా మనసుదే కీలకపాత్ర. కనుక ఈ గీతంలో ప్రేమ విఫలమైనప్పుడు కలిగే బాధను మనసే పడుతున్నట్టు భావించి కవి ఈ గీతాన్ని రాశారు. అలాగే కృష్ణశాస్త్రి కూడా 'ఒదిగిన మనసున, పొదిగిన భావం' అన్న లలితగీతానికి ఈమని శంకరశాస్త్రి సంగీతం సమకూర్చారు.


### జానపద సాహిత్యంలో

జానపద సంగీతం, సాహిత్యం పల్లె ప్రజల్లో అసువుగా పుట్టాయి. వీటికి సాధారణంగా రచయితలుండరు. ఉన్నా తెలియదు. పల్లెల్లో బుర్రకథలు, హరిదాసులు, యాచకుల వద్ద మనకు వినిపిస్తూ ఉంటాయి. ఇటువంటి వాటిలో ఎక్కువగా మనసుకు సంబంధించిన జ్ఞాన, వైరాగ్యాలను చూపే తత్వసాహిత్యం ఉంటుంది. 'ఇల్లు వాకిలి నాది ఇల్లాలు నాదనచు ఏల భ్రమసితివయ్య మనసా! కాలుని వలలోన/కానక చిక్కితివి కడతేరుటే త్రోవమనసా ఒంటరిగ యాగంటి దాసుని మదిలోన జంట బాయక వుండు మనసా' అంటూ సాగిన జానపద గేయం యాగంటి లక్ష్మప్ప రాసిన గేయంగా, 'ఆంధ్రుల కీర్తన వ్మాయ కళాసేవ' అని ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ గ్రంథంలో ఉన్నది. ఇటువంటి జానపద గేయాలు జ్ఞాన భాండాగారాలు. తర్వాతి తరాలవారి కోసం వీటిని భద్రపరచడం మన బాధ్యత.

### చలనచిత్ర సంగీతం..

మనసు గురించి పద్యాలతో ప్రారంభమై, నవరసాలను కురిపిస్తూ, అనేక రీతులను తనలోకి తీసుకుంటూ శాస్త్రీయ, లలిత, జానపద సంగీతాలకు దీటుగా చలనచిత్ర సంగీతం ఆవిర్భవించింది. సినీ గేయ రచయితల లో ఒకరైన ఆత్రేయకు మనసు కవి అని పేరు. మనసునే ప్రధాన కవితా వస్తువుగా తీసుకొని ఆయన ఎన్నో పాట లు రాశారు. వాటిలో మనసు స్వరూపాన్ని, స్వభావాన్నీ చక్కగా చూపిన ఈ పాట 'గుప్పెడు మనసు' లోనిది. 'మౌనమే నీ భాష ఓ మూగ మనసా తలపులు ఎన్నెన్నో కలలుగా కంటావు కల్లలు కాగానే కన్నీరు అవుతావు చీకటి గుహ నీవు చింతల చెలి నీవు నాటక రంగానివే మనసా/ ఎందుకు వలచేవో /ఎందుకు వగచేవో'.. ఎందుకు రగిలేవో మనసా' అని ఈ పాట సాగుతుంది. మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడిన ఈ పాట ప్రేక్షకుల మనసును దోచుకున్నది. నిజానికి, అనుకూల పరిస్థితుల్లో కంటే ప్రతికూల పరిస్థితుల్లోనే మనసు ఉనికిని గుర్తిస్తాం. ఇలా క్షణిక ఆనందాల వైపు తిరిగే మనసును, దాని స్వభావాన్ని ఎత్తి పొడుస్తూ, బతిమాలుతూ, ప్రేమ, ఆనందం, బాధ కలబోస్తూ, మనసు మీద రాసిన కవిత్వం, సాహితీ ప్రపంచంలో ఒక విశిష్ట స్థానం సంపాదించుకున్నది. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది.


# తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక




వాన వెలిశాక మట్టి వాసన, ఆరుద్ర పురుగుల సర్కస్ ఫీట్లు, పిచ్చుకల మట్టి స్నానాలు, వెన్నెల్లో ఆడిన ఆటలు, ఎండకాలం బావుల్లో ఈతలు ఈనాడేవి? మన చిన్నతనం మనకు చిన్నతనం కాదు. బాల్యం మళ్లీ రమ్మంటే వస్తుందా? 'అనుభూతులను పోగొట్టుకున్న గుండె ఎడారి. అనుభూతులను పదిలపరచుకున్న గుండె సతత హరితారణ్యం'. ఇటువంటి మధురమైన భావాల సుమమాల డాక్టర్ నలిమెల భాస్కర్ 'సుద్దముక్క'. ఈ పుస్తకంలో శ్రామిక జనజీవన చిత్రణం ఆర్ద్రంగా ఉంటుంది. శ్రామికుల రుణం తీర్చుకోవాలనిపించేలా చేస్తుంది. తమ బతుకులను బండలకేసి బాదుకుంటూ మన బట్టలను గట్టున ఆరేస్తారు రజకులు. మన బట్టలను పిండి వాళ్లు తోలు బొమ్మలవుతారు. వాళ్లుతికిన దుస్తులతో మనం మన లోపలి ముఖాన్నీ, మురికినీ చాటు చేసుకొని రోజూ నాగరికులమవుతాం. ఎవరి బట్టలను వారికి, తప్పిపోకుండా అందించే అమోఘమైన జ్ఞాపకశక్తి వారిది. 'సమాజ కల్మషాన్ని కడిగివేయడానికి/ కంకణధారులైన వ్యక్తులు సంస్కర్తలైనప్పుడు/ తరతరాలుగా మైలబట్టల్ని/ మల్లెపూలు ఉల్లిపొరలూ చేసేందుకు/ కటి బద్ధులైన వీళ్ళూ సంస్కర్తలే'. ఇలాంటివన్నీ ఒక ఎత్తు అయితే.. ఉపాధ్యాయుని గురించి, సుద్దముక్క గురించి రాసిన ఆరు కవితలు మరొకెత్తు. ఆ ఆరు కవితలలో ఉపాధ్యాయున్ని ప్రపంచాన అగ్రభాగాన నిలిపారు నలిమెల. అధ్యాపకునికి అక్షరాభిషేకం చేశారు. 'అతడు కాలుమోపడం తోటే అణువణువూ అక్షరమవుతుంది/ అతని మాటల రెక్కల మీద/ పిల్లలు అత్యంత సురక్షితంగా/ జ్ఞాన విహాయసంలో విహరించి వస్తారు' అని ఉపాధ్యాయుడి ఔన్నత్యాన్నీ, 'క్లాసులో ప్రవేశిస్తున్న ప్రతిసారీ/ అతని కుడిచేతికి ఆరో వేలు/ అదనంగా మొలుస్తుంది/ అది కచ్చితంగా జ్ఞానం ఘనీభవించిన తెల్లని సుద్దముక్కే' అని చాక్‌పీస్ ప్రాధాన్యాన్ని వెల్లడిస్తారు. సుద్దముక్క సూర్యగోళం నుంచి కోసుకొచ్చిన రశ్మి శకలం. చందమామ నుంచి తీసుకొచ్చిన వెన్నెలగడ్డ అన్నప్పుడు భాస్కర్ కవిత్వం తారస్థాయికి చేరుతుంది. సౌందర్యోపేతం అవుతుంది. చాక్‌పీస్ విద్యార్థులకు 'సమస్తమైన దిక్కులను నిర్దేశించగల చుక్కాని/ తరగతికి వెళ్లే ఉపాధ్యాయునికి ఊపిరి గుళిక/ ఉపన్యాసకులకు ఊతకర్ర'. భాస్కర్ దృష్టిలో ఈ భూమండలం మీద ఏకైక లోకైక దర్శనీయ స్థలం 'బడి'. 'సుద్దముక్క' తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక. ఇందులో అడుగడుగునా కవిత్వం, అణువణువునా నవత్వం, ప్రతివాక్యం ఆస్వాదయోగ్యం, అనుభవైకవేద్యం.

# ఏది తల్లీ గట్లుంటది నాటి సాహిత్యం

## ఏదీ ఎక్కడా కానరావేం మన దగ్గరనే కాదు



పొరుగునే అని కూడా కాదు, మొత్తం ప్రపంచవ్యాప్తంగా కూడా ఆ ఉధృతి తగ్గింది. వ్యక్తిగత వ్యవహారాలకే పరిమితమవుతున్న కవిత్వమే తప్ప సామాజిక పట్టింపు ఎక్కడా కానరాదేం. ముఖ్యంగా మహిళలు రాసే కవిత్వం ప్రేమ రాహిత్యం, వ్యక్తిగత వైఫల్యాలపై వస్తున్నాయే తప్ప సామాజిక, సామూహిక వైఫల్యాలపై ఎందుకు నిరసన కవిత్వం రావడం లేదు. ఆనాటి ఆవేశం నేడు ఎక్కడా కానరావడం లేదేం? ఆనాడు వచ్చిన ఫెమినిస్ట్ కవిత్వం నేడు ఎందుకు రావడం లేదు? ఆనాటి ఫెమినిస్ట్‌లు తమ తర్వాత తరానికి ఆ ఆయుధాలను ఇవ్వలేకపోవడమా లేక ఈనాటి కవయిత్రులు ఆ తరాన్ని అందుకోలేకపోవడమా అసలు కారణమేంటి? ఒకరిద్దరు మినహా మిగిలిన కవయిత్రులంతా తమ కవిత్వాన్ని వ్యక్తిగతానికే పరిమితం చేస్తున్నారు. ఆ రోజులతో పోలిస్తే నేడు కవిత్వ ప్రకటనలకు అనేకానేక వేదికలున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో కవిత్వం ఏరులై పారుతున్నది. నిజానికి పత్రికలు కవిత్వానికి ఇస్తున్న స్పేస్ చాలా అంటే చాలా తగ్గిపోయింది. కొన్ని పత్రికలైతే అసలు సాహిత్యం ఓ ఆలంబన అనే విషయాన్నే వదిలేసి ఏండ్లు గడిచిపోయాయి. మిగిలిన సామాజిక మాధ్యమాల్లో కూడా సామాజిక అంశాలపై కవిత్వం రాస్తున్న వారు పెద్దగా కానరావడం లేదు. 80, 90వ దశకాల్లో మహిళలు రాసిన కవిత్వం చదివి చాలామంది ప్రేరణ పొందారు. ఆ కవిత్వాల ద్వారానే కొన్ని ఉద్యమాలు వచ్చాయంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా నీలిమేఘాలు కవిత్వ సంపుటి తీసుకొచ్చిన తుఫాను.. అలాంటి ఇలాంటి తుఫాను కాదు. అంతవరకూ వ్యక్తులుగా ఉన్న కవయిత్రులంతా ఆ నీలిమేఘాలు అనంతరం సామూహికం అయ్యారు. అందులో ఒక్కో కవితా ఒక్కో తూటాలా మహిళలను కదిలించింది. పురుషులైతే ఇలా ఉన్నామా ఇలా బతుకుతున్నామా? అని తమని తాము ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చింది. అప్పటికింకా చదువు, సంధ్యల్లో గడుపుతున్న నాలాంటి వాళ్లకు నీలిమేఘాలు ఓ సంచలన, సంభ్రమాశ్చర్య కవిత్వ సంపుటి. ఆ సమయంలో ఓల్గా, విమల, జయప్రభ, ఘంటశాల నిర్మల, మందరపు హైమవతి, కొండేపూడి నిర్మల వంటి వారి కవిత్వం చదివి ఉప్పొంగిపోయిన సందర్భాలు ఎన్నో ఎన్నెన్నో. ఆ కవయిత్రుల్లో కొందరు పూర్తిగా కవిత్వానికి దూరమయ్యారు. మిగిలినవారు రాస్తున్నా ఆ నాటి వాడి, వేడి ఎందుకు తగ్గిందో? మహిళలందరూ.. 'ఎవరి బతుకులు వారివే. మనకెందుకు ఇదంతా' అనే ఓ నిర్లిప్త వాతావరణంలోకి వెళ్లిపోయారా? సామూహికంగా మారి ఓ ఉద్యమ స్థాయిలో కవిత్వాన్ని పండించినవారంతా ఇప్పుడు ఒక్కరుగానే మిగిలిపోతున్నారా? అప్పట్లో స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. దానికి తోడు సమాజంలో ఓ చిన్నచూపు. కానీ, నేడు పరిస్థితులు కొంత మారాయి. ముఖ్యంగా దేశంలో గ్లోబలైజేషన్ కారణంగా వచ్చిన మార్పులు అన్నీ ఇన్నీ కావు. ఐటీ ప్రవేశంతో జీవితాలు మారిపోయాయి. స్త్రీలకు తాము చదివిన చదువులకు తగ్గట్టుగా ఉద్యోగాలు వచ్చాయి. ఆర్థిక స్వావలంబన పెరిగింది. పురుషుడితో సమానంగా తానూ ఎదిగాననే ఆత్మవిశ్వాసం వచ్చింది. లక్షల్లో జీతాలతో పాటు తన కోర్కెలను స్వేచ్ఛగా వెల్లడించే అవకాశాలు వచ్చాయి. దీని ప్రభావం సాహిత్యం మీద పడిందా? ఇవన్నీ ప్రశ్నలే. జీవితం సంతృప్త స్థాయికి చేరిందనుకోవాలా? అందుకే వ్యక్తిగత వ్యవహారాలకే నేటి కవయిత్రులు పరిమితమవుతున్నారని భావించాలా? ఇదంతా కావచ్చు కానీ నా మటుకు నాకు అనిపించింది ఏమిటంటే.. ఓ కేంద్రీకృత ఉద్యమం లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. అసలు ఉద్యమం అనేదే లేకుండాపోయింది. కథకుడు ఖదీర్‌బాబు చెప్పినట్టు 'కనీసం ఊళ్లు పట్టుకు ఊరేగడానికి ఉద్యమమూ లేదు' అన్నట్టుగా మారింది. అమ్మ నవలలో 'పావెల్ చేత మన ఆలోచనలన్నింటికీ కేంద్రం ఉద్యమమే కావాలి' అని మాక్సిం గోర్కీ చెప్పిస్తాడు. ఆ కేంద్ర స్థానాన్ని, ఆ ఉద్యమాన్ని ఇక్కడివారు పట్టించుకోకపోవడం వల్లనే ఇలా జరుగుతోందా? రాష్ట్రం విడిపోవడానికి ముందు తెలంగాణ సాధన కోసం అనేక మంది కవయిత్రులు ఉద్యమ కవిత్వాన్ని అద్భుతంగా రాశారు. దాని ప్రభావం కచ్చితంగా ఉద్యమంపై పడి అది మరింత బలపడింది. కవిత్వమో, పాటో, కథో, నవలో మొత్తానికి తెలంగాణ ఉద్యమానికి అనుకూలంగా, ప్రత్యేక రాష్ట్రం రావాల్సిన ఆవశ్యకతపై సాహిత్య సృజన జరిగింది. రాష్ట్రం సిద్ధించింది. చిరకాల కోరిక ఈడేరింది. ప్రాంతీయ ఉద్యమాలే ఆలంబనగా ఆ సాహిత్యం వచ్చింది. అయితే, ఆ తర్వాత అంతే ఉద్యమ, సామాజిక స్ఫూర్తిని ఇవ్వాల్సిన సాహిత్యం కూడా నిలిచిపోయిందా. ఇప్పుడూ కవయిత్రులు రాస్తున్నారు కదా అనే ప్రశ్న రావచ్చు. వస్తోంది. ఆ కాలంతో పోల్చుకుంటే చాలా తక్కువగానే రాస్తున్నారు. తాము స్పందించకపోతే ఎలా అనే కారణంగానే ఒకటి, రెండు రాస్తున్నారు. ఎక్కువగా మాత్రం కవయిత్రులు తమ వ్యక్తిగతానికే పరిమితం అవుతున్నారని అనిపిస్తున్నది. అంతకుముందు ఉమ్మడి ఏపీలో వచ్చిన అనేకానేక ఉద్యమాలకు స్ఫూర్తి ఆ నాటి సాహిత్యమే. ఆ తర్వాత వచ్చిన పరిణామాల ప్రభావం సాహిత్యంపై పడటమే ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. ఇప్పుడు రాస్తున్న కవయిత్రుల్లో చాలామంది అద్భుత కవిత్వాన్నే రాస్తున్నారు. కానీ, ఎక్కడో ఓ వెలితి వెంటాడుతోంది.

# రోజూ ఉదయం కడుపులో మంటగా ఉంటుందా అయితే ఈ చిట్కాలను పాటించండి



సాధారణంగా చాలా మంది అప్పుడప్పుడు అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కారం, మసాలాలు ఉన్న ఆహారాలను అధికంగా తినడం, వేళ తప్పించి భోజనం చేయడం, టీ, కాఫీలను అతిగా తాగడం, భోజనం ఎక్కువగా తీసుకోవడం వంటి అనేక కారణాల వల్ల అసిడిటీ వస్తుంది. దీంతో ఏం చేయాలో తోచదు. మెడికల్ షాపుకు వెళ్లి మందులను కొని తెచ్చి వేసుకుంటారు. అయితే దీర్ఘకాలంలో ఇలా చేయడం మంచిది కాదు. దీంతో పలు సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. ఇక కొందరికి రోజంతా అసిడిటీ ఉండదు. కానీ ఉదయం పూట మాత్రం అసిడిటీ ఉంటుంది. ఇలాంటి వారు కింద చెప్పిన పలు చిట్కాలను పాటించడం వల్ల అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. దీంతో ఎంతగానో రిలీఫ్ లభిస్తుంది.

### నిమ్మరసం..

అసిడిటీ సమస్యను తగ్గించడంలో నిమ్మరసం ఎంతగానో పనిచేస్తుంది. అయితే నిమ్మరసం కూడా యాసిడ్‌ను కలిగి ఉంటుంది కదా.. అని చాలా మంది అనుకుంటారు. కానీ నిజానికి నిమ్మరసాన్ని మనం తాగితే అది మన శరీరంలో చేరాక ఆమ్లత్వాన్ని కోల్పోతుంది. దీంతో మనకు మేలు జరుగుతుంది. కనుక అసిడిటీ సమస్య ఉన్నవారు నిరభ్యంతరంగా నిమ్మరసం తాగవచ్చు. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం కలిపి తాగితే అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అజీర్ణం కూడా తగ్గుతుంది. ఇక ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో కలబంద రసాన్ని సేవిస్తున్నా కూడా జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో కలబంద ఎంతగానో పనిచేస్తుంది. కలబంద రసాన్ని సేవిస్తుంటే అసిడిటీ నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు గ్యాస్, కడుపు ఉబ్బరం కూడా తగ్గుతాయి.

### సోంపు గింజలు..

ఉదయం అసిడిటీ ఎక్కువగా ఉంటే దాన్ని తగ్గించేందుకు సోంపు గింజలు కూడా ఎంతగానో పనిచేస్తాయి. సోంపు గింజలను తీసుకుని నోట్లో వేసుకుని నమిలి తింటుంటే అసిడిటీ తగ్గుతుంది. లేదా సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుండవచ్చు. దీంతో కూడా జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. రోజుకు రెండు సార్లు భోజనానికి ముందు అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో సేవించాలి. అల్లం రసం కడుపులో మంటను తగ్గిస్తుంది. పొట్టను ప్రశాంతంగా ఉండేలా చూస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది.

### చల్లని పాలు..

వేడి పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం పెరుగుతుంది. కానీ చల్లని పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం తగ్గుతుంది. దీంతో అసిడిటీ నుంచి బయట పడవచ్చు. కనుక కడుపులో మంటగా ఉన్నప్పుడు వేడి పాలను కాకుండా చల్లని పాలను తాగితే మేలు జరుగుతుంది. కడుపులో రోజంతా మంటగా ఉండేవారు కొబ్బరినీళ్లను తాగుతుండాలి. దీంతో చక్కని ఉపశమనం లభిస్తుంది. అలాగే తులసి ఆకులను నేరుగా అలాగే తింటున్నా కూడా కడుపులో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల కడుపులో మంటను తగ్గించుకోవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది.

# కలబందను అసలు ఎలా తీసుకోవాలి



ఆయుర్వేద ప్రకారం కలబంద ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కలబందలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కలబంద గుజ్జును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. చాలా మంది ప్రస్తుతం కలబందను ఇండ్లలోనే పెంచుతున్నారు. దీంతో మనకు కలబంద ఎప్పుడు కావాలంటే అప్పుడు లభిస్తుంది. ఇక మార్కెట్‌లోనూ కలబంద జ్యూస్‌ను విక్రయిస్తున్నారు. దీన్ని కూడా మనం ఉపయోగించవచ్చు. అయితే కలబంద నిజంగా మనకు ఆరోగ్య ప్రదాయిని అనే చెప్పవచ్చు. కలబంద జ్యూస్‌ను తాగడం లేదా కలబంద గుజ్జును ఉపయోగించడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అందానికి, శిరోజాల సంరక్షణకు కూడా కలబంద ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే దీన్ని ఎలా తీసుకోవాలి అనే విషయం చాలా మందికి తెలియదు.

### ఇలా తీసుకోవాలి..

కలబంద గుజ్జు లేదా జ్యూస్‌ను నేరుగా అలాగే తీసుకోవచ్చు. అయితే కలబంద రుచి కొందరికి నచ్చకపోవచ్చు. ఇది కొందరికి చేదుగా, వగరుగా అనిపిస్తుంది. కనుక అలాంటి వారు తేనెను చేర్చి తీసుకోవచ్చు. అయితే కలబందను అలర్జీలు ఉన్నవారు తీసుకోకూడదు. కలబందను తింటే కొందరికి పడదు. దీంతో వారికి చర్మంపై దురదలు వస్తాయి. కొందరికి వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఈ సమస్యలు ఎదుర్కొనే వారు కలబందను తినకూడదు. కలబందలో మన శరీరానికి ఉపయోగపడే అనేక ఔషధ గుణాలతోపాటు విటమిన్లు, మినరల్స్ కూడా ఉంటాయి. అందువల్ల కలబందను రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు.

### రోగ నిరోధక శక్తికి..

కలబందను రోజూ ఒక టీస్పూన్ మోతాదులో జెల్ తినవచ్చు. అదే జ్యూస్ అయితే రోజూ 30 ఎంఎల్ మోతాదులో తాగవచ్చు. కలబందలో విటమిన్లు ఎ, సి, ఇ, పలు రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. కలబందలో ఉండే విటమిన్ ఎ మన శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే కంటి చూపును మెరుగు పరుస్తుంది. కలబందను రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు పెరిగి కళ్లద్దాలను తీసి పడేస్తారు. ఇక కలబందలో ఉండే విటమిన్ సి మన శరీర ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. తీవ్రమైన వ్యాధులు రాకుండా ఉంటాయి.

### శిరోజాలు, ముఖానికి..

కలబంద మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. కలబందను రోజూ తింటుంటే జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం తగ్గుతాయి. జీర్ణవ్యవస్థలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. కలబంద శిరోజాలు, ముఖానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. దీంతో తయారు చేసే ఫేస్ ప్యాక్ లేదా హెయిర్ ప్యాక్‌లను ఉపయోగించడం వల్ల ముఖం కాంతివంతంగా మారడమే కాదు, శిరోజాలు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఇలా కలబంద వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఆవేశం కాదు... ఐకమత్యం



గత ప్రభుత్వంపై భయంతోనూ, కూటమి నాయకత్వంపై నమ్మకంతోనూ ఏపీ ప్రజలు కూటమికి అత్యధిక మెజారిటీతో అధికారాన్ని అప్పగించారు. అభివృద్ధి చేసే విషయంలో కూటమి నాయకత్వంపై పూర్తి విశ్వాసంతో ప్రజలు ఉన్నారు. కానీ గత ప్రభుత్వ హయాంలో అనేక దుర్మార్గాలు, అక్రమాలు, దౌర్జన్యాలు చేసినవారు ఇంకా తమ కళ్ళ ముందు తిరుగుతుండడం, గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వానికి జీ హుజూర్ అన్న ప్రభుత్వ ఉన్నతాధికారులే నేటికీ ఉన్నత స్థానాల్లో ఉండి చక్రం తిప్పడం చాలా మందికి రుచించడం లేదు. దీంతో కూటమి పార్టీల అనుకూల వ్యక్తులే ప్రభుత్వంపై కాస్త అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది బహిరంగంగానే తమ అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. అధికారంలోకి వచ్చి నెలలు దాటిపోతున్నాయి కానీ, వారిపై చర్యలు తీసుకోవడం లేదు, జైళ్లల్లో పెట్టడం లేదు, ఆ అధికారులను సస్పెండ్ చేయడం లేదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిజానికి ప్రజాస్వామ్య పాలనలో అది సరైన పద్ధతి కాదు. ఖచ్చితంగా వారిపై చర్యలు తీసుకోవాలి. కానీ దానికి ఒక పద్ధతి ఉంది.వైసీపీ ప్రభుత్వం చేసినట్టు ఇప్పుడు చేయకపోవడమే ఉత్తమం. కూటమి ప్రభుత్వం కూడా చేస్తున్నది ఇదే! రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే రెండు కళ్లుగా భావిస్తున్న కూటమి ప్రభుత్వం ఎక్కడా సహనాన్ని కోల్పోకుండా వ్యవస్థలను చక్కబెట్టే పనిలో నిమగ్నమై ఉంది. దుష్టశిక్షణ, శిష్టరక్షణ విషయంలో రాజ్యాంగబద్ధంగా, చట్ట పరిధిలో తన పని తాను చేసుకుంటూ పోతోంది. సహజంగానే ఇది కొందరికి రుచించదు. అయినా కూడా న్యాయాన్యాయ విచక్షణ సామాన్య ప్రజలకు వదిలిపెట్టే అంశం కాదని కూటమి ప్రభుత్వానికి బాగా తెలుసు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజల భావోద్వేగాలను బట్టి కాకుండా, ప్రజాక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పాలించాలి. రాజకీయాలు, ఎన్నికలు, న్యాయ నిర్ణయాలు వేర్వేరు అనే స్పృహ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలకు ఉండాలి. అధికారంతో, పలుకుబడితో, ప్రజల ఓట్లతో నిమిత్తం లేకుండా చట్టం అందరికీ సమానంగా వర్తించడం, చట్టమే పరిపాలన చేయడం, ప్రతి వ్యక్తి ఆ చట్టానికి లోబడి వ్యవహరించడం చట్టబద్ధ పాలనలో కీలకమయిన అంశాలు.నిరంకుశ పాలనకన్నా సమిష్టి నిర్ణయాలు బాగుంటాయనే విశ్వాసం ప్రజాస్వామ్యానికి మూలం. అందుకే కూటమి ప్రభుత్వంలో ఉన్న అధినేతలు గత ప్రభుతంలో ఎన్ని అవమానాలకు, అవహేళనలకు, శారీరక, మానసిక హింసలకు గురైనా అధికారంలోకి వచ్చాక ఎటువంటి కక్షపూరిత చర్యలకూ పాల్పడకుండా, ఎక్కడా అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా వ్యవస్థలకు, చట్టాలకు గౌరవాన్ని, స్వేచ్ఛను ఇచ్చి రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే పనిలో నిమగ్నమై ఉన్నారు. అందుకే ఈ తొమ్మిది నెలల కాలంలోనే రాష్ట్రం చెప్పుకోదగ్గ అభివృద్ధి దిశగా పయనిస్తుంది. ఇది అందరూ హర్షించదగ్గ, అభినందించదగ్గ విషయం.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి గత ఐదేళ్లూ ఎంతో కృషి చేసిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. మరోసారి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే రాష్ట్ర పరిస్థితి ఎలా దిగజారేదో ఆలోచించుకోవాలి. ప్రజలు వైసీపీకి కనీసం ప్రతిపక్ష స్థానం కూడా ఇవ్వకుండా 11 స్థానాలకు పరిమితం చేసినా ఇప్పటికీ ఆ పార్టీ నాయకులు రాష్ట్రాభివృద్ధికి ఎటువంటి ఆటంకాలు సృష్టిస్తున్నారో, నిరంతరం విషం చిమ్ముతున్నారో గ్రహించాలి. ప్రజలను రాక్షస పాలన నుండి విముక్తి చేయడానికి, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ వ్యక్తిగతంగా ఎన్ని మాటలు పడ్డారో, ఎన్ని అవమానాలు భరించారో గుర్తెరగాలి. కేవలం రాష్ట్రం కోసం ఈ ముగ్గురూ ఎక్కడ తగ్గాలో, ఎక్కడ నెగ్గాలో చేసి చూపించిన విధానాన్ని, సాధించిన ఘన విజయాన్ని ఇక ముందు కూడా నిర్విఘ్నంగా కూటమి పార్టీలు కొనసాగించాలి. కూటమి ప్రభుత్వం అభివృద్ధిని, సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తూ ఈ తొమ్మిది నెలల్లో అమలు చేసిన, అమలు చేయబోయే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కూటమి నాయకులు, కార్యకర్తల భుజస్కందాలపై ఉంది. ప్రజల భావోద్వేగాలను బట్టి కాకుండా, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలి.బీదరికాన్ని నిర్లక్ష్యం చేసినా, సంపద సృష్టించకపోయినా, ఆర్థిక వ్యవస్థ, సమాజం అతలాకుతలమవుతాయి. అందుకే కూటమి ప్రభుత్వం ఏ నిర్ణయమైనా ఆచితూచి తీసుకుంటున్నది. కూటమి ప్రభుత్వ ఉద్దేశ్యం 'మంచి జరగడానికి మార్గం సుగమం చేయడం, చెడుకు అడ్డుకట్ట వేయడం' అనే విషయాన్ని ప్రచారం చేయాలి. కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి, పార్టీలకు బలం కావాలే గానీ, భారం కాకూడదు. అధినేతలకు తలనొప్పిగా మారకూడదు. ఈ దిశగా ఆలోచించిననాడు కూటమి నాయకత్వంలో రాష్ట్రం, దేశంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంటుంది. కావాల్సిందల్లా ఓపిక, సహనం, ఐకమత్యం... అంతే!

# రాహుల్ విచిత్ర వైరుధ్యాలు

అసలు రేవంత్ రెడ్డి వంటి వ్యక్తిని ముఖ్యమంత్రి చేయటం ఎందుకు? తిరిగి మీనాక్షి నటరాజన్ వంటి వ్యక్తిని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల పర్యవేక్షకురాలి పేరిట ఆయనపై నియంత్రణ కోసం నియమించటం ఎందుకు? ఈ చర్చ ఇటువంటి విచిత్ర వైరుధ్యాల ప్రస్తావనతో ఆగేది కాదు. రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరాజన్‌ల గురించి మాట్లాడుకోవటంతో ముగిసేది కాదు. ఈ పనులు చేసిన పార్టీ అధినాయకుడు ఇటువంటి వైరుధ్యాలు చూపే స్థితికి ఎందుకు లోనవుతున్నారన్నది దీనంతటి వెనుక గల మౌలికమైన ప్రశ్న. అది అర్థమైతే తప్ప మనకు రేవంత్, మీనాక్షిల నియామకాలు అర్థం కావు.ఆ మౌలిక ప్రశ్నలోకి వెళ్లేముందు పై ఇద్దరు వ్యక్తుల గురించి కొంత చెప్పుకుందాం. రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు 15 నెలల కాలంలో అందరికీ అర్థమైందే. మీనాక్షి నటరాజన్‌ను ఫిబ్రవరి రెండవ వారం చివరన పర్యవేక్షకురాలిగా నియమించినప్పటినుంచి ఈ నాలుగు వారాలలో తన మాటలను, చేతలను ప్రశంసిస్తూ పార్టీలో, మీడియాలో చాలానే చూస్తున్నాం. ముఖ్యమంత్రి విషయం అందరికీ తెలిసిందే కానీ, పర్యవేక్షకురాలి గురించి పరిశీలించవలసినవి కొన్నున్నాయి. అవేమిటో తర్వాత చూద్దాం.కాంగ్రెస్ ఒక సుదీర్ఘమైన చరిత్ర, సంప్రదాయాలు, ప్రతిష్ఠ గల పార్టీ. అందుకు భిన్నంగా రేవంత్‌కు దానితో పోల్చదగిన చరిత్ర, సంప్రదాయాలు, ప్రతిష్ఠ లేవు. ఉన్నదంతా నెగెటివ్ రికార్డు. ఇది రాహుల్ గాంధీకి తెలుసు. అయినప్పటికీ ఆయనను ఎందుకు ముఖ్యమంత్రి చేశారు? అటువంటి అగత్యం ఎందుకు ఏర్పడింది? తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయానికి కాంగ్రెస్ పార్టీ దేశమంతటా దయనీయ స్థితిలో ఉన్నది. ఆ స్థితి ఏర్పడిన పతన క్రమంలోకి ఇక్కడ వెళ్లనక్కరలేదు గానీ, అప్పటి ఆ దయనీయ స్థితిలో మాత్రం కొంత ఊపిరి అవసరమైంది. హిమాచల్, కర్ణాటక గాక తెలంగాణలోనూ ఊపిరి లభించటం ఒక విధంగా జీవన్మరణ సమస్యగా మారింది. అటువంటి సంకట స్థితిలో ఎంతోకొం త కాంగ్రెస్ తరహా చరిత్ర, సంప్రదాయాలు, ప్రతి ష్ఠ



గల వ్యక్తులు, పెద్ద మనుషులనుకునేవారు, సం యమనంతో వ్యవహరించే గౌరవనీయులు ఆ ల క్ష్యాన్ని సాధించలేరని నాయకత్వం భావించింది. లేదా, అట్లా సాధించలేని సంకటస్థితిని సృష్టించుకున్నది కాంగ్రెస్ నాయకత్వమే.అందుకు కారణం వారి దశాబ్దాల వైఫల్యాలు. ఇదే విషయాన్ని మరొక విధంగా చెప్పాలంటే, తమ దశాబ్దాల వైఫల్యంతో ప్రజాదరణ కోల్పోయి సంకటస్థితిని సృష్టించుకున్నారు. దేశమంతటా అదే స్థితి ఉన్నది. దాని నుంచి సవ్యమైన, సమర్థవంతమైన పనితీరుతో బయటపడగలిగినా, ఆ మాట గుర్తించలేరు. అటువంటి నమ్మకం ఉండదు. కనుక, అధికార లక్ష్యసాధన కోసం 'ఎటువంటి వారైనా సరే'నని భావిస్తారు. పని జరిగితే అదే పది వేలు. అటువంటి ఆలోచనల మధ్య రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి తరహా వీధి నాయకుడు ఒక ఆశాకిరణంగా తోచారు.పార్టీ ఢిల్లీ నాయకత్వం తన సంకటస్థితిలో హర్యానా, కర్ణాటకలలో తెలిసి తెలిసి అబద్ధపు హామీలిచ్చి అధికారాన్ని సంపాదించిన పద్ధతిలోనే తెలంగాణలోనూ తెలిసి తెలిసి అబద్ధపు హామీలిచ్చి అయినా గెలవాలనుకోవటం ఒకవైపు ఉండగా, రెండవవైపు అందుకు తగినవాడైన రేవంత్‌రెడ్డి రాహుల్‌గాంధీకి తరుణోపాయంగా కన్పించారు. తన దురుసుతనం, దురుసు మాటలు, వెనుకా ముందు ఆలోచన లేకుండా నోటికివచ్చినట్టు మాట్లాడటం, రెచ్చగొట్టడం రాహుల్‌గాంధీకి సరైన అర్హతలుగా తోచాయి. నెహ్రూ వంశపు ఐదవ వారసుని పతనం ఆ స్థాయికి చేరింది. లేదా, రేవంత్ మూసలోకి వచ్చే తెలంగాణ బీజేపీ నాయకుడు బండి సంజయ్ 'విజయ గాథలు' ఆయనకు స్ఫూర్తిగా నిలిచి ఆ నమూనాను అనుసరించదలిచారో తెలియదు.మొత్తానికి పరిస్థితులు కలిసివచ్చి రేవంత్ రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ అధికారానికి రావటంతో రాహుల్‌గాంధీ లక్ష్యం నెరవేరింది. అంతటితో తను, సోనియాగాంధీ, ప్రియాంకా గాంధీ తెలంగాణ ప్రజలను మరిచిపోయారు. వారి వ్యక్తిగత హామీలు బీరాలుగా మిగిలాయి. అంతా రేవంత్‌కు వదిలివేసి తన ద్వారా లభించే వాటితో సంతృప్తి చెందటం మొదలుపెట్టారు. అది నడిచినంతకాలం నడిచింది. రేవంత్ బ్రాండ్ పాలనకు, వ్యక్తిగత వ్యవహారణకు, తమ అవసరాలకు ఇక తిరుగులేదనుకున్నారు. కానీ, అందుకు వాస్తవ పరిస్థితులకు మధ్య పొంతన కుదరటం లేదని అర్థమయేందుకు ఎక్కువకాలం పట్టలేదు. ఎదురుగాలుల సమాచారాలు అందుతుండటంతో ఆ ర్థోక్తి వంటి మందలింపులేవో చేసి జాగ్రత్తలు తీసుకోబూనారు గాని ఫలితం కనిపించినట్లు లేదు.మీనాక్షి నటరాజన్ నియామకం ఆ విధంగా జరిగింది. తన శైలి, మాటలు, ప్రకటనలు కొన్ని రోజుల వరకు మంచి ప్రచారాన్నే తెచ్చాయి. విమానంలో గాక రైలు ప్రయాణం, తన సంచీ తాను మోసుకోవటం, సాధారణ వస్త్రధారణ, స్టార్ హోటల్‌లో గాక ప్రభుత్వ గెస్ట్ హౌజ్‌లో బసచేసి అందుకు అద్దె రూ.50 తనే చెల్లించటం వగైరాలు. అంతేకాదు, ప్రజా ఉద్యమాలు జాతీయ వేదిక సభలకు వెళ్లి అక్కడి నేలపై కూర్చొని చరఖా వడికారు. మూసీ కూల్చివేతల బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మేధా పాట్కర్‌ను పోలీసులు అడ్డుకోవటాన్ని ఆక్షేపించారు. తను ఆమె వంటి వారి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేసి రాజకీయాలలోకి వచ్చానన్నారు. దేశంలో కార్పొరేట్ల రాజ్యం నడుస్తున్నదని, దేశం గాంధీజీ కోరుకున్నట్టు ఉం డాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు. పార్టీ లో క్రమశిక్షణ గురించీ చాలా మాట్లాడారు.ఇదంతా బాగుందనేందుకు ఎంతమాత్రం సం దేహించనక్కరలేదు. కాని ఎవరి మాటలు ఎంతగొప్పగా కనిపించినా ఆచరణలో జరిగేది ఏమిటన్నది ముఖ్యమని ఎవరైనా అంగీకరిస్తారు. కేవలం మాటలను విశ్వసించే దశ రాజకీయవాదులకు సంబంధించి భారతదేశంలో ఎన్నడో గతించిపోయింది. కనుక ఇప్పుడామెకు కొన్ని ప్రశ్నలు వేద్దా ము. మూసీ బాధితుల విషయమై మాటలు చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచి వారిమెప్పును పొందిన ఆమె, ఆ బాధితులను స్వయంగా పరామర్శించేందుకు, ధైర్యం చెప్పేందుకు వెళ్లారా? పోనీ ఆంతరంగికంగా ముఖ్యమంత్రికి ఏవైనా సూచనలు చేశారా? వారి వద్దకు వెళ్లే అవకాశం మేధా పాట్కర్‌కు కల్పించారా? స్వయంగా పాట్కర్, ఆ తర్వా త రైతు సంక్షేమ కమిషన్ అధ్యక్షుడు కోదండరెడ్డిని కలిసి చర్చించినప్పుడు తను కూడా ఆమె వెంట వెళ్లారా? అసలు ప్రభుత్వం తలపెట్టి వి ధ్వంసకరంగా అమలు చేయజూసిన మూసీ పథకంపై తన వైఖరేమిటి? ఇవేమీ లేకుండా రెండు మాటలు చెప్పి పబ్లిసిటీతో సంతృప్తి చెంది ఊరుకోవటాన్ని బట్టి, ఆచరణలో తన చిత్తశుద్ధి ఏమిటని మనం భావించాలి? గాంధీజీ మాటలకన్నా ఆచరణకు ఇచ్చే ప్రాధాన్యం ఏమిటో ఒక గాంధేయవాదిగా ఆమెకు తెలిసే ఉండాలి. ఇప్పటికైనా తన నుంచి దిద్దుబాటును ఆశించవచ్చునా?దేశంలో కార్పొరేట్ వ్యవ్యస్థ రాజ్యమేలటం, గాంధీ కోరుకున్న విధంగా దేశం లేకపోవటం, ఉత్పత్తిదారుల దేశంగా కాక పెట్టుబడిదారుల దేశంగా మారిందనటం నిజమే. ఈ పద్ధతి మారటానికి తాను కాంగ్రెస్ వైపు నుంచి కృషి చేయగలనని ప్రకటించారు. ఇందులో మనకు అర్థం కానివి కొన్నున్నాయి. కాంగ్రెస్ విధానాలు కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకమా? ఆ పార్టీ ప్రభుత్వం మొదటినుంచి అనుసరించిన విధానాలను, తర్వాత తామే ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను గమనించినప్పుడు కలిగే అభిప్రాయం ఏమిటి? వాటి మంచి చెడులలోకి వెళ్లటం లేదిక్కడ కాని, అవి చెడ్డవనే అభిప్రాయాన్ని మీనాక్షి నటరాజన్ స్వయంగా కల్పించబూనారు. దాని అర్థం గాంధీజీ ఫిలాసఫీని రివర్స్ చేస్తున్నారని. తన ఉద్దేశం ప్రస్తుత కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించటం. కానీ స్వయంగా తమ పార్టీ ప్రభుత్వాలే ఇందుకు శ్రీకారం చుట్టాయన్నది ఆమె దాచి పెట్టారు. ఆర్థిక విధానాలకు సంబంధించి రెండు పార్టీల మధ్య ఎటువంటి వ్యత్యాసం లేదన్నది అందరూ గుర్తించిందే. అటువంటప్పుడు, ఈ పరిస్థితుల మార్పు కోసం కాంగ్రెస్ పక్షాన ఎట్లా కృషిచేస్తారన్నది ఆమె వివరించగలరా?పార్టీ పర్యవేక్షకురాలికి ఎదురవుతున్న మరొక ముఖ్యమైన అంశం పార్టీ క్రమశిక్షణ. ఆ నిబంధనలను ఎవరు ఉల్లంఘించినా, వారు ఎవరైనా సరే చర్యలు తప్పవని ఆమె తీవ్రంగా ఒకటికి రెండుమార్లు హెచ్చరించారు. ఆ తర్వాతనే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అయితే, చర్యలు కింది కులాల వారిపై ఉండి, పై కులాల వారిపై ఎందుకు ఉండటం లేదని మల్లన్న సూటిగా ప్రశ్నించారు. పార్టీలో చాలా సీనియర్ బీసీ నాయకుడైన మధుయాష్కీ గౌడ్ ఈ నెల 5న అవే ప్రశ్నలు వేశారు. కులగణన తీరునూ విమర్శించారు. రెడ్ల రాజ్యం నడుస్తుందన్నారు. పార్టీ వివక్షా ధోరణికి సంబంధించిన కొన్ని ఉదాహరణలు కూడా పేర్కొన్నారు. ఈ ఇద్దరి ప్రశ్నలపై ఈ వ్యాసం రాసే 10వ తేదీ వరకు కూడా పార్టీ నుంచి ఎటువంటి వివరణ లేదు. తనవంతు హెచ్చరికలు తాను చేసిన మీనాక్షి నటరాజన్ నుంచి కూడా ఎటువంటి కదలిక కన్పించలేదు. అనగా, రైలు ప్రయాణాలు, తన సంచీ తాను మోయటాలు, రాట్నం వడకటాలకు మించి ఆమె ఇంకా ఏదో చేయవలసి ఉంటుందన్న మాట. ఇటువంటి పర్యవేక్షకురాలిని నియమించి రాహుల్ గాంధీ ఏమి చెప్పి, ఏమి చేయదలచుకున్నారు? పైగా ఆమెలోనే వైరుధ్యాలున్నప్పుడు? స్పష్టతలు గాని, విషయాలను నిజాయతీగా చెప్పటం గాని లేనప్పుడు అంతిమంగా ఇటువంటి పరిస్థితులన్నీ కాంగ్రెస్ వైఫల్యాలు, బలహీనతలతో పాటు, రాహుల్ గాంధీ అసమర్థతలు, ఏమి చేయాలో తోచని స్థితినుంచి, ఏదో విధంగా ఎన్నికలు గెలిస్తేనే చాలనుకునే ధోరణి నుంచి వచ్చిన విచిత్రమైన వైరుధ్యాలన్న మాట. ఇందుకు, తెలంగాణతో నిమిత్తం లేకుండా ఇతరత్రా కూడా పలు ఉదాహరణలున్నాయి. ఈ శిథిల పల్లకిని తెలంగాణలో ఆయన, మీనాక్షి నటరాజన్, రేవంత్ రెడ్డి కలిసి మోస్తున్నారు. ఆమె రాక వల్ల అద్భుతాలేమీ జరగబోవటం లేదు. క్షణకాలపు వినోదాత్మక భ్రమలు తప్ప.

## ఆగని ఆక్రందనలు



దశాబ్దం పాటు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన తెలంగాణ గురుకుల విద్యాలయాలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఏడాదిన్నరగా అవస్థలు, ఆక్రందనలు కనిపిస్తూ, వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా కులకచర్ల గిరిజన ఆశ్రమంలో అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతిచెందగా, తాడూరు గురుకుల పాఠశాలలో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇక మెట్ల చిట్టాపూర్ గురుకులంలో ఏడుగురు విద్యార్థులను ఎలుకలు కరవడం కలకలం రేపింది. ఇలా వరుస సంఘటనల నేపథ్యంలో ఈ ఏడాది ప్రభుత్వం నిర్వహించిన 5వ తరగతి ప్రవేశ పరీక్షలో 40 వేలకు పైగా దరఖాస్తులు తగ్గడం గమనార్హం. ఇదిలా ఉంటే సీఎం రేవంత్ సొంత జిల్లా నాగర్‌కర్నూల్‌లోని కొండనాగుల ఎస్సీ వసతి గృహంలో 'వంట వండలేదు.. ఆలయాల్లో అన్నం తిని కడుపు నింపుకోవాలని' సిబ్బంది హుకూం జారీచేసిన విషయం మనందరికీ తెలిసిందే.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద, బలహీనవర్గాలకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంగా నవీన విధానాలతో 1001 గురుకులాలను నెలకొల్పారు. వీటిలో ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ అయినవి 597 కాగా, డిగ్రీ గురుకులాలు 68 ఉన్నాయి.

ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై సగటున రూ.1.25 లక్షలు ఖర్చుచేసింది. ఇంటర్ నుంచే అగ్రికల్చర్, ట్యాక్సేషన్, కంప్యూటర్ గ్రాఫిక్స్, ఫిజియోథెరపీ వంటి కోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఎంసెట్, ఐఐటీ, నీట్ వంటి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ర్యాంకులు సాధించడం యావత్ సమాజం గమనించింది. కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, మాస్ మ్యూచువల్స్ వంటి బహుళజాతి సంస్థలు గురుకుల కళాశాల విద్యార్థులను ఏరికోరి ఎం చుకున్నాయి. క్రీడల్లోనూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎవరెస్టును అధిరోహి ంచడంతో పాటు పేద విద్యార్థులు చదువులు ఖండాంతరాలకు విస్తరించాయి.ఇదంతా గతం, ప్రస్తుతం 'మార్పు' పుణ్యమాని పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఏడాదిన్నరలోనే వసతి గృహాల్లో అను మానాస్పద మరణాలు, బలవన్మరణాలు, అనారోగ్యం, కలుషిత ఆహా రం తిని ఏకంగా మొత్తం 52 మంది విద్యార్థులు మృత్యుఒడికి చేరా రు. 980 మందికి పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ బారినపడి తీవ్ర అనారోగ్యం పాలయ్యారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. వసతి గృహాల్లో నాణ్యమైన పౌష్టికాహారం అందడం లేదు. మౌలిక సదుపాయాలు అధ్వాన్నస్థితిలో ఉన్నాయి. ఆహార మెనూ, విద్యార్థుల రికార్డుల నిర్వహణ సరిగా లేదంటూ ప్రభుత్వ సంస్థలైన ఏసీబీ, తూనికలు కొలతలు, ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారుల పరిశీలన బృందం ఇప్పటికే తేల్చిచెప్పింది. కొద్దిరోజుల కిందట మాగనూరు ఘటనపై స్పందిస్తూ 'పాలకుల్లో మానవత్వం కరువైంది' అంటూ హైకోర్టు ఆవేదన వ్యక్తం చేసి మొట్టికాయలు వేసింది. ఇంత జరుగుతున్నా 'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్న చందంగా పాలకులు వ్యవహరిస్తుండటం బాధాకరం.'ప్రజా పాలన' అంటూ బీరాలు పలుకుతున్న ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలు ప్రారంభించాలి. పెండింగ్‌లో ఉన్న కాస్మొటిక్ చార్జీలు చెల్లించాలి. శిక్షణ పొందిన పర్మినెంట్ వంట మనుషులను నియమించాలి. నాసిరకం సరుకుల సరఫరాకు అడ్డుకట్ట వేయాలి. రాజకీయ దురుద్దేశంతో గురుకులాల వ్యవస్థను నీరుగారుస్తామంటే ప్రజలు కాంగ్రెస్ పాలకులకు గుణపాఠం చెప్పక తప్పదు.రాహుల్ విచిత్ర వైరుధ్యాలు అసలు రేవంత్ రెడ్డి వంటి వ్యక్తిని ముఖ్యమంత్రి చేయటం ఎందుకు? తిరిగి మీనాక్షి నటరాజన్ వంటి వ్యక్తిని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల పర్యవేక్షకురాలి పేరిట ఆయనపై నియంత్రణ కోసం నియమించటం ఎందుకు? ఈ చర్చ ఇటువంటి విచిత్ర వైరుధ్యాల ప్రస్తావనతో ఆగేది కాదు. రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరాజన్‌ల గురించి మాట్లాడుకోవటంతో ముగిసేది కాదు.

# ప్రపంచ సాహిత్యం సరసన తెలుగుకు గొప్ప అవకాశం

ఇటీవల 'అమెరికన్ లిటరరీ ట్రాన్స్‌లేటర్స్ అసోసియేషన్' తెలుగు అనువాదంపై ప్రారంభించిన వర్క్‌షాప్ గురించి చెప్పండి. ఈ వర్క్‌షాప్‌లో మెంటర్‌గా ఎంపికైన మీరు చేయాల్సిన పని ఏమిటి?అమెరికాలో అనువాద సాహిత్యంపై దాదాపు యాభై యేళ్లుగా కృషి చేస్తున్న సంస్థ- అమెరికన్ లిటరరీ ట్రాన్స్‌టర్స్ అసోసియేషన్ ఈ సంస్థ వివిధ ప్రపంచ భాషల లోంచి ఇంగ్లీషులోకి వెళ్ళి తీరాల్సిన రచనల మీద దృష్టి పెడుతుంది. ఆయా భాషలకు సంబంధించి అమెరికాలో వున్న ప్రసిద్ధ రచయితలనీ, అనువాదకులనీ, అనువాదం పట్ల ఆసక్తి వున్న కొత్త తరం వాళ్ళనీ ఒక వేదిక పైకి తీసుకొచ్చి, వాళ్ళతో అనువాద శిబిరాలూ, ప్రచురణ కర్తలతో సమావేశాలూ, ఎడిటర్లూ, పత్రికల మధ్య సంభాషణలూ నిర్వహిస్తుంది. సంస్థ పనితీరు ప్రకారం ప్రతి ఏడాదిలో అనువాదకులు కనీసం ఒక పూర్తి రచనని ఇంగ్లీషులోకి అనువాదం చెయ్యాలి. ఆయా భాషల్లో ఇప్పటికే నిష్ణాతులైన ప్రసిద్ధులని మెంటర్స్ (పర్యవేక్షకులు)గా తీసుకుంటారు. వాళ్ళ పర్యవేక్షణలో అనువాదం పని సాగుతుంది. ఆల్టా సంస్థ నుంచి పర్యవేక్షకునిగా ఆహ్వానం అందటం నాకూ ఆశ్చర్యమే! ఆ సంస్థ నుంచి నాకు వచ్చిన ఈమెయిల్‌లో తెలుగు భాషకి సంబంధించి అమెరికాలో విశేషంగా వినిపిస్తున్న పేరు కాబట్టి పరిశీలనలోకి తీసుకున్నామని రాశారు. తరవాత నాకు అర్థమైందేమంటే- వాళ్ళు చాలా రకాలుగా సర్వేలు నిర్వహించి, అభిప్రాయాలూ సేకరించి ఈ పర్యవేక్షకులని నిర్ణయిస్తారని! వర్క్‌షాప్‌లో ఈసారి ఇద్దరు కొత్త అనువాదకులు ఎంపిక అయ్యారు. వారికి కావాల్సిన శిక్షణ ఇచ్చే బాధ్యతను ఈ సంస్థ నాకు అప్పజెప్పింది. ఈ ఇద్దరు కొత్త అనువాదకులు ఒక తెలుగు రచనని అనువాదం చేస్తారు. ప్రతి నెలా నేను వాళ్ళతో సమావేశమై, అనువాద సమస్యల్ని పరిష్కరించాలి. అలాగే, అనువాదం ఏడాదిలో పూర్తి చేయించే బాధ్యత నా మీద వుంటుంది.

**తెలుగు నుంచి ఎలాంటి రచనలు అనువాదం కాబోతున్నాయి?**

అరబిక్, హిందీ, ఫారసీ, బెంగాలీ, ఇండొనేషియా, చైనీస్, కొరియన్, జపనీస్ లాంటి అనేక భాషల నుంచి ఇప్పటికే ఈ సంస్థ ద్వారా ఎన్నో అను వాదాలు ఇంగ్లీషులోకి అందుబాటులోకి తెచ్చాయి. ఇన్నేళ్ల ఈ సంస్థ చరిత్రలో మొట్టమొదటిసారి తెలుగుని ఈ సంస్థ తమ జాబితాలోకి తీసుకుంది. కాబట్టి, ఈ సంస్థ కింద తెలుగు రచన అనువాదం ఇదే మొదటిసారి. కాని, మొదటి విడతలోనే కనీసం పది మంచి ప్రతిపాదనలు తెలుగు నుంచి అందాయి. అలా వచ్చిన అనువాద ప్రతిపాదనల్లో ముద్దుపళని పద్యాల నుంచి నగ్నముని విలోమ కథల దాకా వున్నాయి. అయితే ఆశ్చర్యంగా ఆధునిక తెలుగు కవిత్వం నుంచి దళిత కవిత్వం అనువాదాలు కూడా పరిశీలనకి వచ్చాయి, మిగిలిన ప్రతిపాదనల్లో మూడు పద్యకావ్యాలు, అయిదు కథల సంపుటాలూ, మరికొన్ని ఆత్మకథలూ వున్నాయి. ఒక ప్రసిద్ధ సినిమా కవి గురించిన ప్రతిపాదన కూడా వుండడం భిన్నంగా అనిపించింది. ప్రతిపాదనలు వచ్చిన తర్వాత ఒక కమిటీ మౌలిక పరిశీలన చేసి, తుది జాబితా నాకు పంపిస్తుంది. ఆ జాబితాలోంచి నేను ఆ ఏడాది అనువాదం కావలసిన తెలుగు రచనని ఎంపిక చేస్తాను. ఈ విధంగా ఒక పెద్ద సంస్థ ద్వారా మన భాష రచనలు ఇంగ్లీషులోకి వెళ్ళి, అంతర్జాతీయ స్థాయి పబ్లిషర్లూ, ఎడిటర్ల దృష్టికి వెళ్ళడం నా మటుకు నాకు అపూర్వమే అనిపించింది. ప్రతిపాదనలతో పాటు అయిదారు పేజీల ఇంగ్లీషు అనువాదం కూడా అనువాదకులు పంపించాలి కాబట్టి అవి చదివే అవకాశం కూడా నాకు దక్కింది. వీటి నాణ్యత నాకు ఆశ్చర్యం కలిగించింది. చక్కని అమెరికన్ ఇంగ్లీషులో ఈ అనువాదాలు వున్నాయి. నిజానికి ఇవన్నీ అనువాదాలు చేయదగినవే. నెమ్మదిగా వాటిలో ఒక్కొకటీ తీసుకుంటాం.

**ఈ వర్క్‌షాప్ నుంచి మనం ఎలాంటి ఫలితాలను ఆశించవచ్చు?**

ప్రతి ఏడాదికి తెలుగు రచన ఒకటి మొత్తంగా ఇంగ్లీషులోకి అనువాదం అవుతుంది. అనువాద ప్రతి తయారైన తరవాత అనువాదకులనీ, పర్యవేక్షకులనీ అమెరికాలో ప్రతి ఏడాదీ ఒక్కో నగరంలో జరిగే లిటరరీ ఫెస్టివల్‌కి పిలిపిస్తారు. ఈ ఫెస్టివల్‌లో కేవ లం రచయితలే కా కుండా అమెరికాలోని అంతర్జాతీయ స్థాయి ప్రచురణ కర్తలూ, వాటి ఎడిటర్లూ వస్తారు. అనువాదాల రీడింగ్ జరిగే సమయంలో వాళ్లందరినీ ఆహ్వానిస్తారు. రీడింగ్ తరవాత ఆ అనువాదం నచ్చితే ఎడిటర్లు, పబ్లిషర్లు, అనువాదకులతో పాటు నన్నూ చర్చలకి పిలుస్తారు. అనువాద రచన ప్రచురణ వైపు ఈ చర్చలు సాగుతాయి. అంటే, ఇలా ప్రతి ఏడాదీ ఒక తెలుగు రచన అమెరికాలోని ప్రసిద్ధ ప్రచురణ సంస్థ ప్రచురిస్తుందన్న మాట. ఇది చిన్న విషయమేమీ కాదు. ఈ విధమైన కృషి కొనసాగితే కొత్త అనువాదకుల తరం తయారవుతుంది.

# రాక్షసీయం

చీమ, ఏనుగుల్ని సమఉజ్జీ చేస్తూ సాంఘిక మాధ్యమాల్లో ఎన్నో సరదా కథలు ప్రచారంలో ఉన్నాయి. అవి నవ్వుకుందుకు బాగానే ఉంటాయి కానీ, వాస్తవంలో చీమ ఏనుగు కాలికింద నలిగిపోవడం సహజం. చీమ, ఏనుగుల్ని సమఉజ్జీ చేస్తూ సాంఘిక మాధ్యమాల్లో ఎన్నో సరదా కథలు ప్రచారంలో ఉన్నాయి. అవి నవ్వుకుందుకు బాగానే ఉంటాయి కానీ, వాస్తవంలో చీమ ఏనుగు కాలికింద నలిగిపోవడం సహజం. నేను చీమ. గోపతి ఏనుగు. మేమిద్దరం ఎన్నికల్లో ప్రత్యర్థులమైనప్పుడు, ఈ వాస్తవం నాకు తెలుసు. కానీ తప్పలేదు. ఏదో అద్భుతం జరిగి, విజయం నన్ను వరిస్తుందన్న ఆశ కూడా నాకు లేదు. ఎందుకంటే– జనం లక్షల్లో, కోట్లలో ఉండొచ్చు. వారి జాతకాల్ని రాసేది మాత్రం నాయకులు. ఈ విషయం కృత, త్రేతా, ద్వాపర యుగాలకు చెందిన మన పురాణ కథల్లో చాలా స్పష్టంగా చెప్పారు.ఆ నాయకుల్లో దేవతలుంటారు. రాక్షసులుంటారు. దేవతలకి మహిమలుంటే, రాక్షసులకి వరాలుంటాయి. ఆ వరాలు కూడా వారికి జనం పూజించే దేవుళ్ల నుంచే లభిస్తాయి.నాయకులు దేవతలైతే జనం అదృష్టం. రాక్షసులైతే జనం దురదృష్టం.ఆ యుగాల్లో రాక్షసులు వరాల బలంతో నాయకత్వాన్ని సాధించి జనాన్ని అష్టకష్టాలు పెట్టేవారు. అలా జనం కొన్నాళ్లు కష్టపడ్డాక దేవతలు అవతారమూర్తులుగా ఉద్భవించి రాక్షసుల్ని మట్టుబెట్టేవారు. ఏంచేసినా అవతారమూర్తులూ, నాయకులే చెయ్యాలి. జనం పని సుఖించడమో, భరించడమో– అంతే!కలియుగంలో పరిస్థితి వేరు. ఇక్కడ స్వభావాన్ని బట్టి మనుషుల్లోనే దేవతలు, రాక్షసులు ఉంటారు. రాక్షసత్వమున్న మనిషికి, పదవి లేకపోయినా కూడా జనం భయపడతారు. ఇంకా చెప్పాలంటే పదవి ఉండి దేవతలుగా చెలామణీ అవుతున్నవారు కూడా రాక్షసులకి భయపడతారు.వీరపల్లెలో గోపతి – మనిషిగా చెలామణీ అవుతున్న రాక్షసుడని ఆ ఊరి జనం అనుకుంటారు.గోపతిది వీరపల్లె కాదు. అతడా ఊరి పెద్ద కామందు వేషయ్యకి ఇల్లరికపుటల్లుడిగా వచ్చాడు.వేషయ్య పెద్దమనిషి. మర్యాదస్థుడు. పరోపకారి. ఏ పదవీ లేకపోయినా ఊరంతా ఆయన్ని గౌరవిస్తారు. ఊరి ప్రెసిడెంటు కూడా ఏదైనా కార్యం తలపెట్టినప్పుడు ముందాయన చెవిని ఓ మాట వేస్తాడు.గోపతి పూర్తిగా ఆయనకు భిన్నం. అతడికి నోటిదురుసు, చేతిదురుసు ఎక్కువే. దురలవాట్లున్నాయి. స్త్రీలోలత కూడా ఉంది. పువ్వు పుట్టగానే పరిమళించినట్లు– ఊళ్లోకి రాగానే అతడి లక్షణాలు బయటపడ్డాయి. వేషయ్యమీదున్న గౌరవంవల్ల ఊళ్లోవాళ్లా విషయాన్ని ఆయనకు చేరవెయ్యడానికి కాస్త సమయం తీసుకున్నారు. నానాటికీ అతగాడు రెచ్చిపోతుంటే, చివరికి తప్పనిసరై ఆయనకి చెప్పాల్సి వచ్చింది.వేషయ్య మాత్రం ఏంచేస్తాడు? కొడుకైతే మందలించేవాడు. అల్లుడైపోయె. అందుకని ముందు కూతురు రాధకి చెప్పాడు.కానీ, బయటెలాగున్నా ఇంట్లో భార్యని ప్రేమానురాగాలతో ముంచెత్తేస్తాడు గోపతి. ప్రేయసిని తనకి అనుకూలంగా ప్రభావితం చెయ్యడంలో శ్రీకృష్ణుణ్ని మించిన దిట్ట. రాధ గోపతిని దైవంలా భావించి ఆరాధిస్తుంది. “ఆయనలో కృష్ణుడి అంశ ఉంది నాన్నా! సరదాగా మాట్లాడతాడు. చిలిపిగా ప్రవర్తిస్తాడు. ఏంచేసినా ఆయన తత్వం మాత్రం ప్రేమమయం” అని భర్తని సమర్థించిందామె.వేషయ్యకి కృష్ణుడంటే భక్తి ఉంది. జనంకోసం కాళీయుణ్ని మర్దించి, గోవర్ధనగిరి ఎత్తిన వాడు గోపికలతో సరసాలాడినా తప్పు లేదనుకునే తత్వం ఆయనది. కేవలం గోపికలతో సరసాలాడ్డమే కృష్ణాంశ అనుకోలేదాయన. కానీ కూతురు ఆయన బలహీనత. ఆమె మనసు నొప్పించే పని ఏదీ చెయ్యలేడు.వేషయ్య మంచివాడు. అంటే ప్లస్. గోపతి చెడ్డవాడు. అంటే మైనస్. వాళ్ల కాంబినేషన్ మైనస్ ఇంటూ ప్లస్ కాబట్టి మైనస్సే కదా! అలా ఊరివాళ్లకి వేషయ్య కుటుంబం మైనస్ అయింది. ఆ మైనస్ స్థాయి గోపతిని అక్కడ తిరుగులేని రాక్షసుణ్ని చేసింది.మనకి పోలీసులున్నారు. సామాన్యులకి వాళ్లు ఎఫ్ఐఆర్లు రాయరు.కోర్టులున్నాయి. అవి ముద్దాయిల్ని నిర్దోషులుగా నిర్ధారించేలోగా వాళ్లు ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతారు.దోషులున్నారు. వాళ్లు హత్యలు, మానభంగాలు వగైరా ఎన్ని దారుణాలు చేసినా– ఇలా అరెస్టయి అలా బెయిలుమీద బయటికొచ్చి తమపై ఆరోపణ చేసినవారి చుట్టూ ‘నరవాసన’ అంటూ తిరుగుతారు.నాయకులున్నారు. తమ నాయకత్వాన్ని నిలుపుకుందుకు వాళ్లు రాక్షసుల మద్దతు తీసుకుంటారు.ప్రచార మాధ్యమముంది. ఓ నేరం బయటపడగానే డ్రాయింగ్ రూమ్స్ అదిరేలా ఓ రోజంతా చర్చలు లేవదీసి, మర్నాడు మరో అంశానికి మారిపోతుంది. ఇది కలియుగధర్మం. ఆ ధర్మం ప్రకారం వీరపల్లె జనం గోపతికి భయపడుతున్నారు. వీరపల్లె ప్రెసిడెంటు కూడా అతడికి భయపడుతున్నాడు.గోపతి గురించి వీరపల్లె జనానికే పట్టనప్పుడు, ఆ ఊరికి చెందని నాకేం పట్టింది? కానీ నా భార్య శ్యామలవల్ల పట్టించుకోవాల్సి వచ్చింది. అసలేం జరిగిందంటే.మా మూడో పెళ్లిరోజుకి ఎరక్కపోయి అడిగాను శ్యామలని, “నీకేంకావాలో ఈసారి నువ్వే అడుగు” అని.నేను వ్యాపారిని. ఏడాదికి నా నికరాదాయం ఏడెనిమిది కోట్లకి తక్కువుండదు.తనకోసం మా మొదటి పెళ్లిరోజుకి లక్ష రూపాయల నెక్లెస్ కొన్నాను. రెండో పెళ్లిరోజుకి లక్షా ఏభైవేల డిజిటల్ టీవీ కొన్నాను. ఈ మూడో పెళ్లిరోజుకి మూడు లక్షలు ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాను. కానీ తను, “మా ఊరెళ్లి ఓ వారం రోజులుండి రావాలనుంది” అంది.శ్యామలకి పల్లెటూళ్లంటే ఇష్టం. తన బాల్యం గడిచిన స్వగ్రామం వీరపల్లె అంటే మరీ ఇష్టం. అక్కడే ఆమె అయిదో తరగతి దాకా చదువుకుంది. ఇంకా చదువుకునేది ఆ ఊరికి గోపతి రాకపోతే.తొమ్మిదేళ్ల వయసులో ఒకసారి ఆమె ఎవరింటికో వెళ్లి పూలు కోసుకుని వస్తోంది. పక్కన ఎవరూ లేరు. వీధిలోనూ ఎవరూ లేరు. ఉన్నట్లుండి గోపతి ఎదురయ్యాడు. “పిల్లా! చాలా బాగున్నావు. కొంచెం పెద్దయ్యేక మొదటిసారి నాతోనే” అన్నాడు నర్మగర్భంగా నవ్వుతూ ఆమెను పలకరించి.నిజం చెప్పొద్దూ, ఆమెకప్పుడా మాట అర్థం తెలియలేదు. కానీ గోపతి అంటే భయం మాత్రముంది. వడివడిగా నడుచుకుంటూ ఇల్లు చేరేదాకా ఆమెని గోపతి నవ్వు వికటాట్టహాసంలా వెన్నాడింది. ఇంటికెళ్లి గోపతి అన్న మాటలు యథాతథంగా చెప్పింది. ఇంట్లోవాళ్లకి అతడి మాటలు అర్థమయ్యాయి.కులం పేరో, మతం పేరో, ప్రాంతం పేరో, భాష పేరో చెప్పి– నాయకులు రెచ్చగొట్టినప్పుడు ఒక్కసారిగా మరిగే జనం రక్తం– వ్యక్తిగతమైన అవమానాల సమయంలో మాత్రం ఫ్రీజర్లో పాలలా గడ్డ కట్టి ఉంటుంది.“పిల్ల పెద్దదౌతోంది. చదువుకి పట్నంలో తమ్ముడింట్లో పెడదాం” అన్నది ఆ ఇంటి యజమాని స్పందన. ఫలితంగా శ్యామల పట్నంలో బీకాం చదివి, నా ఇల్లాలయింది. శ్యామల చెప్పుకోదగ్గ అందగత్తె. అరమరికలు లేని మంచి మనిషి. తన సంతోషంకంటే ఎదుటివాళ్ల సంతోషం గురించి ఎక్కువ ఆలోచిస్తుంది.ఆమె నాకు నచ్చడంలో విశేషం లేదు. అమ్మతో సహా మా ఇంట్లో అందరికీ కూడా చాలా నచ్చింది. అయితే ఆమెకు సంబంధించి మా అమ్మకి నచ్చని ఓ రహస్యముంది. చెబితే ఇంట్లో గొడవౌతుందని నేను దాచిపెట్టాను. అదేమిటంటే మొదటి పురుడు వీరపల్లెలో పోసుకోవాలని. అందుకోసం పిల్లల్ని కూడా వాయిదా వేస్తోంది. అందుకు నా సహకారముంది కానీ, ఇలా ఎన్నాళ్లో సాగేలా లేదు.మనవడినో, మనవరాలినో ఎత్తుకోవాలని అమ్మకి మనసు. కొన్నాళ్లుగా తను మమ్మల్ని పిల్లకోసం ఎంతలా సతాయిస్తోందంటే, ఇద్దర్నీ వైద్యపరీక్షలు చేయించుకోమనేదాకా వచ్చింది వ్యవహారం.శ్యామల కోరిక చిన్నదే కావచ్చు. కానీ చాలా బలమైంది. నా ప్రేమబలంతో ఆ బలాన్ని జయించి, ఆమె వీరపల్లెని మరచిపోయేలా చెయ్యాలని నా ఆశయం. ఆమెకు ఖరీదైన కానుకలివ్వడానికి ప్రేమానురాగాలతో పాటు ఆ ఆశయమూ ఒక కారణం.మొదటి రెండుసార్లూ మా పెళ్లిరోజుకి తనడక్కుండానే, మనోగతం తెలుసుకుని ఆ కానుకలు కొన్నాను. తను చాలా సంతోషించింది. ఈసారి పొరపాటున తనని అడిగేశాను. తను మనసులోని కోరిక బయటపెట్టింది.వినడానికి ఆ కోరిక చాలా సామాన్యమైందిగానే తోస్తుంది – గోపతి గురించి తెలియనివారికి!వీరపల్లెలో గోపతి ఉండగా శ్యామలని అక్కడికి పంపొద్దని – మామగారు... అంటే శ్యామల తండ్రే స్వయానా నాకు చెప్పారు. ఆయన చెప్పడానికి ముందే గోపతి లీలలు కొన్ని విన్నాను. ఆయన మరికొన్ని చెప్పారు.కోట్లు సంపాదిస్తున్న వ్యాపారినై ఉండి, నా భార్య చిన్న కోరికని తీర్చలేకపోవడం చిన్నతనమే! ఆ కోరిక ఆమె మనసులో ఉందని తెలిసే, చాలా కాలం ఆమెకి అడిగే అవకాశం ఇవ్వలేదు. ఒకసారి ఆమె అడిగాక నేనా కోరిక తీర్చక తప్పదు.శ్యామల తొలికాన్పు వీరపల్లెలో జరగాలనుకోవడం ఇంత పెద్ద సమస్య కావడాన్ని తలచుకుంటే, మనముండేది జనం మధ్యనా, అడవిలోనా అన్న అనుమానం నన్ను బాధించింది. ఎటొచ్చీ అడవిలో అయితే ఏ మూలనుంచి ఏ క్రూరమృగం దాడి చేస్తుందో తెలియదు. ఇక్కడ అలాంటి భయం లేదు. గోపతిలాంటి క్రూరమృగాలు ఎక్కడుంటాయో తెలుసు. వాటిని తప్పించుకుని తిరిగితే, నాబోటివాళ్లు సుఖంగా బతికెయ్యవచ్చు. అసలు సుఖంగా బతకడం కోసమే నేను గోపతిలాంటి వాళ్లని ఎదుర్కోవడాన్ని సాహసంగా భావించి, తప్పించుకుందుకు ప్రయత్నిస్తాను. నిజానికిప్పుడు నా జీవితం వైభవంగానే ఉంది. ఆ వైభవానికి ఏ ఆటంకమూ కలగని విధంగా శ్యామల కోరిక తీర్చడం నాకిప్పుడు సవాలు. “ఏంచెయ్యాలి?” అని ఆలోచిస్తుంటే చటుక్కున గుర్తొచ్చాడు సుధాకర్.సుధాకర్ హైస్కూల్ నుంచీ నా క్లాస్‌మేట్. వాడికి చదువు మీద ఆసక్తి తక్కువ. అందుకని ఆటపాటలమీద దృష్టి పెట్టాడు. కానీ వాటిలో రాణించలేదు. చదువులో వాడికి నేను బాగా సాయపడేవాణ్ని. నా మూలంగానే వాడు టెన్తు ప్యాసై నాతోపాటు కాలేజీలో చేరాడు. అక్కడ రాజకీయాల్లోకి దిగి, తొందరగానే విద్యార్థి నాయకుడయ్యాడు. నన్ను కూడా తనతో కలవమనేవాడు. “నాకు రాజకీయాలు పడవు. డిగ్రీ అవగానే వ్యాపారంలోకి దిగిపోతాను” అని స్పష్టం చేశాను. వ్యాపారంలో రాణించడానికి కూడా రాజకీయాలు అవసరమని వాడు నచ్చజెప్పాడు. కానీ నేను వినలేదు. డిగ్రీ అవగానే మా దార్లు వేరయ్యాయి.“రాజకీయాల్లో గెలుపే తప్ప ఓటమి ఉండదు. అక్కడ అవసరాన్ని బట్టి పార్టీలు మారొచ్చు. ఆశయాలు మార్చుకోవచ్చు. విలువల్ని నమ్మక్కర్లేదు. మనం చేసేదే మంచి. మనకి మంచి కానిది చెడు. అన్నీ అవలక్షణాలున్నా మహానుభావుడిగా వెలిగిపోవచ్చు. రాజకీయాలు వంటబట్టించుకున్నవాడికి తనకి తానే తోడు. తనకి తనే ఆసరా. వ్యాపారంలో అలా కాదు. ఆచితూచి అడుగెయ్యాలి. ప్రతి అడుగుకీ ఎందరో సహకరించాలి. ఎందరినో తృప్తిపరచాలి. ఒకసారి దెబ్బ తింటే తట్టుకోవడం కష్టం. అలాంటప్పుడు ఎప్పుడైనా నా సాయం అవసరమనిపిస్తే నిస్సంకోచంగా నన్నడుగు. నీకు సాయపడ్డం నా కర్తవ్యంగా భావిస్తాను. అవసరానికి నా సాయం అడుగలేదూ, నువ్వు మన స్నేహాన్ని కించపర్చినట్లు భావించి నొచ్చుకుంటాను” అన్నాడు సుధాకర్ అప్పట్లో.వరుస పరాజయాలు చవిచూస్తున్న ఓ జాతీయ పార్టీలోని వ్యక్తుల ప్రాభవం దశాబ్దాల తరబడి ఏమాత్రం తగ్గకపోవడం గమనిస్తున్న నాకు వాడి మాటలు నిజమే ననిపించాయి. అందుకని వాడి ఆఫర్‌కి సంతోషించాను. కానీ, తన అవసరం నాకుంటుంది కానీ, నా అవసరం వాడికుండదనడంలోని వాడి అహం, నా అహానికి నచ్చలేదు. ఎప్పటికైనా వాడు నా దగ్గరికి రావాలికానీ, నేను వాడి దగ్గరికి వెళ్లకూడదని అప్పుడే అనుకున్నాను. కానీ ఇప్పుడు వెళ్లాల్సొచ్చింది.అలాగని సుధాకర్ వల్ల నా పని అవుతుందని నమ్మకం లేదు. అయితే సరే శ్యామల కోరిక తీర్చగల్గుతాను. లేదూ– తనకోసం నేను సిన్సియర్‌గా ప్రయత్నించానని శ్యామల అనుకోవడం ఒకటి. నా వల్లకాని పని సుధాకర్ వల్ల కూడా కాదని తేలిపోవడంతో నా అహానికి కొంచెం తృప్తి కలుగుతుంది.అలా నేను సుధాకర్ని కలుసుకుని నా సమస్య గురించి క్లుప్తంగా చెప్పాను. వాడు వెంటనే, “ఈ గోపతి ఎవరూ, ఇంతవరకూ నా దృష్టికి రాలేదే!” అన్నాడు.నా సమస్య కంటే కూడా గోపతే వాణ్ని ఎక్కువగా ఆకర్షించాడా అనిపించింది. “వీరపల్లె వాసులతణ్ని రాక్షసుడంటారు. భారతంలో ఏకచక్రపురవాసులు బకాసురుణ్ని భరించినట్లే వీరపల్లె పౌరులూ అతణ్ని భరిస్తున్నారు. అతడి ఆగడాల సమాచారం ఊరు దాటి వెళ్లదు కాబట్టి, నీలాంటివారికి అతడి గురించి తెలియదు” అన్నాను.“ఇది చాలా చిన్న పని. నీ శ్రీమతిని వీరపల్లె వెళ్లి ఇష్టమైనన్ని రోజులు ఉండమను. తనకి జడ్‌ప్లస్ సెక్యూరిటీ ఏర్పాటు చేయిస్తాను” అన్నాడు సుధాకర్.నవ్వాను, “నేనింత చెప్పినా నీకు గోపతి పవర్ అర్థం కాలేదనుకుంటాను. వీరపల్లెలో అతడి ఆగడాల్ని ఏ సెక్యూరిటీ ఆపలేదు” అన్నాను.సుధాకర్ తనూ నవ్వాడు, “పరిస్థితి నాకప్పుడే అర్థమైంది. కొన్నాళ్లపాటు గోపతిని ఊర్నించి బయటికి తేవడమొక్కటే మార్గమని అనుకున్నాను కానీ – ఆ మాట నేనంటే నువ్వు అపార్థం చేసుకునే అవకాశముంది. అది నీచేతే అనిపించాలని సెక్యూరిటీ గురించి మాట్లాడాను” అన్నాడు.నిజమో, అబద్ధమో – ఫక్తు రాజకీయవాదిలా మాట మార్చాడు. ఆ మాట పైకి అనకుండా, “గోపతిని ఊళ్లోంచి బయటికి తీసుకొస్తానంటే నేనెందుకు అపార్థం చేసుకుంటాను?” అన్నాను.“ఎందుకంటే, నాలుగు నెలల్లో వీరపల్లె నియోజకవర్గంలో ఎన్నికలున్నాయి. టికెట్ ఎవరికివ్వాలా అని మా పార్టీ వాళ్లు మల్లగుల్లాలు పడుతున్నారు. గోపతి గురించి వినగానే, ఆ ఊరివాడే కాబట్టి అతడికే మా పార్టీ టికెట్ ఇవ్వడం బాగుంటుందనిపించింది” అన్నాడు.“ఏమిటీ, అలాంటివాడికి మీ పార్టీ టికెట్టా? దేశంలో ఇప్పుడిప్పుడే ప్రభంజనంలా దూసుకుపోతున్న పార్టీ మీది” అన్నాను ఆశ్చర్యంగా.“ఈ రోజుల్లో ఏ పార్టీకైనా గోపతిలాంటివాడే పెద్ద అసెట్. ఆ విషయం నేను చెబితే తప్ప తెలియని అమాయకుడివనుకోను” అన్నాడు సుధాకర్.బాగానే ఉందని ముందనుకున్నా, అంతలోనే వెలిగింది నాకు. “ఇప్పటికే ఊళ్లో ఇష్టమొచ్చినట్లు చెలరేగిపోతున్న గోపతిని, అధికారమొస్తే ఇంక పట్టుకోగలమా?” అన్నాను కలవరంగా. “అందుకే ఇందాక అపార్థం గురించి ప్రస్తావించాను. గోపతికి మా పార్టీ టికెట్ వస్తుందని నాకు నమ్మకమే. కానీ అతడికి ప్రత్యర్థిగా నువ్వు నిలబడాలి” అన్నాడు సుధాకర్.తెల్లబోయాను. “అవకాశమొచ్చింది కదా అని, నన్నూ రాజకీయాల ఊబిలోకి దింపుదామనా? ఇంతవరకూ నాకూ, ఆ గోపతికీ ముఖపరిచయమైనా లేదు. అయినా అతడికి భయపడుతున్నాను. ఇప్పుడు నువ్వు మా ఇద్దర్నీ ముఖాముఖీగా నిలబెట్టాలనుకోవడం రాజకీయమౌతుంది కానీ, స్నేహధర్మం కాదు” అన్నాను.సుధాకర్ కూల్‌గా నవ్వి తన ఆంతర్యం వివరించాడు.రాక్షసత్వమున్న మనుషుల్ని లొంగదియ్యడానికి రాజకీయాల్ని మించిన మార్గం లేదట. అలా లొంగినవాళ్లు క్రమంగా రాజకీయాల్లో రాటుదేలి పార్టీకి పెద్ద అసెట్సు ఔతారట.రాజకీయం పేరిట గోపతి మకాం ముందు ఊళ్లోంచి రాజధానికి మారుతుంది. అక్కడ అతడికి పదవి, అధికారంలో ఉండే సదుపాయాలు, సౌఖ్యాల రుచి తెలుస్తుంది. ఆ రుచి మరిగితే గోపతిలాంటివాడు రాజకీయాల్ని ఎప్పటికీ వదలాలనుకోడు.యువకుడు, పార్టీకి కొత్తముఖం అనే ప్రచారంతో – గోపతిని పార్టీ అభ్యర్థిని చేస్తారు. ఎన్నికల్లో నెగ్గడానికి అతడు తన ప్రవర్తనని కొంతవరకూ తాత్కాలికంగానైనా సంస్కరించుకోక తప్పదు. లేని పక్షంలో తనకి పదవీ వైభోగం దక్కదన్న భయం అతడికుంటుంది. గోపతికి ఊళ్లో మంచిపేరు లేదు. ప్రత్యర్థిగా ఎవరు నిలబడ్డా, గెలిచే అవకాశమెక్కువ. ఆ విషయం పార్టీకి తెలుసు. కానీ వీరపల్లె ఎన్నిక పార్టీకి అంత ముఖ్యమైందికాదు.నేనా గ్రామంలో ఓ ఇంటలుణ్ని. గోపతి మరో ఇంటల్లుడు. ప్రచారానికీ అల్లుళ్ల వ్యవహారం బాగా పనికొస్తుంది.ఎన్నికల ప్రచారంలో నేను గోపతికి భయపడనక్కర్లేదు. ఒకటి– అభ్యర్థిగా నా భద్రతకు ఏర్పాట్లుంటాయి. రెండు– నాకు గోపతివల్ల ప్రాణప్రమాదముందన్న విషయం ప్రచారం చేస్తే, నా భద్రత గోపతికి కూడా బాధ్యత అవుతుంది.ఆ ఎన్నికలో నా గెలుపు తథ్యం. నేను గోపతికే తప్ప తమ పార్టీకి వ్యతిరేకిని కాదు కాబట్టి, నా విజయం ఆ పార్టీకి అభ్యంతరం కాదు. అపజయానికి తప్పు పట్టకుండా పార్టీ గోపతిని తమ కత్తులో చేర్చుకుంటుంది.“నీ భార్య కోరిక చిన్నదనుకుంటే– ఇప్పుడు నువ్వు చేస్తున్నది అంతకంటే చిన్న పని” అన్నాడు సుధాకర్.రాజకీయాల్లో రాటుదేలాడు. వాడికి నన్నొప్పించడం కష్టం కాదు. కానీ ఇందుకు శ్యామల ఒప్పుకుంటుందా? గోపతి కారణంగా ఊరెళ్లి ఉండటానికే భయపడే తను – తన భర్త గోపతికి ప్రత్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తాడంటే ఒప్పుకుంటుందా?అనుకుంటాంకానీ, తెగింపులో మగాళ్ల స్థానం ఆడవాళ్ల తర్వాతే! నేను ఎన్నికల్లో పోటీ చేస్తున్నాననగానే– శ్యామల భయపడలేదు సరికదా, “చాలా గొప్ప వార్త చెప్పారు. అది నా ఊరు. మీ తరఫున నేను ప్రచారం చేస్తాను” అంది మహోత్సాహంగా.తెల్లబోయినా తమాయించుకుని, “అమ్మో! అసలు నువ్వా ఊరే రావద్దు. జరిగింది మరిచావా?” అన్నాను.“అప్పట్లో వాడేమన్నాడో వెంటనే నాకు అర్థమవలేదు. అర్థమయ్యేక వాడ్నిటికి వెళ్లి ఆ చెంపా ఈ చెంపా వాయించాలనుకున్నాను. కానీ పెద్దల స్పందన వేరే ఉంటే తలొంచక తప్పలేదు. మనసులో మాట కూడా పైకి చెప్పలేదు. మన పెళ్లయ్యేక మీకు జరిగింది చెప్పినప్పుడు – మీరావేశ పడతారనుకున్నాను. విని ఊరుకున్నారే తప్ప మీరూ ఏమనలేదు. తొలికానుపు వీరపల్లెలో జరగాలన్న నా కోరిక కూడా, మీరు గోపతి విషయమై ఏమైనా ఆలోచిస్తారనే! ఏదేమైతేనేం– ఇప్పుడు మీరు గోపతికి ప్రత్యర్థిగా నిలబడ్డారు. భార్యగా మీ తరఫున ప్రచారం చెయ్యడం నా హక్కు. గోపతి ఆగడాల్ని పబ్లిక్‌గా తూర్పారబట్టడానికి ఇది నాకో గొప్ప అవకాశం. ఇది నేను వదులుకోను” అందామె ఆవేశంగా.అప్పుడు నాకో విషయం అర్థమైంది. మన దేశంలో ఆవేశపడేవాళ్లు చాలామందున్నారు. సరైనదైనప్పుడు అదుపు చెయ్యడంవల్లనూ, సరైనది కానప్పుడు ఎగదోసి రెచ్చగొట్టడంవల్లనూ ఆ ఆవేశం నీరుగారిపోవడమో, దురుపయోగం కావడమో జరుగుతోంది.“గోపతి నిన్నెప్పుడో మర్చిపోయాడు. ఇప్పుడు రెచ్చగొట్టి మళ్లీ తన దృష్టిలో పడ్డం అవసరమా?” అన్నాను.“నా విషయంలోనే కాదు. వాడు ఎందరి విషయంలోనో తప్పు చేశాడు. అప్పుడూ నాతో సహా ఊళ్లోవాళ్లలో ఒక్కరు కూడా నోరెత్తలేదు. కనీసం వాడు మా ఊరికి ప్రతినిధిగా నిలబడుతున్నప్పుడైనా, వాడి తప్పు గురించి మాట్లాడకపోతే ఎలా?” అందామె ధైర్యంగా.నాకు మాత్రం ఇంకా భయంగానే ఉంది, “కానీ గోపతి రాక్షసుడు” అన్నాను.“నాకోసం మీరా రాక్షసుడితో పోటీ పడుతున్నారు. నాకు మీమీద గౌరవం పెరిగిపోతోంది. పోటీలో మీ తరఫున ప్రచారం చెయ్యలేకపోతే, నన్ను నేనే అసహ్యించుకునే ప్రమాదముంది. రాక్షసులకి భయపడే మనిషి, మనిషిగా బతకడంకంటే రాక్షసులకి ఆహారం కావడమే మంచిదని నా అభిప్రాయం” అంది శ్యామల.ఆమె నిర్ణయం అంత బలమైనదనుకోలేదు. ఇన్నాళ్లూ శ్యామల నాకు కార్యేషు దాసీ, కరణేషు మంత్రీ, భోజ్యేషు మాతా, శయనేషు రంభా. ఈరోజు తనలో ‘సాహసేషు ఝాన్సీ’ అనిపించేలా కొత్త శ్యామల కనిపించింది.ఆమెకు గోపతిపై పీకలదాకా కోపముంది. నేనతడిపై పోటీకి నిబడతాననగానే ఆమెలో కొత్త ఉత్సాహం పుట్టింది. అది చూస్తే, ‘ఈమెనా నేను కాసులపేరు, డిజిటల్ టీవీతో సంతృప్తి పరచాలనుకున్నది’ అనిపించి చిన్నబుచ్చుకున్నాను.



**వీరపల్లెకి గోపతి నుంచి విముక్తి– ఇదీ ఎన్నికల్లో నా నినాదం.**

ప్రచారంలో కూడా గోపతి వ్యక్తిత్వంలో పెద్దగా మార్పు లేదు. ఊరికి తనేంచేస్తాడో చెప్పకుండా నన్ను దుమ్మెత్తిపొయ్యడమే ప్రధానంగా పెట్టుకున్నాడు. ఎక్కడో వ్యాపారం చేసుకుంటూ, డబ్బు తప్ప ఏమీ పట్టని నాకు ఆ ఊరికి ప్రతినిధి అయ్యే అర్హత లేదన్నాడు. ఇల్లరికం పేరిట ఆ ఊరికి తరలి వచ్చిన తనే ఆ ఊరికి ప్రతినిధి కావడం న్యాయమన్నాడు. తనని వ్యతిరేకించేవారికి తగిన విధంగా బుద్ధి చెప్పగలనంటూ పరోక్షంగా హెచ్చరించాడు.నా తరఫున శ్యామల ఇంటింటికీ వెళ్లి మాట్లాడింది. వాళ్లామెతో సానుకూలంగా మాట్లాడేరు. ఇప్పటికైనా ఊరికి ఆ దుష్టుడి పీడ విరగడైతే అదే చాలన్నారు. అందుకని గోపతి వ్యక్తిత్వమే నాకు ప్రచారం అనుకున్నాను. ఎన్నికలకోసం నేను ఖర్చు పెట్టింది చాలా చిన్నమొత్తం. ఎన్నికలు ముగిశాయి. ఫలితాలు వచ్చాయి. నేను ఓడిపోయాను. చెప్పాలంటే చిత్తుగా ఓడిపోయాను.నేను సుధాకర్‌ని కలవలేదు. తనే కలవడానికి వస్తే మాట్లాడాలనిపించలేదు. ముభావంగా నవ్వాను.“నీకు రాజకీయాలు సరిపడవని ఎప్పుడో చెప్పావు. నేను కాదన్నాను. కానీ నువ్వే రైటు. నీ గెలుపునకి నా అభినందనలు” అన్నాడు.నా ఓటమిని గెలుపంటున్నాడు. ‘రాజకీయవాది కదా’ అనుకున్నాను చిరాగ్గా.“వీరపల్లె వాసులు తెలివైనవాళ్లు. గోపతిని ఎన్నుకుని ఊరికి పట్టిన పీడని వదిలించుకున్నారు. ఎన్నికల్లో నెగ్గాక కొన్నేళ్లదాకా తనా ఊరిని చూడనైనా చూడడని వాళ్లకి తెలుసు. ఇప్పుడు నా చెల్లాయి అక్కడికెళ్లి ఎన్నాళ్లైనా ఉండి–హాయిగా, కులాసాగా గడిపిరావచ్చు. తన కోరిక ఇప్పుడు నిజంగానే చిన్నదైపోయింది. అందుకు నీకు నా అభినందనలు” అన్నాడు సుధాకర్. తెల్లబోయాను. కొన్నేళ్లపాటు ప్రజల మోహం చూడకుండా ఉండడానికా నాయకులు ఎన్నికల్లో పోటీ చేసేది? కొన్నేళ్లపాటు వాళ్ల పీడ వదుల్చుకుందుకా జనం వాళ్లకి ఓట్లేసేది? ప్రజాస్వామ్యమంటే నిజంగా ఇదేనా? లేక ఈ మాటలన్నీ నా ఓటమిలో నా సమస్య పరిష్కారాన్ని చూపిస్తున్న సుధాకర్ రాజకీయ చాతుర్యమా?ఉక్రోషం పట్టలేక అభినందించాలా, జాలిపడాలా. అది చెప్పు” అన్నాను. “రాజకీ యంలో కావాల్సిందే గోపతి లాంటి రాక్షసులు. అతణ్ని పరిచయం చేసిన నీకు నా ధన్యవాదాలు” అన్నాడు సుధాకర్ తడుముకోకుండా.ఉలిక్కిపడ్డాను.ఎందుకంటే రాజకీయం అని వాడన్న మాట నాకు రాక్షసీయంగా వినిపించింది!

# యూజీసీ ప్రతిపాదనలతో ప్రమాదం

రాజ్యాంగ మూలసూత్రాలను బలహీనపరచడమే కాకుండా, భారత రాజ్యాంగంపై దాడిచేసే విధంగా యూజీసీ ముసాయిదా ప్రతిపాదనలు ఉన్నాయి. దేశ ఉన్నత విద్యారంగంలో ఇవి ప్రమాదకరమైనవి.ఫెడరల్ హక్కులను కాలరాసి, ప్రభుత్వ యూనివర్శిటీలను మూసివేసే కుట్రలకు యూజీసీ తెరలేపింది. వైస్ ఛాన్సలర్లను నియమించే అధికారం గవర్నర్లకు కట్టబెట్టే ఆలోచన కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. ఇది రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధం. రాజ్యాంగం కల్పించిన హక్కులను బీజేపీ కాలరాస్తున్నది. విద్యను మరింతగా కేంద్రీకరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేసే దిశగా బీజేపీ ఈ ప్రతిపాదనలకు పూనుకున్నది. విశ్వవిద్యాలయాల్లో ఆర్ఎస్ఎస్ అజెండా అమలుచేయడం బీజేపీ ప్రభుత్వానికి తగదు.నూతన విద్యావిధానం%–%2020లో భాగంగా తీసుకొని వస్తున్న ఈ ప్రతిపాదనలు ఫెడరలిజం ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘించేలా ఉన్నాయి. రాష్ట్రాలు తమ ప్రత్యేక సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక అంశాలకు అనుగుణంగా విద్యా విధానాలను రూపొందించుకుంటాయి. విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడం, విద్యలో రాష్ట్రాల హక్కులను, స్వయంప్రతిపత్తిని దెబ్బతీసేలా యూజీసీ ముసాయిదా ఉంది. భారత రాజ్యాంగంలో ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను యూజీసీ నిబంధనల ద్వారా కేంద్రం లాక్కుంటున్నది. ఈ విద్యా విధానాలను వ్యతిరేకిస్తున్న విపక్ష పార్టీల పాలిత రాష్ట్రాలలో దీనిని బలవంతంగా అమలుచేసే కుట్రకు కేంద్ర ప్రభుత్వం తెరలేపింది. వైస్ ఛాన్సలర్ల నియామక అధికారం గవర్నర్లకు కట్టబెట్టాలనే కేంద్ర ప్రభుత్వ ఆలోచన సరైంది కాదు. నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్య లేనట్టేనా? అలాగే పాఠ్యపుస్తకాల్లో ప్రజాస్వామ్య, సెక్యులర్ పదాలను, డార్విన్ సిద్ధాంతాలను తొలగించడంలో ఆంతర్యం ఏమిటి భారతదేశంలో విశ్వవిద్యాలయాల సైద్ధాంతిక నియంత్రణ కార్పొరేట్ శక్తులకు లాభదాయక సాధనగా, హిందుత్వ ప్రచార సాధనగా మారకుండా ఉద్యమించాల్సిన అవసరం ఉంది. ఉన్నత విద్యను కాపాడుకునేందుకు విద్యావేత్తలు, విద్యార్థులు యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి. ఉన్నత విద్యా పరిరక్షణకు పూనుకోవాలి.

# అమెరికాను యూరప్ ధిక్కరించగలదా?

వైట్ హౌజ్‌లో అమెరికా అధ్యక్షుడు చర్చలకు వచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడిని అవమానించిన రోజున (28, ఫిబ్రవరి) నేను ప్రముఖ సాహిత్య పత్రిక గ్రంట పాత సంచిక నొకదాన్ని చదువుతున్నాను. 1990 వసంతకాలంలో ప్రచురితమైన ఆ సంచిక ఇతివృత్తం ‘కొత్త యూరప్!’. కొత్త అనే విశేషణం, ఆశ్చర్యార్థ సూచకం రెండూ కిందటి సంవత్సరం (1989)లో సంభవించిన చరిత్రాత్మక ఘటనలకు అంగీకారం తెలుపుతున్నవే. బెర్లిన్ గోడ పతనం, దశాబ్దాల అనంతరం పోలండ్లో ప్రప్రథమంగా స్వేచ్ఛాయుత ఎన్నికలు జరగడం, తూర్పు యూరోపియన్ దేశాలలో నియంతృత్వ వ్యవస్థలు కుప్ప కూలిపోవడం మొదలైన నవ యుగ నిర్మాణ పరిణామాలు ప్రపంచాన్ని ఉక్కిరిబిక్కిరి చేసిన సందర్భమది.ఆ సంఘటనలు యూరప్ భవిష్యత్తును ఏ విధంగా ప్రభావితం చేయనున్నాయనే విషయమై గ్రంట ఎడిటర్ విఖ్యాత యూరోపియన్ రచయితలు, మేధావుల నుంచి వ్యాసాలను ఆహ్వానించాడు. సహజంగానే ఆ వ్యాసకర్తలలో చాలా మంది గత కొద్ది నెలలుగా యూరప్‌లో చోటు చేసుకుంటున్న ఘటనల పట్ల తమ ఎనలేని ఆనందాన్ని వ్యక్తం చేశారు. వారిలో ఒకరైన తూర్పు జర్మనీ మత గురువు వెర్నర్ క్రాట్ షెల్ బెర్లిన్ గోడ పతనానికి దారితీసిన ‘స్వేచ్ఛ, గౌరవం కోసం పోరాటం’కు అభివందనాలు తెలిపారు. గ్రంట వ్యాస రచయితలలో ఒకరు రాజనీతి శాస్త్రవేత్త ఇసయ్యా బెర్లిన్. పాశ్చాత్య మేధో ప్రపంచంలో ఆయన మిగతా వ్యాసకర్తలు అందరికంటే విఖ్యాతుడు. అక్టోబర్ విప్లవ పూర్వపు రష్యాలో జన్మించిన బెర్లిన్ చిన్నవయసులోనే తన తల్లిదండ్రులతో ఇంగ్లాండ్‌కు వలస వచ్చాడు. తనవైన చింతనా పద్ధతుల్లో బ్రిటిష్ మేధో సంస్కృతికి వారసుడుగా వెలుగొందారు. ఆక్స్‌ఫర్డ్‌లో ఆచార్యుడుగా సుప్రసిద్ధమయ్యాడు. ఒక కొత్త ఆక్స్‌ఫర్డ్ కళాశాలను కూడా నెలకొల్పాడు. బ్రిటిష్ అకాడెమీకి అధ్యక్షుడు అయ్యాడు. ముమ్మూర్తులా బ్రిటిష్‌వాడుగా రూపొందినప్పటికీ రష్యా చరిత్రలో తన ప్రగాఢ కుతూహలాన్ని, గత కాలం రష్యన్ రచయితలు, చింతకుల పట్ల అపురూపమైన ఆసక్తిని తుదకంటా నిలుపుకున్న యూరోపియన్ మేధావి. రష్యాలో కమ్యూనిస్టుల పాలన అణచివేసిన పాతకాలం బుద్ధిజీవుల మేధో కృషి, ఉదారవాద సంప్రదాయాల పునరుద్ధరణకు 1989 ఘటనలు అవకాశం కల్పించాయని బెర్లిన్ పేర్కొన్నారు.తూర్పు యూరప్‌లో సోవియట్ కీలుబొమ్మల ప్రభుత్వాలు కూలిపోవడాన్ని మిగతా వ్యాసకర్తలూ స్వాగతించారు. అయితే భవిష్యత్తు పట్ల నిండు ఆశాభావాన్ని వ్యక్తం చేయలేదు, పలు సంవత్సరాలుగా కెనడాలో నివసిస్తున్న చెక్ రచయిత జొసెఫ్ స్కొవొరెస్కీ ఇలా రాశారు: ‘ఐరోపాలోని వివిధ దేశాలలో నిరంకుశ ప్రభుత్వాలకు రోజులు చెల్లిపోయాయి. మరికొన్ని దేశాలలో వాటి అంతం ఆరంభమయింది’. బహుముఖ ప్రజ్ఞాశాలి జార్జి స్టెయినెర్ ఇలా వ్యాఖ్యానించాడు: మనం ప్రతిచోటా పునరుజ్జీవ జాతీయవాదం, జాతి విద్వేషాల మధ్య ఒక ఉన్మాద పోటీని చూస్తున్నాము. అయితే అమెరికా మాత్రం ఒక ప్రాంతీయ మహాశక్తిగా పరిణమిస్తున్నట్టుగా కనిపిస్తోంది. యూరప్ గురించి తెలుసుకోవడం లేదు. సంభవిస్తున్న సంఘటనలను పట్టించుకోకుండా ఈ మహా గొప్ప పాత ప్రపంచం (యూరప్) పట్ల ఉదాసీనత చూపుతున్నది. ఏమైనా యూరప్ పునరుత్థానమవుతోంది. తన సొంతంగా నిలబడుతోంది’.1989 సంఘటనలలో సంభవించినదేమిటి? తూర్పు యూరప్ అంతటా అణచివేతకు గురైన జాతీయవాద మనోభావాలు ఉప్పెనలా వ్యక్తమయ్యాయి. పోలిష్ ప్రజలు, చెక్ దేశ వాసులు, మగ్యార్లు, జర్మన్లు సోవియట్ యూనియన్ ఆధిపత్యంపై తిరుగుబాటు చేశారు. సోవియట్ రష్యా శృంఖలాల నుంచి విముక్తమయ్యేందుకు దృఢంగా సంకల్పించుకున్నారు. పర్యవసానమే కొత్త యూరప్ ఆవిర్భావం. తూర్పు యూరప్ లోని చిన్న చిన్న దేశాలు మళ్లీ స్వేచ్ఛ సాధించుకోవడం పట్ల పలువురు వ్యాసకర్తలు తమ దృష్టి కేంద్రీకరించగా అంద్రేయి సిన్యావస్కీ అనే వ్యాసకర్త మాత్రం జాతీయవాదం అణగారిన ప్రజలను విముక్తం చేయడమే కాకుండా ప్రతి ఘాతుక శక్తిగా కూడా పరిణమించగలదని హెచ్చరించారు. ‘ప్రతిఘాతుక శక్తి’ అనే వ్యాఖ్యను ఆయన రష్యాను దృష్టిలో ఉంచుకుని చేశారు.ఒక ఇతివృత్తంతో వెలువరించే ఏ సంచిక కోసమైనా సంబంధిత పత్రిక ఎడిటర్ వ్యాసకర్తలకు వేర్వేరుగా లేఖలు రాయడం పరిపాటి. ???బెర్లిన్, సాన్యావస్కీలు ఇద్దరికీ తోటి వ్యాసకర్త ఏమి చెప్పుతున్నాడన్న విషయం తెలిసి ఉండే అవకాశం లేదు. ప్రచురితమైన మూడు దశాబ్దాల అనంతరం వారి వ్యాసాలను వెంటవెంటనే చదువుతున్నప్పుడు ఒకరి ఆశాభావం, మరొకరి సంశయవాదం మధ్య వైరుధ్యం స్పష్టంగా కన్పించింది. ఇందుకు కారణం వారి జీవిత ప్రస్థానాలు భిన్న రీతులలో సాగడమేనని చెప్పవచ్చు. రష్యాలో రష్యన్లతో నేరుగా సంబంధాలు లేని తాత్త్వికుడు బెర్లిన్. రష్యన్లతో ప్రత్యక్ష అనుభవాలు అపారంగా ఉన్న మేధావి సిన్యావస్కీ. 1925లో మాస్కోలో జన్మించిన సిన్యావస్కీ, 1973లో మాత్రమే సోవియట్ యూనియన్ నుంచి వలస పోయిన వ్యక్తి. కనుక ఆయనకు రష్యన్లతో దశాబ్దాల పాటు ప్రత్యక్ష అనుభవాలు ఉన్నాయి. రష్యన్ జాతీయవాదంలో విదేశీయుల పట్ల ద్వేషం దురహంకార ధోరణులు ఎలా ఉంటాయో ఆయనకు బాగా తెలిసి ఉంటుంది.తమ మాతృభూమి రష్యా విషయంలో మాత్రం బెర్లిన్ అభిప్రాయాల కంటే సిన్యావస్కీ అభిప్రాయాలే నిర్దుష్టంగా, యథార్థంగా ఉన్నాయని చెప్పవచ్చు. దశాబ్దాలుగా అధికారంలో ఉన్న వ్లాదిమిర్ పుతిన్ తొలుత తన సొంత ప్రజలను తన ఇష్టాయిష్టాలకు అనుగుణంగా దాస్యులను చేసుకోగలిగాడు. ఆ తరువాత, సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైపోయిన తరువాత స్వేచ్ఛ పొందిన దేశాల ప్రజలపై రష్యా సంపూర్ణ పెత్తనాన్ని నెలకొల్పేందుకు పూనుకున్నాడు. పుతిన్‌లో బలంగా ఉన్న సామ్రాజ్య పునర్నిర్మాణ ఆకాంక్షే ఉక్రెయిన్ దురాక్రమణగా రూపుదాల్చింది. ఉక్రెయిన్‌ను జయించిన పిదప మరికొన్ని చిన్న యూరోపియన్ దేశాలను సైతం ఆక్రమించుకునేందుకు ఆయన తప్పక ప్రయత్నిస్తాడు. రష్యన్ జాతీయవాద దురహంకార ధోరణులను, పుతిన్ విస్తరణవాదాన్ని విమర్శిస్తున్నవారు రష్యా భీతితో వ్యవహరిస్తున్నవారుగా పుతిన్ సమర్థకులు కొట్టివేస్తున్నారు.అమెరికా భవిష్యత్తులో యూరప్ పట్ల పూర్తిగా ఉదాసీనత చూపుతుందని జార్జి స్టెయినర్ చేసిన వ్యాఖ్యలు చాల దూరదృష్టితో చేసినవని గత పక్షం రోజులుగా సంభవిస్తున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. అమెరికా కాలక్రమేణా ఐరోపాపట్ల పూర్తిగా ఉదాసీనత చూపుతుందనేది ఆయన వ్యాఖ్యల సారాంశం కదా. పుతిన్ పట్ల డొనాల్డ్ ట్రంప్ అభిమానం అందరికీ తెలిసిందే అయినా, రెండోసారి అధికారానికి వచ్చీ రాగానే ఉక్రెయిన్ విషయంలో తీవ్ర వ్యతిరేకతతో వ్యవహరిస్తాడని కొద్ది మంది మాత్రమే ఊహించారు. ఫిబ్రవరి 28న వైట్ హౌజ్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీని ట్రంప్, ఆయన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ మీడియా ముందే అంతగా అవమానించడాన్ని రష్యన్ రాజకీయవేత్తలు సహజంగానే స్వాగతించారు. ఉక్రెయిన్‌ను మళ్లీ స్వాధీనం చేసుకోవాలన్న తమ ఆకాంక్షను ట్రంప్ సమర్థిస్తున్నట్టు ఆ ఘటన నిర్ధారించిందని వారు ఆనందపడుతున్నారు.అయితే యుద్ధంతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌కు సహాయపడడానికి తాము తిరస్కరించినప్పటికీ యూరోపియన్ మిత్ర రాజ్యాలు ఆ దేశానికి వెన్వెంటనే పూర్తి మద్దతునిస్తాయన్న విషయాన్ని ట్రంప్ ఊహించలేకపోయారు. వైట్‌హౌజ్‌లో మాటల యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారమయిన వెన్వెంటనే యూరోపియన్ యూనియన్ విదేశీ వ్యవహారాల, భద్రతా విధాన ప్రతినిధి కజా కల్లాస్ సామాజిక మాధ్యమాల్లో తన ప్రతిస్పందనను పోస్ట్ చేశారు: ‘ఉక్రెయిన్ ఐరోపాకు అన్య దేశం కాదు. ఉక్రెయిన్, ఐరోపా అవిభాజ్యమైనవి. మేము ఉక్రెయిన్‌కు బాసటగా నిలబడతాము ఆ యుద్ధ బాధిత దేశానికి మా సహాయ సహకారాలను ఇతోధికం చేస్తాం. దురాక్రమణదారుకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ల పోరాటానికి అవసరమైన మద్దతును పూర్తిగా అందిస్తాం’. ఆమె ఇంకా ఇలా పేర్కొన్నారు: ‘స్వేచ్ఛాయుత ప్రపంచానికి ఒక కొత్త నాయకుడు అవసరమని ఈ రోజు స్పష్టమయింది. ఈ సవాల్‌ను యూరోపియన్లమైన మేము సమర్థంగా ఎదుర్కొంటాము’.యూరోపియన్ యూనియన్ విదేశీ వ్యవహారాల ప్రతినిధి బాధ్యతలు చేపట్టక ముందుకు కల్లాస్ ఎస్టోనియా ప్రధానమంత్రిగా ఉన్నారు. సోవియట్ యూనియన్ ఆధిపత్యం నుంచి విముక్తి పొందిన చిన్న బాల్టిక్ రాజ్యాలలో ఎస్టోనియా ఒకటి. ఉక్రెయిన్‌ను వశపరచుకున్న తరువాత పుతిన్ దృష్టి తమ దేశంపై తప్పక పడుతుందన్న వాస్తవం ఆమెకు బాగా తెలుసు. కల్లాస్ ధిక్కార ధోరణి కంటే బ్రిటిష్ ప్రధాని కెయిర్ స్టార్మెర్ తెలిపిన సంఘీభావం చాలా ముఖ్యమైనది. జెలెన్ స్కీని తన అధికార నివాసానికి ఆహ్వానించి వైట్ హౌజ్ ఆయనకు నిరాకరించిన గౌరవాదరాల నివ్వడమేకాకుండా ఉక్రెయిన్‌కు గణనీయమైన ఆర్థిక, ఆయుధ సహాయాన్ని బ్రిటిష్ ప్రధాని ప్రకటించడం గమనార్హం. ఆ వెన్వెంటనే యూరోపియన్ దేశాల అధినేతలు అందరూ జెలెన్ స్కీకి తమ సంఘీభావాన్ని తెలిపారు. ట్రంప్‌తో విభేదించే ధైర్యం చూపినప్పటికీ రష్యా దురాక్రమణ నుంచి ఉక్రెయిన్‌ను రక్షించేందుకు అవసరమైన సైనిక సామర్థ్యం తమకు లేదన్న విషయం యూరోపియన్ రాజకీయవేత్తలకు బాగా తెలుసు. అయితే ఉక్రెయిన్‌లోని విలువైన అపురూప ఖనిజ సంపదను వాణిజ్య ప్రయోజనాలకు వినియోగించుకునేందుకు అమెరికన్ కంపెనీలను ఆహ్వానించిన పక్షంలో ఆ దేశానికి తమ సైనిక సహాయం ఉపసంహరణపై ట్రంప్ పునరాలోచన చేయగలరనే ఆశాభావం యూరోపియన్ నాయకులలో ఉన్నది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 12 - 03 - 2025

## ఒక్క రోజులోనే యాపిల్‌కు
# 15 లక్షల కోట్ల నష్టం




అమెరికా టెక్ సంస్థల షేర్లు నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో పెద్ద ఎత్తున పతనమయ్యాయి. ఒక్క రోజులోనే యాపిల్ రూ.15 లక్షల కోట్ల మార్కెట్ విలువను కోల్పోయింది.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేపడుతున్న చర్యలతో అక్కడి స్టాక్ మార్కెట్లు కుదేలవుతున్నాయి. నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో అమెరికా ప్రధాన సూచీ నాస్‌డాక్ ఏకంగా 4 శాతం నష్టపోయింది. టెక్ సంస్థల షేర్లు కూడా భారీగా క్షీణించాయి. ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ అయితే కేవలం ఒక్క రోజులోనే ఏకంగా 174 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.15 లక్షల కోట్లు) నష్టాన్ని మూటగట్టుకుంది.యాపిల్, మైక్రోసాఫ్ట్, టెస్లా, ఎన్విడియా, గూగుల్ పేరెంట్ కంపెనీ అయిన ఆల్ఫాబెట్, అమెజాన్, మెటా.. అమెరికాలో అతి పెద్ద టెక్ దిగ్గజ సంస్థలు. ఈ ఏడు అతిపెద్ద అమెరికా టెక్ కంపెనీలు మార్కెట్‌లో ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాయి. మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో ఈ అన్ని కంపెనీల షేర్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. సోమవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో మార్కెట్ విలువలో ఏకంగా 750 బిలియన్ డాలర్లు కోల్పోయాయి. సుంకాల ఆందోళన నేపథ్యంలో నాస్‌డాక్ భారీగా క్షీణించింది. 2022 తర్వాత అత్యంత భారీ పతనాన్ని చవిచూసింది.యాపిల్ తర్వాత అత్యధికంగా మార్కెట్ విలువను కోల్పోయిన స్థానంలో ఏఐ చిప్‌మేకర్ ఎన్విడియా ఉంది. కేవలం నిన్నటి ట్రేడింగ్‌లోనే కపెనీ షేర్లు 5 శాతం క్షీణించి మార్కెట్ విలువలో 140 బిలియన్ డాలర్లు కోల్పోయింది. జనవరిలో కొత్త గరిష్ఠాన్ని నమోదు చేసిన సంస్థ కేవలం రెండు నెలల్లోనే మూడో వంతు క్షీణించింది. టెస్లా షేర్లు కూడా నష్టాల్లోకి జారుకున్నాయి. డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు కంపెనీ తన విలువలో సగానికిపైగా కోల్పోయింది. సోమవారం ఒక్క రోజు మాత్రమే 130 బిలియన్ డాలర్లు నష్టపోయింది. మైక్రోసాఫ్ట్ 98 బిలియన్ డాలర్లు, గూగుల్ 95 బిలియన్ డాలర్లు, అమెజాన్ 50 బిలియన్ డాలర్లు, మెటా 70 బిలియన్ డాలర్లు మేర తమ మార్కెట్ విలువను కోల్పోయాయి.

## 30 వేల మంది పైలట్లు అవసరం




రానున్న కొన్నేళ్లలో పెద్ద సంఖ్యలో పైలట్లు అవసరం అవుతారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.భారత్‌లో పౌర విమానయాన రంగం వేగంగా విస్తరిస్తోంది. ప్రయాణికుల సంఖ్య ఏటికేడు పెరుగుతుండడంతో అందుకు అనుగుణంగా విమానాలను సైతం ఆయా సంస్థలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో రాబోయే రోజుల్లో పైలట్లు కూడా పెద్ద సంఖ్యలో అవసరమవుతారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రాబోయే 15-20 ఏళ్లలో సుమారు 30వేల మంది పైలట్లు అవసరం పడతారని పేర్కొన్నారు. 200 శిక్షణ విమానాల కొనుగోలుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ మేరకు ఆయన మాట్లాడారు.దేశీయంగా 800కు పైగా విమానాలు సేవలందిస్తున్నాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రస్తుతం 6,7 వేల మంది పైలట్లు పనిచేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే వివిధ కంపెనీలు 1700కు పైగా విమానాలకు ఆర్డర్ పెట్టాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో అవి సేవలందించబోతున్నాయన్నారు. దీంతో రాబోయే 15-20 ఏళ్లలో 30 వేల మంది పైలట్లు అవసరమని చెప్పారు. భారత్‌ను ట్రైనింగ్ హబ్‌గా కూడా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. విమానయాన పరిశ్రమ కోసం మంత్రిత్వ శాఖ ఒక సమష్టి విధానంతో పనిచేస్తోందని చెప్పారు. 38 ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్‌ను తనిఖీ చేసి అధికారులు రేటింగ్ ఇవ్వబోతున్నట్లు చెప్పారు.

## మూడేళ్లలో.. రెండు లక్షల మంది కొన్న కారు ఇది



అతి తక్కువ కాలంలోనే అధిక ప్రజాదరణ పొందిన కియా కారెన్స్ మ్మకాల్లో అరుదైన మైలురాయిని చేరుకుంది. దాని విభాగంలో అత్యంత వేగంగా అమ్ముడవుతున్న వాహనాలలో ఒకటిగా అవతరించిన ఈ కారు.. ప్రీమియం ఫీచర్స్, కొత్త డిజైన్, అప్డేటెడ్ ఫీచర్స్ పొందుతుంది.కియా ఇండియా.. కారెన్స్ కారును లాంచ్ చేసినప్పటి నుంచి, అంటే 36 నెలల్లో ఏకంగా 2,00,000 అమ్మకాల మైలురాయిని దాటేసింది. ఈ విషయాన్ని కంపెనీ అధికారికంగా ప్రకటించింది. దేశీయ మార్కెట్లో మాత్రమే కాకుండా.. కంపెనీ 70 కంటే ఎక్కువ దేశాల్లో 24064 యూనిట్ల కారెన్స్ కార్లను విక్రయించిందని స్పష్టం చేసింది.మొత్తం అమ్మకాలలో కారెన్స్ పెట్రోల్ వేరియంట్‌లు 58 శాతం వాటాను కలిగి ఉండగా, 42 శాతం కస్టమర్లు డీజిల్ వెర్షన్‌ను ఎంచుకున్నారు. 32% కొనుగోలుదారులు ఆటోమేటిక్, ట్రాన్స్‌మిషన్‌లను ఎంచుకుంటున్నారు. 28 శాతం మంది కస్టమర్లు సన్‌రూఫ్‌తో కూడిన వేరియంట్‌లను ఎంచుకున్నారు.కియా కారెన్స్ ధరలు ఇండియన్ మార్కెట్లో రూ. 12.92 లక్షల నుంచి రూ. 19.95 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య ఉన్నాయి. ఈ కారు మల్టిపుల్ వేరియంట్లలో, వివిధ ఇంజిన్ ఆప్షన్లలో లభిస్తుంది. కాబట్టి ఎక్కువమంది దీనిని కొనుగోలు చేయడానికి ఎగబడుతుంటారు.నెలవారీ (ఫిబ్రవరి) అమ్మకాల్లో సోనెట్ (7,598 యూనిట్లు), సెల్టోస్ (6,446 యూనిట్లు) మంచి వృద్ధిని సాధించాయి. కారెన్స్ గత నెలలో 5318 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. కంపెనీ మొత్తం సేల్స్.. 2024 ఫిబ్రవరి కంటే 23.8 శాతం ఎక్కువ. దీన్నిబట్టి చూస్తుంటే.. కియా కార్లకు ఇండియన్ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని స్పష్టమవుతోంది.

## ఇక యూపీఐ, రూపే లావాదేవీలపై ఛార్జీలు.. యూజర్లపై ప్రభావమెంత?




యూపీఐ, రూపే డెబిట్ కార్డు లావాదేవీలపై మర్చెంట్ ఛార్జీలను తిరిగి అమలుచేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మధ్య ఎక్కడచూసినా ఆన్‌లైన్ చెల్లింపులే..! టీ తాగి రూ.10 చెల్లించాలన్నా.. యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. ప్రస్తుతం ఇలాంటి యూపీఐ, రూపే డెబిట్ కార్డులతో చేసే లావాదేవీలపై వ్యాపారులపై ఎలాంటి ఛార్జీల భారం లేదు. అయితే, త్వరలోనే ఈ లావాదేవీలపైనా మర్చెంట్ ఛార్జీలను విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.రానున్న రోజుల్లో పెద్ద వ్యాపారులు యూపీఐ ఆధారిత చెల్లింపులకు ఛార్జీలు చెల్లించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందని సదరు కథనాలు పేర్కొన్నాయి. వార్షిక ఆదాయం రూ.40లక్షలపైన ఉండే వ్యాపారులకు యూపీఐ చెల్లింపులపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ (%వీణ=%)ను తిరిగి తీసుకురావాలని ప్రతిపాదిస్తూ బ్యాంకింగ్ ఇండస్ట్రీ ప్రతినిధులు ఇటీవల కేంద్రానికి అధికారిక ప్రతిపాదన పంపారు. దీనిపై కేంద్రం సానుకూలంగా స్పందించిందని ఓ బ్యాంకర్ వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి.

**రూ.349 లక్షల కోట్ల సంపద ఆవిరి: అమెరికా మార్కెట్లు గజగజ ఎందుకు..?**

"వీసా, మాస్టర్‌కార్డ్ వంటి డెబిట్ కార్డులు, ఇతర క్రెడిట్ కార్డులతో చేసే చెల్లింపులకు పెద్ద వ్యాపారులు ఎండీఆర్ ఛార్జీలు చెల్లిస్తున్నారు. అలాంటప్పుడు వారు యూపీఐ, రూపే డెబిట్‌కార్డు ఆధారిత లావాదేవీలకు ఎందుకు ఛార్జీలు కట్టకూడదు?" అని సదరు బ్యాంకర్ ప్రశ్నించారు. కేంద్రం కూడా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. అయితే, 'టైర్డ్ ప్రైజింగ్ సిస్టమ్' ఆధారంగా ఈ లావాదేవీలపై ఛార్జీలు విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. అంటే.. రూ.40లక్షల్లోపు వార్షికాదాయం ఉండే వ్యాపారులు యూపీఐ చెల్లింపులను ఉచితంగానే స్వీకరించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

**యూజర్లపై ప్రభావం ఉంటుందా?**

అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావేదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. ఆయా లావాదేవీలను ప్రాసెస్ చేసేందుకు ఈ రుసుము చెల్లించేవారు. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది. అయితే, ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ సబ్సిడీని రూ.3500 కోట్ల నుంచి రూ. 437 కోట్లకు తగ్గించారు.

## షావోమీ 15 సిరీస్‌లో రెండు ఫోన్స్.. 15 అల్ట్రా ధర లక్ష పైనే!

**షావోమీ కంపెనీ 15 సిరీస్‌లో రెండు కొత్త ఫోన్లను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. ఇందులో అల్ట్రా మోడల్ ధర రూ.లక్ష పైనే ఉండడం గమనార్హం.**




చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ షావోమీ రెండు కొత్త ఫోన్లను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. షావోమీ 15, షావోమీ 15 అల్ట్రా పేరుతో వీటిని లాంచ్ చేసింది. షావోమీ 14, షావోమీ 14 అల్ట్రాకు కొనసాగింపుగా వీటిని తీసుకొచ్చారు. చైనాలో ఇప్పటికే ఈ ఫోన్లను విడుదల చేసిన కంపెనీ.. బార్సిలోనా వేదికగా జరిగిన %వీఔజ% ఈవెంట్‌లో గ్లోబల్‌గా అందుబాటులోకి తెచ్చింది. తాజాగా దేశీయ మార్కెట్లోనూ అడుగుపెట్టింది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్, లైకా కెమెరాలు, ఏఐ ఫీచర్లతో ఈ ఫోన్లు వస్తున్నాయి. 15 మోడల్ ధర రూ.60వేలు నిర్ణయించగా.. అల్ట్రా మోడల్ ధర రూ.లక్ష పైనే!

**షావోమీ 15 వివరాలు**

షావోమీ 15లో 6.36 అంగుళాల 1.5 ఓఎల్ఈడీ డిస్‌ప్లే ఇచ్చారు. 120%ఎఓ% రిఫ్రెష్ రేటు ఉంది. హెచ్‌డీఆర్ 10, హెచ్‌డీఆర్ 10ం, డాల్బీ విజన్ సపోర్ట్ ఉంది.క్వాల్‌కామ్‌కు చెందిన లేటెస్ట్ ప్రాసెసర్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్‌ను అమర్చారు. 50 ఎంపీ లైట్‌హంటర్ 900 ప్రైమరీ కెమెరాను ఇచ్చారు. 50 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా, 50 ఎంపీ టెలిఫొటో లెన్స్ ఉన్నాయి. ముందువైపు 32 ఎంపీ ఓమ్నీ విజన్ సెల్ఫీ కెమెరా ఇచ్చారు.బ్యాటరీ విషయానికొస్తే ఇందులో 5240 ఎంఏహెచ్ బ్యాటరీ ఇచ్చారు. ఇది 90%ఔ% ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. 50%ఔ% వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్‌తో వస్తోంది.ఆండ్రాయిడ్ 15తో పనిచేసే హైపర్ ఓఎస్ 2.0తో ఔటాఫ్ ది బాక్స్ వస్తోంది. ఐపీ 68 రేటింగ్, అల్ట్రా సోనిక్ ఫింగర్‌ప్రింట్ సెన్సర్, ఎన్ఎఫ్‌సీ, స్టీరియో స్పీకర్, డాల్బీ అట్మాస్ వంటి ఫీచర్లు ఉన్నాయి. తెలుపు, నలుపు, ఆకుపచ్చ రంగుల్లో లభిస్తుంది.షావోమీ 15 సింగిల్ వేరియంట్‌లో లభిస్తుంది. 12జీబీం 512జీబీ ధర రూ.64,999గా కంపెనీ నిర్ణయించింది. ఐసీఐసీఐ బ్యాంక్ కార్డుతో కొనుగోలు చేస్తే రూ.5 వేలు డిస్కౌంట్ లభిస్తుంది.మార్చి 19 నుంచి ప్రీ బుకింగ్స్ ప్రారంభమవుతాయి. ఆ రోజు ప్రీ బుక్ చేసే వారికి రూ.5,999 విలువైన షావోమీ కేర్ ప్లాన్‌ను ఉచితంగా అందిస్తున్నారు. షావోమీ 15 అల్ట్రా ఫీచర్లు షావోమీ 15 అల్ట్రాలో 6.73 అంగుళాల అమోలెడ్ మైక్రో కర్వ్‌డ్ 2%ఖ% డిస్‌ప్లే ఇచ్చారు. 120%ఎఓ% రిఫ్రెష్ రేటు, 3200 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉంది. హెచ్‌డీఆర్ 10ం, డాల్బీ విజన్, షావోమీ సిరామిక్ గ్లాస్ ప్రొటెక్షన్ 2.0తో వస్తోంది.ఇందులోనూ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌ను అమర్చారు. వెనక వైపు 200 ఎంపీ లైకా పెరిస్కోప్ లెన్స్, 50 ఎంపీ లైకా ప్రైమరీ కెమెరా, 50 ఎంపీ లైకా టెలిఫొటో లెన్స్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్‌తో వస్తోంది. 50 ఎంపీ లైకా అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా ఉంది. సెల్ఫీల కోసం 32 ఎంపీ కెమెరా ఇచ్చారు.ఔటాఫ్ ది బాక్స్ ఆండ్రాయిడ్ 15తో పనిచేసే హైపర్‌ఓఎస్ 2.0తో పనిచేస్తుంది.ఇందులో 5,410 ఎంఏహెచ్ బ్యాటరీ ఇచ్చారు. ఇది 90%ఔ% ఫాస్ట్ ఛార్జింగ్‌కు, 80%ఔ% వైర్‌లెస్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.ఐపీ 68, డాల్బీ అట్మాస్ స్టీరియో డ్యూయల్ స్పీకర్స్, ఎన్ఎఫ్‌సీ, అల్ట్రాసోనిక్ ఇన్ డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఇచ్చారు. సిల్వర్ క్రోమ్ రంగులో మాత్రమే లభిస్తుంది.ఇది కూడా సింగిల్ వేరియంట్‌లోనే లభిస్తుంది. 16జీబీ ర్యామ్, 512 జీబీ స్టోరేజీతో వస్తున్న ఈ ఫోన్ ధరను కంపెనీ రూ.1,09,999గా నిర్ణయించింది. ఐసీఐసీఐ బ్యాంక్ కార్డుతో కొనుగోలు చేస్తే రూ.10వేలు డిస్కౌంట్ లభిస్తుంది. మార్చి 19 నుంచి ప్రీ బుకింగ్స్ ప్రారంభమవుతాయి. ఆ రోజు బుక్ చేసే వారికి షావోమీ కేర్ ప్లాన్‌తో పాటు, షావోమీ ఫొటోగ్రఫీ కిట్ లెజెండ్ ఎడిషన్‌ను ఉచితంగా అందిస్తున్నారు.అల్ట్రా మోడల్‌ను చైనాలో 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో తీసుకురాగా.. గ్లోబల్, ఇండియన్ వేరియంట్లకు మాత్రం 5410 ఎంఏహెచ్ సామర్థ్యంతో తీసుకొచ్చారు.

## నష్టాల నుంచి కోలుకుని ఫ్లాట్‌గా.. ఇండస్ ఇండ్ షేర్లు 27% డౌన్




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ 12 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 37 పాయింట్ల లాభపడింది.దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. అమెరికాలో నెలకొన్న మాంద్యం భయాలతో నిన్న ఆ దేశ స్టాక్ మార్కెట్లు కుదేలవ్వగా.. నేడు ఆసియా స్టాక్ మార్కెట్లపైనా ప్రతికూల ప్రభావం పడింది. దేశీయ మార్కెట్లపైనా ఆరంభంలో ఆ ప్రభావం కనిపించినప్పటికీ.. తర్వాత సూచీలు క్రమంగా కోలుకున్నాయి. చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లలో విక్రయాలు సూచీలను పడేయగా.. ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ షేర్లు నిలబెట్టాయి.బీఎస్‌ఈ సెన్సెక్స్ ఉదయం 73,743.88 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,115.17) నష్టాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా దాదాపు నష్టాల్లోనే కొనసాగింది. మధ్యాహ్నం తర్వాత స్వల్ప లాభాల్లోకి వచ్చిన సూచీ 74,195.17 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 12.85 పాయింట్ల నష్టంతో 74,102.32 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 37.60 పాయింట్ల నష్టంతో 22,497.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 9 పైసలు కోలుకుని 87.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, జొమాటో షేర్లు నష్టాల్లో ముగిశాయి. సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2916 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు కుదేలు**

ప్రముఖ ప్రైవేటురంగ బ్యాంక్ ఇండస్ ఇండ్ షేర్లు నేడు భారీగా కుంగాయి. మంగళవారం ట్రేడింగ్ సెషన్‌లో ఏకంగా 27 శాతం మేర క్షీణించాయి. బ్యాంక్‌కు చెందిన డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో అవకతవకలు ఉన్నట్లు అంతర్గత సమీక్షలో తేలడం ఇందుక్కారణం. దీంతో బ్యాంక్ నికర విలువపై దాదాపు 2.35 శాతం ప్రతికూల ప్రభావం పడనున్నట్లు బ్యాంక్ అంచనా వేసింది. అంటే ఏకంగా రూ.1,500 కోట్ల నష్టానికి సమానం. ఈ ప్రకటన షేర్లపై ప్రతికూల ప్రభావం చూపింది. ప్రస్తుత సీఈఓ సుమంత్ కత్పలియా పదవీకాలాన్ని మూడేళ్లు కాకుండా ఒక సంవత్సరం పాటే పొడిగించేందుకు ఆర్‌బీఐ అనుమతించడంతో సోమవారం బీఎస్‌ఈలో 3.86 శాతం నష్టంతో రూ.900.70 వద్ద ముగిశాయి. బ్యాంక్ నుంచి తాజా ప్రకటన వెలువడడంతో మంగళవారం మరో 27 శాతం క్షీణించి రూ.655.95కి చేరింది.

## దిగొచ్చిన బంగారం: మరోసారి తగ్గిన రేటు



పడుతూ.. లేస్తూ ఉన్న బంగారం ధరలు మళ్ళీ తగ్గుదల దిశగా అడుగులు వేసాయి. నేడు (మార్చి 11) గోల్డ్ రేటు గరిష్టంగా రూ. 330 పెరిగింది. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో పసిడి ధరలలో మార్పులు జరిగాయి. ఈ కథనంలో ఏ ప్రాంతంలో బంగారం ధరలు ఎలా ఉన్నాయనే వివరాలను తెలుసుకుందాం.హైదరాబాద్, విజయవాడలలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 80,200 వద్ద, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 87,490 వద్ద నిలిచాయి. నిన్న స్వల్పంగా పెరిగిన గోల్డ్ రేటు.. ఈ రోజు రూ. 300 (22 క్యారెట్స్ 10గ్రా), రూ. 330 (24 క్యారెట్స్ 10గ్రా) తగ్గింది. ఇదే ధరలు గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో కూడా కొనసాగుతాయి.చెన్నైలో కూడా బంగారం ధరలు వరుసగా రూ. 300, రూ. 330 తగ్గింది. దీంతో ఇక్కడ 10గ్రా 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 80,200 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 87,490 వద్ద ఉంది.దేశ రాజధాని నగరంలో పసిడి ధరలు రూ. 80,350 (10గ్రా 22 క్యారెట్స్), రూ. 87,640 (10గ్రా 24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే.. ఈ రోజు ధరలు వరుసగా రూ. 300, రూ. 330 తక్కువ. అంతే కాకుండా.. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. ఢిల్లీలో గోల్డ్ రేటు ఎక్కువగానే ఉంది.

**వెండి ధరలు**

బంగారం ధరలు మాదిరిగానే.. వెండి ధరలు గరిష్టంగా రూ.1000 తగ్గింది. దీంతో ఈ రోజు (మార్చి 11) కేజీ సిల్వర్ రేటు రూ. 1,07,000 చేరింది. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి ధరలు ఒకేవిధంగా ఉన్నప్పటికీ.. ఢిల్లీలో మాత్రం కేజీ వెండి రేటు రూ. 98,000 వద్దకు చేరింది.

## 15 నిమిషాల్లో అంబులెన్స్
## జెంజో సంస్థ కీలక నిర్ణయం

ఎమర్జెన్సీ సేవల సంస్థ జెంజో దేశవ్యాప్తంగా 450 నగరాల్లో 25,000 ప్రైవేట్ అంబులెన్స్‌లను ప్రవేశపెట్టింది. 15 నిమిషాల్లోపే స్పందించే విధంగా ఈ నెట్‌వర్క్ ఉంటుందని సంస్థ తెలిపింది. ఎమర్జెన్సీ సర్వీసులు, ప్రథమ చికిత్స, సీపీఆర్ ట్రైనింగ్ మొదలైన వాటిపై అవగాహన పెంచేందుకు జొమాటోతో పాటు ఇతరత్రా డెలివరీ ప్లాట్‌ఫాంలు, ఈకామర్స్ సంస్థలతో చేతులు కలిపినట్లు వివరించింది.దీని టోల్ ఫ్రీ నంబరు 1800 102 1298గా ఉంటుంది. 5 కి.మీ. పరిధికి బేసిక్ అంబులెన్స్ చార్జీలు రూ. 1,500గా ఉంటాయి. ఆ తర్వాత ప్రతి కిలోమీటరుకు అదనంగా రూ. 50 చెల్లించాలి. కార్డియాక్ అంబులెన్స్‌కైతే 5 కి.మీ.కు రూ. 2,500, ఆ తర్వాత నుంచి ప్రతి కిలోమీటరుకు రూ. 100 చార్జీలు వర్తిస్తాయి. రాబోయే రోజుల్లో డిమాండ్‌ను బట్టి మరిన్ని నగరాల్లో మరిన్ని అంబులెన్స్‌లను జోడిస్తామని సంస్థ సహ వ్యవస్థాపకురాలు శ్వేతా మంగళ్ తెలిపారు.




Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332